సూర్య 17వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

గురువారం | 4 జనవరి 2024 | హైదరాబాద్





సంపుటి 17 | సంచిక 73
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ అష్టమి సా.6.28, హస్త మ.12.49 నుంచి వ్యర్థం రా.11.28 నుండి 1.12 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.19 నుంచి 11.03 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

● లాభాల్లో అదానీ షేర్లు ● సెన్సెక్స్ 536 పాయింట్లు, నిఫ్టీ 148 పాయింట్లు చొప్పున నష్టం

## లిక్కర్ కేసులో ఈడీ విచారణకు ఢిల్లీ సీఎం డుమ్మా


2 లో

● విచారణకు హాజరు కాలేనని తెల్చిన కేజ్రీవాల్ ● ఈడీ నోటీసులపై ఆప్ తీవ్ర స్థాయిలో విమర్శలు ● ఆప్‌ను నిర్వీర్యం చేసేందుకే నోటీసులని నేతల మండిపాటు ● కేజ్రీవాల్ అరెస్ట్ తప్పదా? అంటూ రాజకీయ వాదుల్లో చర్చ


## స్పేస్‌ఎక్స్‌తో కలిసి ఇస్రో
# భారీ ప్రయోగం

● ఆధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం జీశాట్-20 ● ఫ్లోరిడా నుంచి ఫాల్కన్-9 ద్వారా ప్రయోగం ● స్పేస్‌ఎక్స్ నుంచి మొదటిసారి భారత శాటిలైట్

కొత్త ఏడాదిని ఇస్రో ప్రయోగంతో మొదలుపెట్టింది. ఎక్స్‌పోశాట్ ప్రయోగాన్ని జనవరి 1న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి విజయవంతంగా ప్రయోగించింది. అంతరిక్ష ఆధారిత ఎక్స్-రే ఖగోళ శాస్త్రంలో సంచలనాత్మక పురోగతికి నాంది పలికింది.


6 లో

## మరో పదేళ్లు పశ్చిమాసియాలోనే అమెరికా పాగా..!


6 లో

● ఖతార్‌లోని స్థావరాన్ని కొనసాగించాలని నిర్ణయం ● ఇప్పటికే దాడుల్లో వేల భవనాలు, కార్లు ధ్వంసం ● అతిపెద్ద యుద్ధ నౌకను వెనక్కి పిలిపించిన అమెరికా..!

## సుప్రీంలో అమరావతి కేసు
# ఏప్రిల్‌కు వాయిదా

● అమరావతే రాజధాని అంటూ గతంలో ఏపీ హైకోర్టు తీర్పు ● ఆ తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం ● ఏప్రిల్‌లో సుదీర్ఘంగా వాదనలు విన్న తరువాతే నిర్ణయం ● తేల్చిచెప్పిన సుప్రీం ధర్మాసనం


2 లో

అమరావతి కేసుల విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. ఏప్రిల్‌లో సుదీర్ఘంగా వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. అమరావతే రాజధాని అంటూ గతంలో ఏపీ హైకోర్టుతీర్పు ఇవ్వగా.. ఆ తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈరోజు (బుధవారం) ఈ పిటిషన్‌పై సుప్రీంలో విచారణకు రాగా.. జస్టిస్ ఖన్నా , జస్టిస్ దత్త ధర్మాసనం కేసును విచారించింది.

## పెట్టుబడుల స్వర్గధామం
# తెలంగాణ


3 లో

● ఇక ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు ● సర్కారు తరుపున సంపూర్ణ సహకారం అందిస్తాం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన ● తెలంగాణలో అమర్ రాజా భారీ పెట్టుబడులు ● ఈవీ, న్యూ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు ● సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ చైర్మన్ గల్లా జయదేవ్ చర్చలు ● నాలుగున్నర వేల మందికి ఉపాధి

## ఏపీకి వస్తున్న కేంద్ర ఎన్నికల బృందం



2 లో

● ఈ నెల 9, 10 తేదీల్లో కేంద్ర ఎన్నికల బృందం పర్యటన ● సీఎస్, డీజీపీ, కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం ● క్షేత్ర స్థాయిలో ఎన్నికల సన్నద్ధతపై పరిశీలన

# కుట్ర రాజకీయాలు
## పొత్తుల కోసం కుటుంబాల్ని చీలుస్తారు

● ఇచ్చిన హామీ నెరవేరుస్తూ వృద్ధాప్య పెన్షన్‌ను దేశంలోనే అత్యధికంగా రూ. 3 వేలకు పెంచి ఇస్తున్నాం ● చంద్రబాబు అవినీతిలో దత్తపుత్రుడు భాగస్వామి కాబట్టే అయన్ను ప్రశ్నించరు ● 'రాబోయే రోజుల్లో ఇంకా కుట్రలు, పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారు ● కాకినాడ బహిరంగ సభలో ఏపీ సీఎం వైఎస్ జగన్


చంద్రబాబు హయాంలో పెన్షన్ తీసుకోవాలంటే లంచం ఇస్తే తప్ప పని జరిగేది కాదని, జన్మభూమి కమిటీల ద్వారా అర్హులను నిర్ణయించేవారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు.


2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## అంతా ఇంతే!




ఆ లోపాలే జనానికి కోపాలుగా మరాయేమో సార్

# రాజధాని మార్చలేవు

● రాష్ట్రానికి జగనే పెద్ద అరిష్టం ● రాజకీయాలను జగన్ అపవిత్రం చేశాడు ● టీడీపీలో చేరిన వైసీపీ సీనియర్ నేతలు సి.రామచంద్రయ్య, ద్వారకానాథ్ రెడ్డి, దాడి వీరభద్రరావు ● టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో చేరిక ● అనంతపురం, బాపట్ల, చీరాల, పార్వతీపురం నియోజకవర్గాల నుండి పలువురు పార్టీలోకి రాక ● టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు


2 లో

## తెలంగాణలో 26 మంది
# ఐఏఎస్‌ల బదిలీ




● ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా స్మితా సబర్వాల్ ● ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి ● గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కా నియామకం

## పార్లమెంట్ ఎన్నికలపై
# బీఆర్ఎస్ ఫోకస్

● పలు నియోజకవర్గాల నేతలతో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశం ● సిర్పూర్, ఆదిలాబాద్, ఖానాపూర్, బోథ్, నిర్మల్, ముధోల్ నియోజకవర్గాల ముఖ్య నేతల భేటీ

పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. నేటి నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోంది. ఆదిలాబాద్ పార్లమెంట్లోని ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. సిర్పూర్, ఆదిలాబాద్, ఖానాపూర్, బోథ్, నిర్మల్, ముధోల్ నియోజకవర్గాల ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు.


6 లో



## కాల్పుల విరమణపై చర్చలు నిలిపివేసిన హమాస్

గాజా.. తమ సంస్థ అగ్రనేత సలేహ్ అరౌరీని ఇజ్రాయెల్ డ్రోన్ మట్టుపెట్టడంపై హమాస్ ఆగ్రహంగా ఉంది. గాజాలో మిగిలిన బందీల విడుదల, కాల్పుల విరమణ కోసం జరుగుతున్న చర్చలను నిలిపివేసింది. ఈ విషయాన్ని అల్ అరేబియా వార్తా సంస్థ పేర్కొంది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా స్పందిస్తూ.. అరౌరీ హత్యను ఉగ్ర చర్యతో పోల్చారు. లెబనాన్ సార్వభౌమత్వాన్ని ఇజ్రాయెల్ ధిక్కరించిందన్నారు. ఈ దాడికి ముందు.. హమాస్-ఇజ్రాయెల్ మధ్య డీల్ కుదిరే అవకాశం ఉందన్న వాదనలు వినిపించాయి. ఇప్పటికీ హమాస్ చెరలో 129 మంది ఉన్న విషయం తెలిసిందే. బందీల కుటుంబీకులు మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును కలిసి హమాస్‌తో ఒప్పందం కోసం ఒత్తిడి చేశారు. తాము ఇప్పటికీ చర్చలు కొనసాగిస్తున్నామని.. వీటికి తుది గడువు విధించలేదని ఇజ్రాయెల్ ప్రధాని అన్నారు. సలేహ్ అరౌరీ హమాస్ అల్-కస్సం బ్రిగేడ్ వ్యవస్థాపకుల్లో ఒకడు. లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన ఈ డ్రోన్ దాడి.. 2006 తర్వాత అతిపెద్దది. ఇజ్రాయెల్ బయట కూడా హమాస్ నాయకత్వాన్ని వేటాడుతామని నెతన్యాహు ప్రభుత్వం చేసిన ప్రకటనలో భాగంగానే ఈ దాడి జరిగింది. దీనిని లెబనాన్ ప్రధాని నజీబ్ మికాటి ఖండించారు. తమ దేశాన్ని సంక్షోభంలోకి లాగేందుకు జరిగిన దాడిగా అభివర్ణించారు. సలేహ్ అరౌరీ 2010 నుంచి హమాస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు. ఈ సంస్థ ఉపనేతగా 2017లో ఎన్నికయ్యాడు. ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షలిట్ అప్పగింత ఒప్పంద చర్చల్లో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా ఇరాన్-హమాస్ మధ్య సంబంధాల బలోపేతంలో అరౌరీ పాత్రే చాలా కీలకం. అతడి మరణం ఒక రకంగా ఇరాన్‌కూ ఇబ్బందికరమే. 2015లో అరౌరీని అమెరికా గ్లోబల్ టెర్రరిస్ట్‌గా పేర్కొంది. అతడి సమాచారం అందిస్తే 5 మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించింది.

# పొత్తుల కోసం కుటుంబాల్ని చీలుస్తారు



● ఇచ్చిన హామీ నెరవేరుస్తూ వృద్ధాప్య పెన్షన్‌ను దేశంలోనే అత్యధికంగా రూ. 3 వేలకు పెంచి ఇస్తున్నాం ● ప్రతి నెలా రూ. 2 వేల కోట్ల ఖర్చుతో 66.34 లక్షల మందికి గడప వద్దకే పెన్షన్లు ● గతంలో పింఛన్ రావాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చుకునే పరిస్థితి.. నేడు లంచాలు, వివక్ష లేకుండా పెన్షన్ ● చంద్రబాబు అవినీతిలో దత్తపుత్రుడు భాగస్వామి కాబట్టే అయన్ను ప్రశ్నించరు ● 'రాబోయే రోజుల్లో ఇంకా కుట్రలు, పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారు ● కాకినాడ బహిరంగ సభలో ఏపీ సీఎం వైఎస్ జగన్

కాకినాడ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : చంద్రబాబు హయాంలో పెన్షన్ తీసుకోవాలంటే లంచం ఇస్తే తప్ప పని జరిగేది కాదని, జన్మభూమి కమిటీల ద్వారా అర్హులను నిర్ణయించేవారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. బుధవారం కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు, పవన్ కలిసి 2014లో ఎన్నో హామీలు ఇచ్చారు పేదవారికి 3 సెంట్ల భూమి ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క సెంటు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

★చంద్రబాబు అవినీతిపై దత్తపుత్రుడు ఎందుకు మాట్లాడరు? : పశ్నిస్తానన్న దత్త పుత్రుడు కనీసం లేఖ కూడా రాయలేదు. చంద్రబాబు అవినీతిలో పవన్ కూడా పార్ట్‌నరే. అవినీతికి పాల్పడిన చంద్రబాబును జైలుకెళ్లి దత్తపుత్రుడు పరామర్శించాడు. ఇళ్ల నిర్మాణాన్ని ఆపాలనే దత్తపుత్రుడి దిక్కుమాలిన ఆలోచన. చంద్రబాబు అవినీతిలో పార్ట్‌నర్ కాబట్టే దత్తపుత్రుడు ప్రశ్నించడు అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో కుట్రలకు తెరతీస్తారు. రాబోయే రోజుల్లో పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారు. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేస్తారు. మీరందరూ అప్రమత్తంగా ఉండాలి. మీ బిడ్డకు వాళ్ల మాదిరి అబద్ధాలు చెప్పడం రాదు. మీ బిడ్డ నమ్ముకున్నది పైన దేవుడు, ఇక్కడ ప్రజలనే అని సీఎం జగన్ పేర్కొన్నారు.

పేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3 వేలకు పెంచాం. నూతన సంవత్సరం అంటే తేదీ మారడం కాదు పేదలు, వృ‌ద్ధుల జీవితాలు మారాలి. పేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి. తమను తాము పోషించుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా ఉండరాదని దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 66.34 లక్షల మందికి మంచి జరిగేలా పెన్షన్ అందిస్తున్నాం. పెన్షన్‌ల కోసం దాదాపుగా నెలకు రూ. 2 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పండుగైనా, సెలవైనా ఒకటో తేదీనే పెన్షన్ అందిస్తున్నాం. నా సైన్యం వాలంటీర్లు. వారి ద్వారానే సమయానికి పెన్షన్ పంపిణీ చేయగలుగుతున్నాం. అర్హత ఉంటే చాలు మీ కష్టం నా కష్టంగా భావించి ఈ రోజు ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలబడే కార్యక్రమం ఈ రోజు మీ బిడ్డ పాలనలోనే జరుగుతుందని చెప్పడానికి గర్వపడుతున్నాను అని సీఎం జగన్ పేర్కొన్నారు. కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్‌లో ఒక మార్పు మాత్రమే కాదని.. జీవితాల్లో మార్పు రావాలని సీఎం జగన్ అన్నారు. వారి ఆనందం కూడా మెరుగైన పరిస్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పెద్ద వయసు ఉన్నవారు, విధి రాత వల్ల తమకు తాము పోషించుకోలేని పరిస్థితిలో అక్షరాల 64 లక్షల 34 వేల మంది ఉన్నారని నేడు ఆ అభాగ్యులకు, వితంతువులకు మంచి చేస్తూ సామాజిక పెంఛన్‌ను అక్షరాల రూ.3 వేలకు పెంచామని సీఎం తెలిపారు.

ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 66.34 లక్షల మందికి పెన్షన్ : నేడు మీ బిడ్డ ప్రభుత్వంలో 64.34 లక్షల మందికి పింఛన్ల కోసం చేస్తున్న ఖర్చు నెల నెల అక్షరాలు దాదాపుగా రూ.2 వేల కోట్లు అని సీఎం జగన్ అన్నారు. ప్రతి నెలా 1వ తారీఖున పండుగైనా, సెలవు, ఆదివారం అయినా సరే మీ జగనన్న సైన్యం, నా వాలంటీర్లు మాత్రం అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు చూసే రోజని అన్నారు. గ్రామాల్లో గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిందని, కులం, మతం, ప్రాంతం,వర్గం చూడటం లేదని, చివరికి ఏ పార్టీ అని చెప్పి ఎవరూ అడగడం లేదని, అర్హత ఉంటే చాలు మీ కష్టం నా కష్టంగా భావించి ఈ రోజు ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలబడే కార్యక్రమం ఈ రోజు మీ బిడ్డ పాలనలోనే జరుగుతుందని సీఎం పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమం జరుగుతున్న పరిస్థితిలో ఒక్కసారి గతానికి అంటే ఐదేళ్ల క్రితం పరిస్థితి గమనించాలని, అప్పట్లో చంద్రబాబు పరిపాలనలో ఎన్నికలకు రెండు నెలల ముందు కూడా పింఛన్ కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చాడని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఆనాడు కూడా ఆ ఎన్నికలకు రెండు నెలల ముందు పింఛన్ రూ.2 వేలు చేశాడని,ఎన్నికలు రాకపోయి ఉంటే..మీ బిడ్డ జగన్ రూ.2 వేలు ఇస్తానని చెప్పకపోయి ఉంటే ఆ పింఛన్ పెంచేవాడా?అని సీఎం ప్రశ్నించారు.

మన ప్రభుత్వంలో రూ. 1.47 లక్షలు ఇచ్చాం : గత ఐదేళ్ల చంద్రబాబు పాలనలో యావరేజ్ కింద పింఛన్ కేవలం రూ.58 వేలు ఇస్తే మీ బిడ్డ పాలనలో అవ్వాతాతల చేతుల్లో ఈ నాలుగున్నరేళ్ల పాలనలో అక్షరాల రూ.1.47 లక్షలు ఇచ్చామని తెలిపారు. వికలాంగులను లెక్కల్లో వేసుకుంటే వారికి రూ.1.82 లక్షలు ఇచ్చామని, గతానికి ఇప్పటికి మధ్య తేడా గమనించాలని సీఎం కోరారు. గతంలో పెన్షన్ కోసం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చుకునే పరిస్థితి గతంలో పెంఛన్ కావాలంటే పడిగాపులు పడాలని, పింఛన్ కావాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదాని, పింఛన్ తీసుకోవాలంటే లైన్లలో నిలబడాలని గురక్తు చేశారు. ఒకవైపు లంచాలు, మరోవైపు వివక్ష, మరో వైపు చెంతాడంత క్యూలైన్లు, ఈ రోజు ఎవరికి పింఛన్ కావాలన్నా అర్హత ఉంటే చాలు మంజూరు చేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబు అవినీతిలో దత్తపుత్రుడు కూడా భాగస్వామే : చంద్రబాబు అవినీతిలో పవన్ కల్యాణ్ కూడా భాగస్వామి. చంద్రబాబు అవినీతిపై పచ్చ మీడియా ఏమీ రాయవు, చూపించవన్నారు. ఐదేళ్లు గతంలో సీఎంగా ఉన్న ఒకాయనకు ఒక దత్తపుత్రుడు ఉన్నాడని, ఆ ఇద్దరు కలిసి 2014లో ఎన్నికల ప్రణాళికలో వాళ్లు చెప్పిన మాట ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం, అందులో ఇల్లు కట్టిస్తామని వాగ్ధానం చేశారని, చివరకు ఒక్క సెంట్ కూడా ఇవ్వలేదని సీఎం గుర్తు చేశారు. అడ్డగోలుగా దత్తతండ్రి మోసం చేస్తే..ఈ దత్తపుత్రుడు కనీసం ప్రశ్నించలేదని కానీసం కేంద్రానికి ఒక లేఖ కూడా రాయలేదని సీఎం దుయ్యబట్టారుకానీ, నేడు. మీ బిడ్డ అక్కచెల్లెమ్మలకు వారి కుటుంబాలకు మంచి చేయాలని మీ బిడ్డ పరుగెత్తుంటే. . అక్షరాల 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి మీ ముఖాల్లో సంతోషం చూస్తుంటే.. ఇదే దత్తపుత్రుడు ఇవాళ కేంద్రానికి లేఖలు రాస్తున్నాడని ఎద్దేవా చేశారు.




# జగన్..రాజధాని మార్చలేవు



● రాష్ట్రానికి జగనే పెద్ద అరిష్టం ● రాజకీయాలను జగన్ అపవిత్రం చేశాడు ● టీడీపీలో చేరిన వైసీపీ సీనియర్ నేతలు సి.రామచంద్రయ్య, ద్వారకానాథ్ రెడ్డి, దాడి వీరభద్రారావు ● టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో చేరిక ● అనంతపురం, బాపట్ల, చీరాల, పార్వతీపురం నియోజకవర్గాల నుండి పలువురు పార్టీలోకి రాక ● టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : తాను 45 ఏళ్ల రాజకీయాల్లో ఉన్నా జగన్ అంతటి దారుణమైన సీఎంను, పాలనను చూడలేదని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మంగళగిరిలో ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య, మాజీ మంత్రి దాడి వీరభద్రరావుతో పాటూ వివిధ జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. చంద్రబాబు వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూ.12 లక్షల అప్పు చేసినా అభివృద్ధి కుంటుపడిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులమయం అయిందన్నారు. టీడీపీ హయాంలో 100 సంక్షేమ పథకాలు అమలు చేశాం. కానీ, వాటన్నింటినీ వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఎమ్మెల్యేలను బదిలీ చేయడం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. వైసీపీ నాయకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తుంటే మీరు, మీ ఇంటెలిజెన్స్ ఏం చేస్తోంది. ఎవరికి రావాల్సింది వారు దోచుకుతిన్నారు. సర్వేల పేరుతో నాటకాలాడుతు న్నారు. రాష్ట్రానికి జగన్ అక్కర్లేదని సర్వేలు చెబుతు న్నాయి. ఇసుక, మద్యం దందాలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టి ంచారు. జగన్.. రాజధాని మార్చలేవు. విశాఖపట్నం వెళ్లలేవు. ఏప్రిల్ తరువాత టీడీపీ ప్రభుత్వమే వస్తుంది. మంచికి..చెడుకీ తేడా తెలియని వ్యక్తి జగన్. టీడీపీ-జనసేన అధికారం కోసం ప్రయత్నించడం లేదు. 5 కోట్ల మంది ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జగన్ రాజకీయాల్లో లేకపోతే రాష్ట్రంలో ఇంత విధ్వంసం జరిగేది కాదు. పార్టీనే కాకుండా రాష్ట్రాన్ని కూడా గందరగోళంలోకి నెట్టారని చంద్రబాబు విమర్శించారు. జగన్ అక్కర్లేదని సర్వేలు చెబుతున్నాయి : గాడితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరముందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, మాజీ మంత్రి దాడి వీరభద్రరావుతో పాటు వివిధ జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీ లో చేరారు. చంద్రబాబు వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల భవనాలకు రంగులు వేయడమే అభివృద్ధి కాదు. అందులో చదువుకున్న విద్యార్థులకు మంచి ఉద్యోగాలు వస్తే అదే నిజమైన విద్యాభివృద్ధి. టీడీపీ హయాంలో 100 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. కానీ, వాటన్నింటినీ వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. విదేశీ విద్య కోసం ఒక్కొక్కరికి రూ. 15లక్షలు ఆర్థిక సాయం చేసిన పార్టీ టీడీపీ అన్నారు. ఎమ్మెల్యేలను బదిలీ చేయడం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. వైసీపీ నాయకులను ప్రజలు అసహ్యించు కుంటున్నారు. అందుకే ఎమ్మెల్యేలు, మంత్రులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తుంటే మీరు, మీ ఇంటెలిజెన్స్ ఏం చేస్తోంది? ఎవరికి కావాల్సింది వారు దోచుకు తిన్నారు. ఇప్పుడేమో సర్వేల పేరుతో నాటకాలాడుతున్నారు. రాష్ట్రానికి జగన్ అక్కర్లేదని సర్వేలు చెబుతున్నాయి. ఇసుక, మద్యం దందాలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. ప్రజా వ్యతిరేకత రాగానే ఎమ్మెల్యేలను మారుస్తున్నారని విమర్శించారు. రాజకీయాలకు నూతన నిర్వచనం నేర్పిన వ్యక్తి ఎన్టీఆర్ : తెలుగుజాతి బతికున్నంతకాలం గుర్తుండే వ్యక్తి ఎన్టీఆర్. 60 ఏళ్ల వయసు తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన జీవితం ఒక ఆదర్శం. పదవి, డబ్బులు కోసం ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాలేదు. తనను ఆదరించిన ప్రజలకు సేవ చేయాలని, నీతివంతమైన రాజకీయం చేయాలని వచ్చి రాజకీయాలకే నూతన నిర్వచనం నేర్పించారు ఎన్టీఆర్. అభివృద్ధి-సంక్షేమాన్ని పద్ధతిప్రకారం నడిపించారు. రిషికొండ లాంటి చారిత్రక కొండను తవ్వేసి, ప్యాలెస్ కట్టేశాడు. ఈయనే సీఎంగా శాశ్వతంగా ఉంటాడను కున్నారు. రూ.500 కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టుకుని ఏ విధంగా సమర్థించుకుంటావు.? మా ఇంటికి వంద గజాల చిన్న రోడ్డు వేస్తే ప్రతి రోజూ విమర్శించిన వ్యక్తి తన ఇంటికి 4 లైన్ల రోడ్డు వేసుకున్నాడు.

# టీడీపీ జయహో బీసీ అంతా బూటకం



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ తలపెట్టిన జయహో బీసీ కార్యక్రమం అంతా ఒక బూటకమని, బీసీలకు వంచించేందుకే చంద్రబాబు అండ్ కో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించనుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని రకాలుగా బీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పించారని, రాజకీయ పరంగా, సంక్షేమం పరంగా బీసీలకు అగ్రతాంబూలం ఇవ్వడంతో వారిలో ఆత్మస్థైర్యం మునుపెన్నడూ లేని విధంగా పెరిగిందని, ఎంతో చైతన్యం పొందామని వారు భావిస్తున్నారని అన్నారు. అయితే బీసీల పట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు, ఆయా వర్గాల పట్ల చూసిన చిన్నచూపు ఎవ్వరూ ఎప్పటికీ మర్చిపోలేరని, చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. జయహో బీసీ పేరుతో తేదేపా ఆడనున్న డ్రామాను ఎవ్వరూ నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు.

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణే ఆరోగ్య సురక్ష లక్ష్యం : రాష్ట్రంలో ప్రతి కుటుంబం, ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని, ఈ మేరకు బుధవారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ ప్రారంభమయ్యిందని అన్నారు. బుధవారం నుంచి గ్రామాల్లో వైద్య శిబిరాలు ప్రారంభం కాగా, గురువారం నుంచి నగరాలు, పట్టణాల్లో కార్యక్రమం ప్రారంభం కానుందని అన్నారు. ప్రతి శిభిరంలో ముగ్గురు వైద్యులతో సేవలందించనున్నారని అన్నారు. ఈ మేరకు ఆరు నెలల్లో 13954 శిబిరాలు నిర్వహణకు వైద్యశాఖ ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో అత్యధిక పింఛన్లు : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్ అందించడంతో పాటు ఎక్కువ మంది లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు.

## లిక్కర్ కేసులో ఈడీ విచారణకు
# ఢిల్లీ సీఎం మళ్లీ డుమ్మా



ఢిల్లీ... మద్యం కేసులో విచారణ జరువుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ సీఎం ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మూడోసారి నోటీసులు ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ అధికారులు ఇచ్చిన నోటీసులను పట్టించుకోని కేజ్రీవాల్.. తాను విచారణకు హాజరు కావడం లేదంటూ ఈడీకి తిరిగి లేఖ రాసినట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే రెండు సార్లు హాజరు కావాలని ఈడీ ఇచ్చిన నోటీసులను బేఖాతరు చేసిన అరవింద్ కేజ్రీవాల్.. తాజాగా తిరస్కరించడంతో మూడోసారి అయింది. దీంతో ఢిల్లీ మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తప్పదా అనే వాదన తెరపైకి వచ్చింది. ఢిల్లీ లిక్కర్ కేసులో ఇవాళ తమ ముందు హాజరు కావాలని ఈడీ అధికారులు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. అయితే ఆ నోటీసులు చట్ట విరుద్ధంగా ఉన్నాయని.. ఆప్ నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే ఈడీ విచారణకు కేజ్రీవాల్ హాజరు కావడం లేదని పేర్కొన్నారు. అయితే విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు ఈడీకి కేజ్రీవాల్ లేఖ కూడా రాశారని ఆప్ తెలిపింది. ఈ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమే కేంద్రం ఏకైక లక్ష్యమని ఆప్ మండిపడింది. ఢిల్లీ మద్యం కేసు విచారణలో భాగంగా ఈడీ దర్యాప్తుకు సహకరించడానికి కేజ్రీవాల్ సిద్ధంగా ఉన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికలు జరగనున్న వేళ.. ఇప్పుడు నోటీసులు ఎందుకు పంపించారని ఆప్ ప్రశ్నించింది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా అరవింద్ కేజ్రీవాల్‌ను అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే ఈడీ నోటీసులు పంపించిందని ఆప్ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసే ఉద్దేశంతోనే ఈ నోటీసులు పంపించారని ఆప్ ఆరోపించింది.

## సుప్రీంలో అమరావతి కేసుల విచారణ
# ఏప్రిల్‌కు వాయిదా



న్యూఢిల్లీ, జనవరి 3: అమరావతి కేసుల విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. ఏప్రిల్‌లో సుదీర్ఘంగా వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. అమరావతే రాజధాని అంటూ గతంలో ఏపీ హైకోర్టుతీర్పు ఇవ్వగా.. ఆ తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈరోజు (బుధవారం) ఈ పిటిషన్‌పై సుప్రీంలో విచారణకు రాగా.. జస్టిస్ ఖన్నా , జస్టిస్ దత్త ధర్మాసనం కేసును విచారించింది. మూడు రాజధానుల చట్టాలను ఉపసంహరించుకున్నా.. హైకోర్టు తీర్పు ఇవ్వడం సమంజసం కాదని ఏపీ ప్రభుత్వం తరవున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదించారు. ఈ కేసులో ఇంకా లిఖితపూర్వక అఫిడవిట్‌లు దాఖలు చేయడం పూర్తి కాలేదని రైతుల తరవున న్యాయవాది దేవదత్ కామత్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న సుప్రీం కోర్టు నాలుగు వారాల్లోగా అఫిడవిట్లు, కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అలాగే తదుపరి విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది.

## ఏపీకి వస్తున్న కేంద్ర ఎన్నికల బృందం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే ఏడాది ఏప్రిల్ లో సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఏపీకి రానుంది. ఈ నెల 9, 10 తేదీల్లో సీఈసీ అధికారులు ఏపీకి రానున్నారు. ఓటర్ల జాబితాలోని లోపాలు, అధికారులు సిద్ధం చేస్తున్న ఓటర్ల జాబితా, ఓటర్ల జాబితాపై ఫిర్యాదులను అధికారులు పరిశీలించనున్నారు. క్షేత్ర స్థాయిలో పూర్తి స్థాయిలో పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో కూడా వీరు భేటీ కానున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ఎన్నికల ప్రక్రియతో సంబంధం ఉన్న ఇతర అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధికారులకు ఆదేశాలు అందాయి.

## చేతివృత్తులకు హస్తకళలకు
# నాబార్డు చేయూత



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : చేతివృ‌త్తులకు, హస్తకళలకు చేయూతను అందించేందుకు నాబార్డు కృషిచేస్తోందని, చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు సుస్థిర జీవనోపాధి అవకా శాలను మెరుగుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (చేనేత, జౌళి శాఖ) కె. సునీత అన్నారు. నాబార్డు ఏపీ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పటమట, మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన హస్తకళలు, చేనేత, మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ మేళాను సునీత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ ఏవో బషీర్, ఏపీ నాబార్డ్ సీజీఎం ఎం.ఆర్.గోపాల్ తదితరులతో కలిసి ప్రారంభించారు. స్టాళ్లను పరిశీలించి ఉత్పత్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ సంప్రదాయ హస్తకళలు, చేనేతను ప్రోత్సహించేందుకు నాబార్డ్ కృషి చేస్తుండటం అభినందనీయమని, ఇలాంటి క్రాఫ్ట్ మేళాలతో చేనేత, హస్తకళాకారుల జీవనోపాధి అవకాశాలు విస్తృతం అవుతాయని తెలిపారు.

## తెలంగాణలో 26 మంది
# ఐఏఎస్‌ల బదిలీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో 26 మంది ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కాను నియమించింది. ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా అహ్మద్ నదీమ్, సాగునీటి శాఖ క్యాదర్శిగా రాహుల్ బొజ్జాలను బదిలీ చేసింది. ఇటీవలి వరకు సీఎంఓ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్‌ను ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా నియమించింది. వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న దివ్య, భారతి హోలికేరి, చిట్టెం లక్ష్మి తదితరులకు పోస్టింగ్‌లు ఇచ్చింది. పలువురు కలెక్టర్లను బదిలీ చేసింది.. మరికొందరికి కలెక్టర్లుగా బాధ్యతలు అప్పగించింది.



## జీహెచ్ఎంసీ పరిధిలో 10 లక్షల దరఖాస్తులు స్వీకరించాం: మంత్రి పొన్నం ప్రభాకర్

● ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెస్తున్నామని వెల్లడి ● తమ ప్రభుత్వం ప్రతి ఇంటి నుంచి దరఖాస్తును స్వీకరిస్తోందన్న మంత్రి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాపాలన అభయహస్తం కింద జీహెచ్ఎంసీ పరిధిలో రూ.10 లక్షల దరఖాస్తులు స్వీకరించినట్లు హైదరాబాద్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ముషీరాబాద్ సర్కిల్ భోలక్పూర్ వార్డులోని అంజుమన్ స్కూల్లో నిర్వహించిన దరఖాస్తు స్వీకరణ కౌంటర్ను కమిషనర్ రోనాల్డ్ రోస్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పెన్షన్, మహాలక్ష్మీ, సబ్సిడీ గ్యాస్లకు సంబంధించిన దరఖాస్తులు అందాయని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు పూర్తయిందని... ఈ సమయంలోనే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 45 గంటల్లో మహాలక్ష్మీ పథకాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. ఇప్పటి వరకు ఆరున్నర కోట్ల మంది ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని వినియోగించుకున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం ప్రతి ఇంటి నుంచి దరఖాస్తును స్వీకరిస్తోందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు రేషన్ కార్డు, బస్తీ సమస్యల దరఖాస్తులను కూడా సమర్పించవచ్చునని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 150 వార్డులలో 600 కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే మరిన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

# పెట్టుబడుల స్వర్గధామం తెలంగాణ

● ఇక ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు ● సర్కారు తరుపున సంపూర్ణ సహకారం అందిస్తాం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన ● తెలంగాణలో అమర్ రాజా భారీ పెట్టుబడులు ● ఈవీ, న్యూ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు ● సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ ఛైర్మన్ గల్లా జయదేవ్ చర్చలు ● నాలుగున్నర వేల మందికి ఉపాధి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర రాజా ఎనర్జీ , మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు. అమర రాజా ఎనర్జీ , మొబిలిటీ భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్ మరియు మొబిలిటీ ఎంటర్ప్రైజ్లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్కు అనుగుణంగా అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ , లిథియం-అయాన్ బ్యాటరీ తయరీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్క్, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్లోని ఇ-పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పేరుతో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ.9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదావు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదావు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

### కీలక భాగస్వామిగా అమరరాజా



ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైనదని చెప్పారు. ఇకనుంచి వెల్లువలా వివిధ పారిశ్రామిక ప్రాజెక్టులు రానున్నాయని తెలిపారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని వివరించారు. తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. తెలంగాణలో ఆ కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగినంత సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ మరియు ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రాజెక్టును వేగంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు అమర రాజా ఎనర్జీ , మొబిలిటీ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ ప్రాజెక్టును మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న ఎలక్ట్రానిక్ వెహికల్స్, న్యూ ఎనర్జీ రంగంలో తెలంగాణ ప్రభుత్వం ప్రధాన భూమిక పోషిస్తోందని, కొత్త పరిశ్రమల స్థాపనకు తగినంత మద్దతును ఆశిస్తున్నామని అన్నారు. న్యూ ఎనర్జీ, లిథియం అయాన్ బ్యాటరీ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో పాటు వివిధ రంగాలలో తెలంగాణలో మరిన్ని పెట్టుబడులకు తమ కంపెనీ సంసిద్ధతను ఆయన వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నాం

సీఎం రేవంత్ రెడ్డితో అదానీ గ్రూప్ ప్రతినిధుల చర్చలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో పెట్టుబడులకు తాము సిద్ధంగా ఉన్నట్లు అదానీ గ్రూప్ మరోమారు ముందుకు వచ్చింది. బుధవారం సెక్రెటేరియట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పోర్ట్స్ – సెజ్ సిఇఓ, గౌతమ్ అదాని పెద్ద కుమారుడు కరణ్ అదానీ, అదాని ఎరో స్పేస్ సిఇఓ ఆశీష్ రాజ్ వన్షి లతో చర్చలు జరిపారు. పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి కల్పనకు కొత్త పరిశ్రమలకు తెలంగాణ ప్రభుత్వం తగినన్ని వసతులు, రాయితీలు కల్పిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అదానీ గ్రూప్ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఇప్పటికే తలపెట్టిన పాత ప్రాజెక్టులను కొనసాగిస్తామని, కొత్త ప్రాజెక్టుల స్థాపనకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కోరుతున్నామని అదానీ గ్రూప్ ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వం మారినప్పటికీ తెలంగాణలో పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనకు తమ కంపెనీ ముందు నిలబడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఏరో స్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వీటికి సంబంధించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఐటి ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సిఎం సిఎం సెక్రటరీ షానవాజ్ ఖాసిమ్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌కు ఆ దమ్ముందా

● కేసీఆర్ అక్రమాస్తుల శ్వేతపత్రం విడుదల చేయండి ● విచారణ కమిటీకి డిమాండ్ ● ప్రభుత్వానికి మావోయిస్టుల లేఖాస్త్రం ● సర్కారుపై ఒత్తిడి తేవాలంటూ ప్రజలకు విన్నపం ● ప్రజా పాలనలో అడగండి, నిలదీయండి అంటూ పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కేసీఆర్ కుటుంబం అవినీతిపై వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా పాలన కార్యక్రమంలో నిలదీయాలని, ఒత్తిడి చేయాలని ప్రజలను కోరుతూ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట మావోయిస్ట్ పార్టీ లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యుల పై మావోయిస్టు పార్టీ పలు ఆరోపణలు చేసింది.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసింది. కాంగ్రెసు ప్రభుత్వం శ్వేత పత్రమంటూ ప్రకటించింది. స్వేద పత్రమంటూ పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించాలని పేర్కొనడం జరిగింది.వాస్తవానికి తెలంగాణ లో అన్నవు రాసులు ఒక చోట- ఆకలి దప్పులు ఒక చోట కేంద్రీకృతమయ్యాయని మావోయిస్ట్ పార్టీ ఆ లేఖలో పేర్కొంది. ఇక్కడి వనరులను కొల్లగొట్టిన తెలంగాణ గత పాలకులు దొరతనాన్ని పునర్నిర్మించారని మండిపడింది.కాళేశ్వరం పేరిట దోపిడీ, మిషన్ భగీరథ పైపుల ద్వారా అవినీతి, మేడిగడ్డ ప్రాజెక్టులో కోట్లాది రూపాయల ప్రజాధన దుర్వినియోగం ఇలా అంతటా ప్రజలను వంచించారని ఆరోపించింది. ప్రభుత్వాలిచ్చే శ్వేత పత్రాలు అవినీతి ధనాన్ని గురించి వివరించే అవకాశం లేదు. ఇక స్వేద పత్రాలు వాస్తవాలను వెల్లడించవు. అందువల్ల వాస్తవాలను ప్రజలకు తెలియపరచాలి.కేసీఆర్ కు అన్ని ఆస్తులెక్కడివి? హరీశ్ రావు ఏ శ్రమతో వేల కోట్ల ఆసామి అయ్యాడు? కేటీఆర్, కవిత, సంతోష్ రావుల ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలు ఏంటి? కాళేశ్వరం ద్వారా మేఘ కృష్ణారెడ్డి మీదుగా కుటుంబం పొందిన పర్సెంటేజీల వివరాలేంటి? సెక్రెటేరియేట్, కలెక్టరేట్లు, స్మృతి చిహ్నం, అంబేద్కర్ విగ్రహం, వరంగల్ హాస్పిటల్ ద్వారా చేతులు మారి కేసీఆర్ కుటుంబానికి చేరిన మొత్తం ఎన్ని లక్షల కోట్లు? అని ప్రశ్నించింది.ప్రజాకంటక నయీమ్ ముఠా ఎన్ కౌంటర్ అనంతరం జప్తు అయిన నాలుగయిదు వేల కోట్ల నగదు ఎవరికి చేరింది, ఇవన్నీ శ్వేత పత్రాల పరిధికి రావు గదా, ఈ ప్రజాధనాన్ని తిన్న కేసీఆర్ కుటుంబాన్ని ఏ ప్రజాకోర్టులో పాలకులు శిక్షించగలర, కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌజ్, కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌజ్, కవిత మూడుకోట్ల రూపాయల చేతి గడియారం, సంతోష్ రావు గ్రీన్ స్కీము భండారం బయటకు రావాలని పేర్కొంది.శ్వేత పత్రాలు బయటపెట్టిన పాలకులు కేసీఆర్ అక్రమ ఆస్తుల శ్వేత పత్రం విడుదల చేసే ధైర్యం చేయగలరా అంటూ ప్రశ్నించడం జరిగింది. ప్రజా ఆస్తులను కొల్లగొట్టిన కేసీఆర్ కుటుంబాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి శిక్షించండని , ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వం ను విచారించాలని డిమాండ్ చేయండి అంటూ మావోయిస్ట్ పార్టీ పేర్కొంది.కేసీఆర్ కుటుంబం అవినీతిపై వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. మంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యం అమలు చేస్తామని పలుసార్లు ప్రకటించారని,ఆచరణలో ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలని , కాంగ్రెసు ప్రభుత్వం అమలు చేసే విధంగా ప్రజలందరూ డిమాండ్ చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ డిమాండ్స్ ను ప్రజాపాలనలో అడగండి, నిలదీయండని జగన్ లేఖలో పేర్కొన్నారు.

Registered Office: 301-306, 3rd Floor, ABHIJEET -V, Opp. Mayor's Bungalow, Law Garden Road, Mithakhali, Ahmedabad - 380006, Gujarat. www.fincarebank.com

fincare Small Finance Bank

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from Fincare Small Finance Bank Ltd ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **10 January 2024 between 11:00 AM - 03:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://egold.auctiontiger.net/)**

**ACHAMPET** - 23660000485015 23660000508064 23660000513984 23660001071227 23660001500062 | **ARMOOR** - 23660000497843 23660000509623 23660000729718 23660001675521 | **BANSWADA** - 23660000307433 23660000458127 23660000495186 23660000822413 23660001071507 | **BHUPALPALLY** - 23660000515561 23660000516139 23660001084743 23660001108220 23660001120066 | **CHITYALA** - 23660000458817 | **CHOUTUPPAL** - 23660000484767 23660001078334 | **GADWAL** - 23660000451770 23660000635124 23660001100314 | **GAJWEL** - 23660000497353 23660000518145 23660001058213 23660001112372 | **GHANPUR** - 23660000501827 | **HANAMKONDA KUC ROAD** - 23660000455853 23660000462339 23660000470513 23660000504802 23660000507346 23660001125847 23660001134520 | **HUSNABAD** - 23660000446470 23660000482831 | **HUZURABAD** - 23660000443285 23660000461021 23660000849112 23660001070499 23660001116924 23660001329863 23660001520783 | **HYDERABAD- BANJARA HILLS** - 23660000495686 23660000511438 | **HYDERABAD- KUKATPALLY** - 23660000500899 23660000659509 23660001518608 | **JAGTIAL** - 23660000481833 23660000484577 23660000502725 23660000505890 23660000606550 23660000889895 | **JANGAON** - 23660000480344 23660000486553 23660000517017 23660000518365 23660000550543 23660000728950 23660001113220 | **JOGIPET** - 23660000510490 23660000514013 23660000514463 | **KAMAREDDY** - 23660000518025 23660001085381 23660001132473 | **KARIMNAGAR** - 23660000496824 | **KHAMMAM** - 23660000744639 | **KODAD** - 23660000448676 23660000471212 23660000489048 23660000489388 23660000491253 23660001081718 | **KORUTLA** - 23660001131805 | **KOTHAGUDEM** - 23660000455063 23660000455423 23660000508094 23660000512296 23660001070909 23660001122013 23660001521442 | **MADHIRA** - 23660000471382 23660000503283 23660001137944 | **MAHABUBABAD** - 23660000466252 23660000486103 23660000487632 23660000501937 23660000517817 23660000834620 23660001077756 23660001082016 23660001103729 23660001106793 | **MAHBUBNAGAR** - 23660001057124 | **MANTHANI** - 23660000463877 23660000489908 23660000497323 23660000864203 | **MEDAK** - 23660000465923 | **MIRIYALGUDA** - 23660000476473 23660000504362 23660000720844 | **MOTHKUR** - 23660000455623 23660000495146 23660000789523 | **NAGARKURNOOL** - 23660000465913 23660000468318 23660000488660 23660000491763 23660000498941 | **NALGONDA** - 23660000495416 23660001202123 23660001341120 | **NARAYANKHED** - 23660000497403 23660000514153 23660000878466 23660001070389 23660001073993 23660001105475 | **NARSAMPET** - 23660000478839 23660000515981 23660000518565 23660000518785 23660000520451 23660000521119 23660000843573 23660000864003 23660001092917 23660001094113 23660001108090 23660001126415 23660001133712 | **NIZAMABAD** - 23660000462299 23660000518225 23660000520191 23660000869473 23660000869613 23660001074462 23660001078194 23660001081348 23660001094023 | **PARKAL** - 23660000449494 23660000487482 23660000499589 23660000503723 23660000512676 23660000809798 23660000890493 23660001058643 23660001093785 23660001328445 | **PEDDAPALLI** - 23660000476523 23660000483009 23660000487452 23660000487792 23660000495596 23660000506528 23660000511428 23660000515651 | **RAMAYAMPET** - 23660000482521 23660000486293 | **SANGAREDDY** - 23660000431678 23660000453326 23660000482711 23660000513374 23660000513464 23660000534514 23660000692815 23660001393741 | **SIDDIPET** - 23660000450272 23660000457249 23660000504102 23660000669640 23660000784313 23660000838413 | **SURYAPET** - 23660001086109 23660001135338 | **THORRUR** - 23660000444063 23660000448086 23660000448866 23660000485825 23660000494788 23660000518735 23660001071147 23660001127963 23660001375835 23660001816417 | **VEMULAWADA** - 23660000445022 23660000446390 23660000479767 23660000551632 23660000607418 23660000633868 23660000900956 23660001115286 23660001130617 | **VIKARABAD** - 23660000457399 23660000732882 | **WANAPARTHY** - 23660000514563 23660001520593 | **YADADRI-BHONGIR** - 23660000503533 23660000504722 | **ZAHIRABAD** - 23660000508084 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
Fincare Small Finance Bank

## బంజారా చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'బంజారా చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రొఫెసర్ సూర్యాధ నంజయ్, మాజీ సీటీవో డాక్టర్ ధనంజయ్నాయక్ సంయుక్తంగా 'బంజారా చరిత్ర' పుస్తకాన్ని రచించారు. ఆవిష్కరణ అనంతరం రచయితలు మొదటి ప్రతిని... రేవంతడ్డికి అందించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... లిఖిత చరిత్రలేని బంజారా గిరిజన తెగ ఘనమైన చరిత్రను పుస్తకరూ పంలో సమాజానికి అందించడం అభినందనీయమన్నారు. బంజారాల చరిత్ర ఎంతో గొప్పదన్నారు. వీరి చరిత్రను గ్రంథస్తం చేసేందుకు విశేష కృషి చేసిన రచయితలను అభినందించారు.రచయితలు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరింప చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసి, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

### తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

# సంక్రాంతికి ఆరు రోజులు సెలవులు

● జనవరి 12 నుంచి 17 వరకు సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ● ప్రకటన విడుదల చేసిన డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ● మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు సంక్రాంతి సెలవులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతికి సెలవులు ప్రకటించింది. పండుగను పురస్కరించుకొని జనవరి 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు సెలవులు ఉంటాయని తెలిపింది. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటన విడుదల చేసింది. మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు ఈ సంక్రాంతి సెలవులు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 12 శుక్రవారం నుంచి సెలవులు ప్రారంభమవుతాయి.13వ తేదీన రెండే శనివారం, 14వ తేదీ ఆదివారం అవుతోంది. ఇదే రోజున భోగి వచ్చింది. 15న సంక్రాంతి, 16న కనుమ పండుగ ఉంది. 17వ తేదీన పాఠశాలలకు ప్రభుత్వం అదనంగా సెలవును ప్రకటించింది. రెండో శనివారం, ఆదివారం కలిపి మొత్తం ఆరు రోజులు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. 18వ తేదీన అన్ని విద్యాసంస్థలు యథావిధిగా తెరుచుకోనున్నాయి.



# ప్రతి నెల మహాలక్ష్మికి నిధులు

## ఆర్టీసీపై భారం పడకుండా నిధులు ఇస్తాం : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళల కు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని ఆర్టీసీ విజయవంతంగా అమలు చేయడానికి నిధులు ఇస్తామని,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులపై రవాణా చార్జీల భారంమోపకుండా సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపైన దృష్టి పెట్టి ..నిర్వహణ సామర్థ్యాన్నిపెంచుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ)పై రవాణా,బీసీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. టీఎస్ఆర్టీసీ ఆర్థిక పరమైన అంశాలు,మహాలక్ష్మి పథకం అమలు తీరు, ప్రభుత్వ ఆర్థిక సహాయం,తదితర విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ..ఈ స్కీం కింద ఇప్పటివరకు 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించడం గొప్ప విషయమని,ఈ స్కీమ్ ను ఇలానే ప్రశాంత వాతావరణంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరవున పూర్తి సహాయ,సహకారాలు అందిస్తామన్నారు. నిర్వహణ వ్యయం మేరకు కావాల్సిన నిధులను సంస్థకు సమకూర్చాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, సీసీఎస్, ఇతర సెటిల్ మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి.. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి రోజు సగటున 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని,దాదావు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లను మంజూరు చేస్తున్నా మని ఆర్టీసీ ఉన్నతాధికారులు వెల్లడించారు. రోజు వారీ నిర్వహణకు అవసమైన నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ప్రజల సంస్థ అని..దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సంస్థను బలోపేతం చేయడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై సంస్థ ఆలోచిస్తోందని,టికెట్ ఆదాయంపైనే కాకుండా.. లాజిస్టిక్స్,కమర్షియల్, తదితర టికెటేతర ఆదాయం పైనా సంస్థ దృష్టి పెట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణా రావు,టీఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీ శ్రీనివాస రాజు,టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్,ఉప ముఖ్యమంత్రి ఓఎస్డీ శ్రీ కృష్ణ భాస్కర్, టీఎస్ఆర్టీసీ ఈడీలు ముని శేఖర్, కృష్ణ కాంత్, ఫైనాన్స్ అడ్వజర్ విజయ పుష్ప,సీఎంఈ రఘునాథరావు, సీటీఎం జీవన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



editpage@suryaa.com

# పాలస్తీనియన్లకు అత్యంత ఘోరమైన సంవత్సరం 2023

■ రఫా దక్షిణ పట్టణాలపై ఇజ్రాయెల్ బాంబు దాడులు ■ నేలపై ప్రత్యక్ష ఘర్షణలు, రాత్రిపూట రాకెట్ల కాల్పులు ■ వరుసగా పెరుగుతున్న వైమానిక దాడులు ■ మౌనం గా ఉన్న అంతర్జాతీయ సమాజం



జనక మోహన రావు దుంగ
8247045230

పాలస్తీనియన్ల కోసం ఐక్యరాజ్య సమితి రిలీఫ్ ఏజెన్సీ ( యు యన్ ఆర్ డబ్ల్యు) మరియు యు యన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ నుండి తాజా హెచ్చరికలు ఆకలి ముప్పును ఎత్తి చూపుతున్నాయి. ఎన్‌క్లేవ్ యొక్క ఉత్తరం మరియు మధ్యలో తీవ్రమైన బాంబు దాడుల వలన వేలాది మంది ప్రజలు పారిపోయారు. వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనియన్లకు 2023 అత్యంత ఘోరమైన సంవత్సరం. డెయిర్ అల్ బలాహ్, ఖాన్ యూనిస్ మరియు రఫా దక్షిణ పట్టణాలపై ఇజ్రాయెల్ బాంబు దాడి, నేలపై ప్రత్యక్ష ఘర్షణలు, రాత్రిపూట రాకెట్ల కాల్పులు జరుపుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి మానవతావాదులు మంగళవారం గాజాలో యుద్ధంలో చిక్కుకున్న పౌరుల కోసం తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. గాజాలో అందరూ ఆకలితో ఉన్నారు. భోజనం మానేయడం ఆనవాయితీ ఐపోయింది. ప్రతి రోజు జీవనోపాధి కోసం తీరని అన్వేషణ చేస్తూనే ఉన్నారు. ప్రజలు తరచుగా పగలు మరియు రాత్రి భోజనం చేయడం లేదు. పిల్లలు ఆకలి తీర్చడం కోసం పెద్దలు పస్తులు ఉంటున్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి గాజాస్ట్రిప్‌లో కనీసం 21672 మంది పాలస్తీనియన్లు, వెస్ట్‌బ్యాంక్‌లో 79 మంది పిల్లలతో సహా 307 మంది పాలస్తీనియన్లు చంపబడ్డారు. యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ ప్రకారం, ఇప్పటికే రద్దీగా ఉన్న దక్షిణ నగరమైన రాఫాలో ఇప్పుడు దాదాపు మిలియన్ల మంది ప్రజలు భద్రత లేకుండా ఉన్నారు. చలి నుండి రక్షించుకోడానికి సరిపడా దుస్తులు లేక ఆరుబయటే వారి సామానులతో నిద్రిస్తున్నారు. గాజాలో సగం మంది ఆకలితో అలమటిస్తున్నారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలు చాలా ప్రమాదంలో ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం అక్టోబర్ నుండి నేటి వరకు 1,79,000 మంది శ్వాసకోశ వ్యాధులతోను, 1,36,400 మంది ఐదేళ్లలోపు గల పిల్లలు అతిసారంతోను, 55,400 మంది గజ్జి మొదలైన చర్మ వ్యాధులతోను, 4600 మంది పచ్చ కామెర్ల తోను బాధ పడుతున్నారు. గాజా ఆరోగ్య అధికారులు గాజాకు ఉత్తరాన కొన్ని ఆసుపత్రి సేవలను పునఃప్రారంభించ గలిగారు. వీటిలో అల్ అహ్లీ అరబ్ హాస్పిటల్, పేషెంట్స్ ఫ్రెండ్స్ ఛారిటీ హాస్పిటల్, అల్ హెలౌ ఇంటర్నేషనల్ హాస్పిటల్, అల్ అవదా హాస్పిటల్ మరియు అనేక ఇతర ప్రాథమిక సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. నివాస పరిసరాలు మరియు ఆరోగ్య సౌకర్యాల పరిసరాలపై నిరంతర బాంబు దాడి కారణంగా వైద్య బృందాల కదలిక మరియు పని చుట్టూ ఉన్న గొప్ప ప్రమాదాల మధ్య ఇది జరిగింది. అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌లో హమాస్ నేతృత్వంలోని ఉగ్రదాడులు దాదాపు 1,200 మందిని చంపి, మరో 240 మందిని బందీలుగా పట్టుకున్నప్పటి నుండి, గాజా స్ట్రిప్‌లో ఘర్షణలు మరియు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ గాలి, భూమి మరియు సముద్రం నుండి దాడులు చేశాయి. స్థానిక ఆరోగ్య అధికారుల ప్రకారం, ప్రధానంగా మహిళలు మరియు పిల్లలు 22,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. గాజాలో గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభమైనప్పటి నుండి 168 మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించారు మరియు 955 మంది గాయపడ్డారని ఐ డి ఎఫ్ గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ తన తాజా అత్యవసర నివేదికలో 7,000 మంది తప్పిపోవడమో లేదా శిథిలాల కింద సమాధి అవడమో జరిగిందని, అక్టోబర్ 7 నుండి 26 ఆసుపత్రులు 38 అంబులెన్స్‌లు దెబ్బతిన్నాయని, ఆరోగ్య సంరక్షణపై దాదాపు 300 దాడుల్లో 600 మంది చనిపోయారని పేర్కొంది. గాజాలో 1.93 మిలియన్ల మంది నిర్వాసితులయ్యారు. దాదాపు 52,000 మంది గర్భిణీ స్త్రీలు ప్రతిరోజూ 180 మంది శిశువులకు జన్మనిస్తున్నారు. 1,100 మంది రోగులకు కిడ్నీ డయాలసిస్ , 71,000 మందికి మధుమేహం మరియు 2,25,000 మందికి అధిక రక్తపోటు చికిత్స అవసరమని డబ్ల్యు హెచ్ ఒ తెలిపింది. యు యన్ మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ చెప్పినదాని బట్టి అక్టోబర్ 7 నుండి ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ అంతటా 79 మంది పిల్లలతో సహా దాదాపు 300 మంది పాలస్తీనియన్లు చంపబడ్డారు. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమీషనర్ కార్యాలయం నివేదిక ప్రకారం, అక్టోబర్ 7 నుండి నవంబర్ 20 వరకు మధ్య కాలంలో వైమానిక దాడులు మరియు శరణార్థి శిబిరాలకు పంపబడిన సాయుధ సిబ్బంది క్యారియర్లు మరియు బుల్డోజర్ల లో పెరుగుదల కనిపించింది. దీని కారణాన్న వెస్ట్ బ్యాంక్ విస్తారమైన నష్టాన్ని చవిచూసింది. గత సంవత్సరం, ఇజ్రాయెల్ అధికారులు 1,119 నిర్మాణాలను కూల్చివేశారు. పాలస్తీనియన్ల కోసం ఐక్యరాజ్య సమితి రిలీఫ్ ఏజెన్సీ ( యు యన్ ఆర్ డబ్ల్యు) మరియు యు యన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ నుండి తాజా హెచ్చరికలు ఆకలి ముప్పును ఎత్తి చూపుతున్నాయి. ఎన్‌క్లేవ్ యొక్క ఉత్తరం మరియు మధ్యలో తీవ్రమైన బాంబు దాడుల వలన వేలాది మంది ప్రజలు పారిపోయారు. ఐక్యరాజ్య సమితి సమావేశాలకు మాత్రమే పరిమితం అవుతున్నట్లు కనిపిస్తుంది. అంతర్జాతీయ సమాజం మౌనం వీడాలి. ఇజ్రాయిల్ పై అన్ని దేశాలు ఒత్తిడి తీసుకురావాలి. శాంతి వాతావరణం కేవలం చర్చలు ద్వారా మాత్రమే వీలవుతుందని గ్రహించాలి. ఈ చర్చలకు విఘాతం కల్పిస్తున్న దేశాలను ఒంటరి చేయాలి. పాలస్తీనా పౌరులను కాపాడేదెవరు..?అమెరికా పెత్తనాన్ని ప్రశ్నించే దేశమే లేదా..?

# ప్రకృతి శోభను ఇనుమడింపజేసే పక్షులు

పక్షులు హరిత వనాల అందాలను ఇనుమడింపజేసే జీవులు. భూగోళానికి వరాలుగా బహుకరించబడిన పక్షి జాతులు ఆకాశాన ఎగురుతూ, అందాల వెలుగులు చిమ్ముతూ, చిలుకపలుకులతో సరాగాలు చేస్తూ చూపరులకు ఆనంద విందులు వడ్డిస్తాయి. పక్షులను చూసిన వేళ మనసు మురిసిపోతూ మానవాళికి మానసిక ప్రశాంతతను బహుకరిస్తాయి. గాల్లో ఎగిరినా, చెట్టుపై వాలినా, సు-స్వర కిలకిలారావాలు చేసినా, సప్తవర్ణ సౌందర్యాల ఈకలను ప్రదర్శించినా చూపరులకు మహాద్భుత మానసిక ఆరోగ్య అనుభవాలను అందిస్తాయి. పర్యావరణ సమతుల్యత సాధనలో పక్షుల పాత్ర మరువలేనిది. అందమైన పక్షి జాతిని కాపాడుకోవడం, వాటి ప్రాధాన్యాన్ని అవగాహన కల్పించడం, అంతరించే పక్షి జాతులను కాపాడకపోవడం లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 05 జనవరిన 'జాతీయపక్షులదినోత్సవం' నిర్వహించుకునే ఆనవాయితీ ఉన్నది.

పక్షులు ప్రకృతి దేవత ప్రసాదించిన జీవరాశులు. పక్షుల రంగురంగుల ఈకలు, సాదు పక్షులు, మాంసం కోసం పక్షి జాతులు, ప్రకృతికి అందాలు అద్దడం, పక్షులు గింజలను తిని రెట్ట వేయడం ద్వారా మొక్కలు మొలవడం, పుష్పపుప్పొడి ఫలదీకరణానికి తోడ్పడడం,పక్షి రెట్టతో నేల నాణ్యతను పెంచడం, పంట తెగుళ్లను కట్టడి చేయడం, ప్రమాదకర క్రిమికీటకాలను తినడం, పర్యావరణ జీవవ్యవస్థకు దోహదపడడం, చిత్తడి నేలలను కాపాడడం, మానవాళికి ఆహ్లాదాన్ని అందించడం, పర్యావరణ పరిరక్షణకు దోహదకారులుగా పక్షులు మానవాళికి ఉపయోగపడుతున్నాయి. అమెరికన్ పక్షి ప్రేమికుల సంఘం 'ఏవియన్ వెల్ఫేర్ కోహలిషన్' చొరవతో 2002 నుంచి 05 జనవరిన "జాతీయ పక్షుల దినోత్సవం (నేషనల్ బర్డ్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10,000 జాతుల పక్షులు భూగోళాన్ని సుసంపన్న చేస్తున్నాయి.


ఈ శతాబ్దంలో దాదాపు 1200 పక్షి జాతులు అంతరించే దశలో ఉన్నాయని అంచనా వేస్తున్నారు. పక్షుల అక్రమ వేట, రవాణా, మాంసం కోసం వన పక్షులను అక్రమంగా చంపేయడం లాంటి అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి జాతీయ పక్షుల దినం వేదికలను వినియోగిస్తున్నారు. అడవుల నరికివేత, పక్షి గుడ్లను దొంగిలించడం, అక్రమ రవాణా, హరిత సంపదలో తరుగుదల, ఆహార/ నీటి కొరత లాంటి పలు సమస్యలు పక్షుల మనుగడను ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. మకావ్స్, ఈగిల్స్, బాడ్జర్స్, ఆస్ట్రిచ్, మాట్లాడే రామ చిలుకలు లాంటి అరుదైన అందాల సప్తవర్ణ పక్షులకు మార్కెట్‌లో అధిక గిరాకీ ఉండడంతో అక్రమార్కులు పక్షులను అక్రమ రవాణా చేయడానికి తెర వెనుక చీకటి వ్యాపారానికి ద్వారాలు తెరుస్తున్నారు. పక్షిజాతుల ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ మానవాళి ప్రతి ఏట మే నెల రెండవ శనివారం రోజున 'అంతర్జాతీయ వలస పక్షుల దినం' పాటించుట జరుగుతోంది. ప్రతికూల వాతావరణ మార్పులు పక్షుల ఉనికిని ప్రమాదంలోకి నెడుతున్నాయి. పక్షుల ఆవాసాలను విధ్వంసం చేయడం, అడవుల నరికివేతతో వేడి గాలులు పెరగడం, పక్షుల వ్యాధులు ప్రభలడం లాంటి అవాంఛనీయ అంశాలతో పక్షిజాతి మనుగడ ప్రభావితం అవుతున్నది.

పక్షిజాతులను కాపాడుకోవడానికి హరిత ప్రకృతి శోభలను పెంచడం, వన్య పక్షిజాతుల ఆవాసాలైన అడవులను పరిరక్షించుకోవడం, పక్షుల పుస్తకాలను ముద్రించడం, పక్షుల పార్కులను ఏర్పాటు చేయడం, కొన్ని రకాల పక్షులను పెంచుకోవడం, ఇంటి ఆవరణలో పక్షులకు తిండి గింజలు/పండ్లు ఏర్పాటు చేయడం, పక్షులు నీరు తాగడానికి ప్రత్యేక తొట్టీలు ఏర్పాటు చేయడం, పక్షి వేటగాళ్లను కట్టడి చేయడం, అరుదైన పక్షి మాంసానికి దూరంగా ఉండడం, పక్షి గుళ్లను రక్షించడం లాంటి కనీస చర్యలు పక్షిజాతుల పరిరక్షణకు దోహదపడతాయి. పిల్లలకు పక్షుల పుస్తకాలు/వాటి పేర్లు పరిచయం చేయడం, పక్షి ప్రేమికుల సంఘంలో సభ్యత్వం తీసుకోవడం, పక్షుల అభయారణ్యాలు కాపాడుకోవడం, పక్షుల పెంపక కేంద్రాలకు నిధులు దానం చేయడం, పక్షులు ఇష్టపడే వృక్షాలను పెంచడం, పక్షి గూళ్లను కాపాడడం లాంటి పలు చర్యలు పక్షిజాతి ఆరోగ్య మనుగడకు దోహదపడతాయి.

# రానున్నది ఓట్ల పండుగ - రాజు ఎవరో, బంటు ఎవరో!

■ ఒక వైపు వైస్సార్సీపీ పార్టీ గెలుపు ధీమా ■ ఆశల, ఊహల పల్లకిలో సేదతీరుతున్న టీడీపీ ■ తమ జట్టు పవర్‌లోకి వస్తుందంటున్న పవన్ ■ ఏ ఊర్లో చూసినా ఎన్నికలపైనే చర్చోపచర్చలు ■ మరోవైపు గెలుపు ఓటములపై పందెం రాయుళ్లు రెడీ

- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660



మరో మూడు నెలల్లో రానున్నది ఓట్ల పండుగ, ఈ పండుగకు దిశ, నిర్దేశం చేసేది మాత్రం ముమ్మాటికీ ఓటరు దేవుళ్ళే. ఎందుకంటే వారు ఏ పార్టీ వారి వైపు ఓట్ల వర్షం, సునామి సృష్టిస్తారో అంతిమంగా వారే విజేతలు. అయితే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రదానంగా వైస్సార్సీపీ పార్టీ, టీడీపీ మధ్యనే ప్రదాన పోరు జరుగబోతున్న విషయం మనందరికి బాగా విదితమే. ఒక వైపు వైస్సార్సీపీ పార్టీ ఒంటరిగా ఎలక్షన్ల రణరంగం లోకి దిగుతుండగా, మరో వైపు టీడీపీ పార్టీ మాత్రం జనసేన తో పొత్తు పెట్టుకొని మరీ ఓటరు దేవుళ్ళ పాల్గొనే ఈ యుద్ధ క్షేత్రం లోకి అడుగిడబోతున్నది. మరీ ఈ రెండు పార్టీ ల మధ్య జరిగే మహా సంగ్రామం లో రాజు ఎవరో బంటు ఎవరో నిర్ణయించేది మాత్రం ఖచ్చితంగా మన ఓటరు మహాశయులే. అయితే అతి త్వరలో రాబోయే ఈ 2024 అసెంబ్లీ ఎలక్షన్స్ లో మాత్రం ఇరు పార్టీ ల వారు గెలుపు మాది అంటే మాది అని డంకా బజాయించి చెబుతున్నారు.అందులో భాగంగా ప్రస్తుత మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం వైస్. జగన్మోహన్ రెడ్డి సారథ్యం లోని వైస్సార్సీపీ పార్టీ వారు తాము ఎలక్షన్ల ముందు ఇచ్చిన అన్ని హామీలను తుచ తప్పకుండా అమలు చేశాము కాబట్టి నూటికి 90 భాగాలు తమకే ఆశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్దతు, అన్ని కులాల, మతాల, వర్గాల వారి తోడ్పాటు తమకే వుంది అని వైస్సార్సీపీ పార్టీ వారు ఎనలేని ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు టీడీపీ పార్టీ వారు సైతం అధికార పార్టీ వారిపై వున్న కొద్దో, గొప్పో వ్యతిరేకత, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ టిఆర్ఎస్ చావు దెబ్బ తిన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రంలో లాగే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రజలు మార్పు కోరుతున్నారు కాబట్టి మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వం లోని టీడీపీ పార్టీ అధికారం లోకి రావడం తథ్యం అని ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆశల, ఊహల పల్లకిలో సేద తీరుతున్నారు, పవలిస్తున్నారు. అదేవిధంగా ' అలు లేదు చులు లేదు అల్లుడేమో సోమలింగం ' అన్న తరహాలో గత అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఎంతమాత్రం ప్రభావం చూపకపోయినా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నేతృ త్వం లోని జన సేన పార్టీ సైతం ఈసారి టీడీపీ పార్టీ తో పొత్తు పెట్టుకొని ఏదో సాధించి తీరతాం అనే పగటి కలలు కంటూవున్నారు. అయితే ప్రజానాడిని పసిగట్టడం అంత తెలికైనా విషయం కాదని ఇరు పార్టీల వారికి దాదాపు తెలిసిన జగమెరిగిన సత్యం కూడా. అయితే అన్నింటికి మించి ఇరు పార్టీల వారు అతిత్వరలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఓటరు దేవుళ్ళ శరణు వేడాలంటే మాత్రం డబ్బును, పైసలను మంచి నీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టి తీరాల్సిందే. అయితే ఇక్కడ అందరూ ఓటర్లు పైసలు తీసుకోని ఓట్లు వేస్తారు అని కాదు. గత 20 సంవత్సరాలుగా మనం చూస్తేనే వున్నాం, ఏ పార్టీ వారైనా ఎలక్షన్స్ లో పెట్టే ఖర్చు మాత్రం వందల కోట్ల మీదే ఉంటుంది అనే మాట జగమెరిగిన సత్యం అంటే ఈ ఎలక్షన్ల యుద్ధ క్షేత్రంలో అంతో ఇంతో ప్రభావం చూపించేది ఖచ్చితంగా ' నోటు ' అనే ఆయుధమే అనడంలో ఎలాంటి సందేహనికి తావు లేదు.

ఏదిఏమైన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ల పండుగ త్వరలో వస్తున్న నేపథ్యంలో యావత్తు రాష్ట్ర ప్రజలకు మాత్రం ఒక గొప్ప సందడే, కొలహాలమే. ఎందుకంటే ఏ ఊర్లో చూసిన ముఖ్యంగా గ్రామాలలో అయితే అయా రచ్చబండల దగ్గర ఎలక్షన్ల గురించి, ఇరు పార్టీల బలబలాలు, విజయావకాశాల గురించి బత్కానిలు కొట్టడం, కాయ్ రాజా కాయ్ అంటూ పందెలకు సై అనడం ఇలా ఒక్కొక్కరు ఒక తరహాలో కేవలం ఎలక్షన్ల ఫలితాల గురించే ( పిచ్చపాటిగా) మాట - మంతి కలుపుతూ ఒక హంగామా సృష్టిస్తూ వుంటారు. అయితే చూసే వారికి మాత్రం ఈ తంతు కార్యక్రమం భలే తమాషాను,మజాను,ఎనలేని వినోదం ఇస్తూ ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా ఈ మధ్యకాలంలో ఓటరు మహాశయులు బాగా పరిణతి చెంది, వివేకం కలిగిన వారై ఉండటంతో ఏ పార్టీ వారు కూడా ఓటరు దేవుళ్లను ఎలాంటి పరిస్థితుల్లో తక్కువ అంచనా వేయడానికి సంసిద్ధంగా లేరు. అయితే ఇరు పార్టీల వారు మాత్రం ఓటరు దేవుళ్లను ఆకర్షించడానికి ఎన్ని టక్కు టమార విద్యలు ఉపయోగిస్తారో లెక్కే లేదు. అదేమాదిరి ఈ ఎలక్షన్ల యుద్ధభూమిలో చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది కాబట్టి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు మాత్రం తమ సర్వశక్తులు ఒడ్డి తమ తమ పార్టీ లను విజయతీరాలకు చేర్చేందుకు మనసా,వాచ, కర్మణ ఒక గొప్ప భగీరథ ప్రయత్నం చేయడం మాత్రం తథ్యం, ఇందులో ఎలాంటి సందేహానికి తావు లేదు.ఓటరు దేవుళ్ళు మీకు శతకోటి వందనాలు,ఇరు పార్టీల భవిష్యత్ అంతా మీ చేతుల్లోనే!మీరు ఏ పార్టీ వారిని నిలువునా ముంచుతారో, ఏ పార్టీ వారిని ఒడ్డుకు చేర్చుతారో అంతా సస్పెన్స్, ఎవరు ఎన్ని చెప్పిన ఓటరు దేవుళ్ళ తీర్పు మాత్రం ఎవ్వరికి ఊహకు కూడా అందని, కలలో,ఇలలో కూడా రాని విషయం అనే మాట పచ్చి యదార్థం!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# ఉద్యమకారుల గుర్తింపు - గౌరవం ఎలా?

■ బుద్ధి జీవుల భుజస్కంధాలపై కఠోర బాధ్యత ■ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం, స్వీయ గౌరవాల పోరాటం చరిత్ర లిఖితం ■ రెండు పాయలుగా గుర్తించబడ్డ ఉద్యమ ధరిత్రి ■ సాయుధ రైతాంగ పోరు-విముక్తి కోసం పోరాటం ■ కొత్త సర్కారు నూతన సంవత్సరం ■ ప్రజా హక్కులకు భంగం కలవద్దు ■ మాట తప్పితే నగుబాటు తప్పదు

సిహెచ్. రమణ చారి
998986 3039

తెలంగాణ ఉద్యమాన్ని రెండు పాయలుగా గుర్తించాలి. ఒకటి స్వాతంత్ర్యం కోసం, నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటం, రెండు ప్రజల అంగీకారం తెలుసుకోకుండా, కుట్రపూరితంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం. ఒకటి విముక్తి పోరాటం అయితే, రెండవది వేర్పాటు కోసం జరిగిన పెనుగులాట. ఈ రెండు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం, స్వీయ గౌరవం కోసం జరిగిన పోరాటాలే/ ఉద్యమాలే.ఈ రెండూ ఒకే ప్రాంతంలో జరిగాయనే ప్రాధాన్యతా అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడం ఎంతైనా అవసరం. ఆరు దశాబ్దాలు, సుదీర్ఘ కాలంపాటు వివిధ రూపాలలో తెలంగాణ లో సాగిన ఉద్యమం దేశ చరిత్రలోనే అత్యంత కీలకమైనది. దేశాన్ని బ్రిటీషు వారు పాలించినా తెలంగాణను మాత్రం వారి తాబేదారు నిజాం పాలించాడు. పేరుకు నిజాం పాలనగా కనిపించినా, పెత్తనం అంతా భూస్వాములు, జమిందార్ ,దేశ్ ముఖ్ లదే. వీరి అణచివేత, వెట్టిచాకిరి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం ప్రారంభమైంది. కూలీ రేట్ల పెంపు కోసం ప్రారంభమైన ఈ పోరాటం, సంఘం పెట్టుకునే హక్కు, సభలు పెట్టుకునే హక్కుల సాధన కోసంగా మారింది. భూమి హక్కును బందగీ కోర్టు ద్వారా సాధించగా భూస్వామి గుండాలు అతనిని హత్య చేశారు. కమ్యూనిస్ట్ పార్టీ సభలకు తరలి వెళుతున్న ప్రజలపై దేశ్ ముఖ్ జరిపిన కాల్పుల్లో దొడ్డి కొమురయ్య ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన తర్వాత దున్నేవానికే భూమి డిమాండ్, కమ్యూనిస్టు పార్టీ ముందుకు వచ్చింది . సాయుధ రైతాంగ పోరాట ద్వారా వెట్టిచాకిరి విముక్తి జరిగి లక్షలాది ఎకరాల భూమిని ప్రజలు స్వాధీనం చేసుకున్నారు.నిజాం రజాకార్ల సైన్యంతో జరిగిన పోరాటంలో వందలాది పోరాట యోధులు ప్రాణాలు కోల్పోయారు. దొరలు పల్లెలు విడిచి పట్నంబాట పట్టారు. దేశ స్వాతంత్రం ప్రకటించడంతో సంస్థానాల స్వాధీనం పేరుతో పోలీసు చర్యగా ప్రకటించి పటేల్ సైన్యం హైదరాబాదును హస్తగతం చేసుకున్నది. ఊళ్ళు విడిచి వెళ్ళిన దొరలు, ఖద్దరు బట్టలు, గాంధీ టోపీలతో గ్రామాల్లో కి ప్రవేశం చేశారు. సైన్యం సహకారంతో తిరిగి భూమిని స్వాధీనం చేసుకున్నారు . ప్రజలకు అండగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీ దళాలను, కార్యకర్తలను సుమారు నాలుగు వేలమందిని హతమార్చారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అయితేనేమి, నిజాం స్టేట్ ను భారత దేశంలో కలపాలని అయితేనేమి పాల్గొన్న యోధులను భారత ప్రభుత్వం గుర్తించి గౌరవించింది.

హైదరాబాద్ రాష్ట్రంలో 1952 ఎన్నికలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పాలన 1963 వరకు సాగింది. ఇదే సమయంలో అంటే 1953 లో మద్రాసు రాష్ట్రం నుండి విడిపోయి కోస్తా - రాయల సీమ ఒక్కటిగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. పరిపాలనా భవనాలు, అరకొర వసతులతో పాలన సాగిస్తున్న ఆంధ్ర రాష్ట్ర పాలకుల, పెట్టుబడిదారుల కన్ను సుసంపన్నమైన హైదరాబాద్ రాష్ట్రంపై పడింది. ఢిల్లీ పాలకులను అదుపులో పెట్టుకొని భాషా సంయుక్త రాష్ట్రాల పేరిట ఉమ్మడి రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు తతంగం జరిగింది. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ నుండి బెజవాడ గోపాలరెడ్డి,నీలం సంజీవరెడ్డి,గొంతు లచ్చన్న, అల్లూరి సత్యనారాయణరాజు హైదరాబాద్ రాష్ట్రం నుండి బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకట రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, జె.వి.నర్సింగరావులతో (కేవలం ఎనిమిది మంది) పెద్దమనుషుల ఒప్పందం పేరిట రెండు రాష్ట్రాలు ఆంధ్ర - హైదరాబాద్ రాష్ట్రాలను కలిపి ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయం తో ఎలాంటి సంబంధం లేకుండా సంబంధం లేకుండా జరిగిన కుట్ర ఇది. నాటి నుండి హైదరాబాద్ రాష్ట్ర(తెలంగాణ)ప్రజలకు కష్టాలు ప్రారంభమయ్యాయి.రాజకీయ అధికారం మొదలు పరిపాలనా విభాగాలన్నింటిలో నిర్ణయాత్మక శక్తిగా మారి దోపిడీ సాగించారు. పెద్ద మనుషుల ఒప్పందంలోని నియమాలన్నింటినీ తుంగలో తొక్కి, వనరులన్నింటినీ దోచుకుంటూ అన్నిరంగాల్లో తెలంగాణ ప్రాంతం వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించే దుస్థితి ఏర్పడింది. విద్య, ఉద్యోగం మొదలు స్థానికతతో సహా అన్నింటిలో వెనుకబాటుకు గురిచేశారు.యాస-భాషలను,ఆచార వ్యవహారాలను వెక్కిరింపు కు గురిచేశారు. ఖమ్మం జిల్లా పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్ లో మెజారిటీ ఉద్యోగులు, అధికారులు ఆంధ్ర ప్రాంతం వారిని నియమించడంతో తెలంగాణ రక్షణ పేరిట దినసరి వేతన కార్మికుడు క్రిష్ణ దీక్ష ప్రారంభించాడు. దాని ప్రభావంతో మద్దతుగా ఖమ్మంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు రవీంద్రనాథ్ దీక్ష ప్రారంభించారు. దీనితో యావత్ విద్యార్థి లోకం కదం తొక్కింది. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ లకు పాకింది.విద్యార్థుల ఉద్యమానికి అధ్యాపకులు, ఉపాధ్యాయులు, మేధావులు, కార్మికులు, రాజకీయ పార్టీలు ఇలా ఒక్కరేమిటి తెలంగాణ యావత్ ప్రజానీకం అండగా నిలిచింది. కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం క్రూరమైన దాడి చేసింది. పోలీసుల కాల్పుల్లో నాలుగు వందలమంది చనిపోగా వేలాది మంది గాయపడ్డారు. తదుపరి ఎన్నికలలో తెలంగాణ ప్రజాసమితి విజయం దుందుభి మోగించింది. కానీ, కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కొన్ని ఒప్పందాలు చేసుకొని ( అనేక పథకాల పేరిట మోసం చేశారు) తెలంగాణ ప్రజాసమితిని విలీనం చేసి తెలంగాణా ఉద్యమాన్ని నీరు గార్చింది. అలా తాత్కాలికంగా నివురుగప్పిన నిప్పులా ఉన్న




తెలంగాణ, కాలగమనంలో అనేక రూపాలలో మండుతూనే వచ్చింది. స్టడీ సర్కిళ్ళు ఏర్పడ్డాయి. అడపాదడపా నిరసనలు కొనసాగాయి.

1996 నాటికి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష బలంగా ప్రజల్లోకి వెళ్ళింది. భువనగిరి లో ప్రారంభమైన కదలిక సూర్యాపేటలో మారోజు వీరన్న నాయకత్వంలో తెలంగాణ మహాసభ గా , జి.ఎన్. సాయిబాబు నేతృత్వంలో వరంగల్లు లో వరంగల్ డిక్లరేషన్ గా తదుపరి హైదరాబాద్ లో ఆకుల భూమయ్య నాయకుడు గా తెలంగాణ జనసభ ఏర్పడ్డాయి. తెలంగాణ జనసభ కు అనుబంధంగా తెలంగాణ కళాసమితి , తెలంగాణ స్టూడెంట్స్ ఫ్రంట్, రైతు సేవాసమితి ఏర్పడ్డాయి. తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ మళ్ళీ ఊపందుకుంది. సీమాంధ్ర ప్రభుత్వం కన్నెర్ర చేసింది. మారోజు వీరన్న ను బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపింది. గద్దర్ పైన తూటాలు కురిపించింది. అచ్చంపేట తాలుకా ఈర్లపెంటలో జరిగిన ఎన్కౌంటర్లో నల్లగొండ జిల్లా జనసభ కన్వీనర్ రమణాచారి మరణించినట్టు తప్పుడు ప్రచారం చేసింది. అంటే హత్య కు పథకం వేసింది. తెలంగాణ కళాసమితి రాష్ట్ర కో- కన్వీనర్ బెల్లి లలితను కిడ్నాప్ చేసింది.

(మిగతా రేపటి సంచికలో )

## సిఐఐ జాతీయ అవార్డు గెలుచుకున్న హీరో మోటోకార్ప్



గురుగ్రామ్.. హర్యానాలోని గురుగ్రామ్లో ఉన్న హీరో మోటోకార్ప్ అత్యాధునిక తయారీ కేంద్రం, నీటి నిర్వహణలో అత్యుత్తమ సిఐఐ జాతీయ అవార్డును పొందింది నీటి నిర్వహణలో కంపెనీ యొక్క ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతకు ఇది గుర్తింపు మరియు దాని గురుగ్రామ్ సౌకర్యం వద్ద నీటి నిర్వహణ కార్యక్రమాల సానుకూల ఫలితం. ప్రపంచంలోనే అతిపెద్ద మోటార్సైకిళ్లు మరియు స్కూటర్ల తయారీదారు – ప్రస్తుతం ప్రతి సంవత్సరం దాదాపు 3.8 మిలియన్ కిలోలీటర్ల నీటిని ఆదా చేస్తోంది. కంపెనీ నీటి వినియోగం మరియు వ్యర్థాను తగ్గించడమే కాకుండా 'నీటి నిర్వహణ' దిశగా వేగంగా కదులుతోంది; ఇది దాని ప్రాంగణానికి మించి ఉన్న కమ్యూనిటీలకు నీటి ప్రాప్యతను కూడా సృష్టిస్తోంది. హీరో మోటోకార్ప్, సుస్థిరత అనేది ఒక జీవన విధానం, మరియు భవిష్యత్ తరాలు నీటి భద్రతతో ఉండేలా కంపెనీ చేస్తున్న ప్రతిదానికీ ఈ అవార్డు గుర్తింపు.




### బయోసిమిలర్‌ను
# విడుదల చేసిన గ్లెన్మార్క్

హైదరాబాద్ : పరిశోధన–ఆధారిత , గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ, గ్లెన్మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (గ్లెన్మార్క్), భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రసిద్ధ యాంటీ–డయాబెటిక్ డ్రగ్ లిరాగ్లుటైడ్ యొక్క బయోసిమిలర్ను విడుదల చేసింది. డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నుండి ఆమోదం పొందిన తర్వాత ఈ ఔషధం లిరాఫిట్ బ్రాండ్ పేరుతో విక్రయించబడుతోంది. 1.2 ఎంజి (రోజుకు) ప్రామాణిక డోస్కి దాదాపు రూ 100 ధర నిర్ణయించబడుతుంది, ఇది చికిత్స ఖర్చును సుమారు 70% తగ్గిస్తుంది మరియు ప్రిస్క్రిప్షన్ కింద మాత్రమే ఇది అందుబాటులో ఉంటుంది. గ్లూకాగాన్ లాంటి పెప్టైడ్ 1 రిసెప్టర్ అగోనిస్ట్ ఔషధాల తరగతికి చెందినది లిరాగ్లుటైడ్, ఇది గ్లూకోజ్–ఆధారిత ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది మరియు తగిన గ్లూకాగాన్ సెక్రెటిన్‌ను తగ్గిస్తుంది. యునైటెడ్ స్టేట్స్ మరియు యూరోపియన్ యూనియన్లోని వయోజన రోగులలో టైప్ 2 డయాబెటిస్ నిర్వహణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఆమోదించబడింది. గ్లెన్మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, ఇండియా ఫార్ములేషన్స్ ప్రెసిడెంట్ మరియు బిజినెస్ హెడ్ అలోక్ మాలిక్ మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా లిరాఫిట్ అనే విప్లవాత్మక మరియు లిరాగ్లుటైడ్ ఔషధం యొక్క సరసమైన బయోసిమిలర్ను పరిచయం చేయడం పట్ల గ్లెన్మార్క్ గర్వంగా ఉంది. అథెరోస్క్లెరోటిక్ కార్డియోవాస్కులర్ డిసీజెస్మ మరియు స్థూలకాయంతో పాటు వయోజన టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ రోగులలో గ్లైసెమిక్ నియంత్రణను మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుందని క్లినికల్ ట్రయల్స్ చూపించాయి.

లిరాగ్లుటైడ్ క్లినికల్ ట్రయల్స్ లో రోగులలో గుండె మరియు మూత్రపిండాల భద్రత ఫలితాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని నిరూపించబడింది. టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ ఉన్న రోగులకు ఇది సమర్థవంతమైన చికిత్స ఎంపిక. ఈ ఆవిష్కరణ తో, మేము ఇప్పుడు డయాబెటిస్ థెరపీ రంగంలో మరో ముఖ్యమైన పురోగతిని తీసుకొని ఇంజెక్ట్ చేయగల యాంటీ–డయాబెటిక్ మార్కెట్లోకి ప్రవేశించాము అని వ్యాఖ్యానించారు.

### బహుళ–దశల ఇంటిగ్రేటెడ్ ప్రచారానికి
# రష్యా టుడే శ్రీకారం

న్యూఢిల్లీ, : భారత దేశంపై భౌగోళిక రాజకీయ అంచనా లు మరియు ప్రధాన స్రవంతి మీడియా యొక్క కథనాలను సవాలు చేస్తూ, రష్యా టుడే ఇండియా తన మొట్టమొదటి బహుళ–దశల ఇంటిగ్రేటెడ్ ఇండియా–వైడ్ అడ్వర్టైజింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆన్లైన్ మరియు ప్రింట్ ప్రచారంలో బిల్బోర్డ్ ప్రక టనలు, బెస్పోక్ బస్ మరియు టాక్సీ ర్యాప్లు, వార్తాపత్రికలలో ప్రింట్ ప్రకట నలు, విమానాశ్రయ టేకోవర్లు మరియు దేశవ్యాప్తంగా అనేక ఇతర ఫార్మాట్లు ఉంటాయి. రెండు–దశల ప్రచారం యొక్క మొదటి దశ ప్రారంభంలో ఆలో చింపజేసే బహిరంగ ప్రశ్నలను వేస్తుంది: 'పాశ్చాత్య దేశాలు ఇప్పటికీ భారత దేశాన్ని మూడవ ప్రపంచ దేశంగా ఎందుకు చూస్తున్నాయి?', 'యూరప్ యొక్క సమస్యలు భారతదేశ సమస్యలుగా ఉండాలా?' మరియు 'ఎందుకు గెలిచాయి' బ్రిటన్ కోహ్–ఐ–నూర్ వజ్రాన్ని తిరిగి ఇస్తుందా?'. ఈ ప్రశ్నలు విస్తృతమైన భౌగోళిక రాజకీయ జాతీయ చర్చల మూలాన్ని లక్ష్యంగా చేసుకున్నాయి. రష్యా టుడే డిప్యూటీ ఎడిటర్–ఇన్–చీఫ్ అన్నా బెల్కినా మాట్లాడుతూ భారతదేశం మరియు గ్లోబల్ సౌత్పై పాశ్చాత్య సంస్థల యొక్క పాతుకుపోయిన మరియు విస్తృతమైన ఊహలను పరిష్కరించడానికి రష్యాటుడే ఇండియా ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంది. అన్నారు. భారతదేశంలో మా మొదటి దేశవ్యాప్త ప్రచారం మేము ఇక్కడే ఉన్నామని చూపిస్తుంది మరియు ప్రధాన స్రవంతి కథన ఆధిపత్యాన్ని ప్రశ్నించడానికి మేము భయపడమన్నారు.

### 2023లో హైదరాబాద్ నివాస ధరలు
## 11% పెరిగాయి - నైట్ ఫ్రాంక్ ఇండియా

హైదరాబాద్ : , ఇండియా రియల్ ఎస్టేట్ – రెసిడెన్షియల్ మరియు ఆఫీస్ మార్కెట్ రిపోర్ట్, గృహ కొనుగోలుదారులు జీవనశైలి అప్గ్రేడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు సౌకర్యాలు అధికంగా ఉండే కమ్యూనిటీలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల వార్షిక అమ్మకాలు సంవత్సరానికి 6% పెరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా యొక్క తాజా నివేదిక పేర్కొంది. . ఇది 2023లో 32, 880 యూనిట్ల చరిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకుంది. కొత్త రికార్డును నెలకొల్పుతూ, నగరంలో రెసిడెన్షియల్ లాంచ్లు 2023లో 7% పెరిగి 46,985 యూనిట్లకు చేరుకున్నాయి. నివాస యూనిట్ల యొక్క బలమైన డిమాండ్–సరఫరా మరియు ప్రాధాన్యత అధిక విలువ కలిగిన గృహాలు నగరం యొక్క సగటు నివాస ధరలో 11% ఘాతాంక వృద్ధికి దారితీశాయి. 2021 నుండి, హైదరాబాద్ రెసిడెన్షియల్ అమ్మకాలలో స్పష్టమైన ధోరణి ఉంది, గృహ కొనుగోలుదారులు తమ నివాస స్థలాలకు అప్గ్రేడ్లను స్థిరంగా కొనసాగిస్తున్నారు. 2023లో, వార్షిక అమ్మకాలు సంవత్సరానికి 6% పెరిగాయి, దాదాపు సగం లావాదేవీలు రూ 10 మిలియన్లు మరియు అంతకంటే ఎక్కువ ప్రీమియం టిక్కెట్ విభాగంలో జరిగిన 32,880 యూనిట్ల ఆల్–టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. మారుతున్న ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తూ, డెవలపర్లు 2023లో మొత్తం 46,985 యూనిట్లను ప్రారంభించారు. ముఖ్యంగా, వీటిలో 43% లాంచ్లు రూ 10 మిలియన్ల కంటే ఎక్కువ విలువైన గృహాల కోసం జరిగాయి.

### నష్టాల్లో మార్కెట్ సూచీలు..
# లాభాల్లో అదానీ షేర్లు

**సెన్సెక్స్ 536 పాయింట్లు, నిఫ్టీ 148 పాయింట్లు చొప్పున నష్టం**

అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు వరుసగా రెండోరోజూ నష్టపోయాయి. సెన్సెక్స్ 536 పాయింట్లు, నిఫ్టీ 148 పాయింట్లు చొప్పున కుంగాయి. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అదానీ గ్రూప్ షేర్లు రాణించాయి. ఉదయం 71,832.62 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాలతో సెన్సెక్స్ ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 71,303.97– 71,862.00 మధ్య చలించింది. చివరికి 535.88 పాయింట్ల నష్టంతో 71,356.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 148.45 పాయింట్ల నష్టంతో 21,517.35 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్లో జేఎస్డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, ఐటీసీ, భారతీ ఎయిర్టెల్, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్ షేర్లు స్వల్పంగా రాణించాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 83.28గా ఉంది. బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 75.42 డాలర్ల వద్ద ట్రేడవు తోంది. ఔన్సు బంగారం ధర 2063 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




**అదానీ షేర్ల ర్యాలీ**

అదానీ –హిండెన్బర్గ్ వివాదంలో అదానీ గ్రూపునకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆ గ్రూపుపై సెబీ చేస్తున్న దర్యాప్తులో జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ నేపథ్యంలో గ్రూప్లోని నమోదిత కంపె నీల షేర్లు రాణించాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు 11 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 10 శాతం మేర రాణించడం గమనార్హం. వీటితో పాటు అదానీ ఎంటర్ప్రైజెస్ (2.45%), అదానీ గ్రీన్ ఎనర్జీ (6.08%), అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ (1.53%), అదానీ పవర్ (4.99%), అదానీ విల్మర్ (4.02 %), అంబుజా సిమెంట్ (0.76%) షేర్లు లాభపడ్డాయి.

**బజాజ్ ఆటో షేర్ల బైబ్యాక్**

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో షేర్ల బైబ్యాక్ చేపట్టే యోచనలో ఉంది. జనవరి 8న జరిగే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు బజాజ్ ఆటో తన రెగ్యులేటరీ ఫైలింగ్లో తెలిపింది. బైబ్యాక్ ప్రతిపాదన నేపథ్యంలో కంపెనీ షేర్లు ఒకే రోజు రూ.302 చొప్పున (4.55 శాతం) లాభంతో రూ.6,968 వద్ద స్థిరపడ్డాయి.

### ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్ వ్యాపారంలో
# క్రియేటివ్ గ్రాఫిక్స్ సొల్యూషన్స్

హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ ఆర్గనైజ్డ్ మరియు ఇంటిగ్రేటెడ్ ప్యాకేజింగ్ ఎకోసిస్టమ్ ప్లేయ ర్ అయిన క్రియే టివ్ గ్రాఫిక్స్ సొల్యూషన్స్ (ది కంపెనీ) మార్చి 2026 నాటికి ఔషధ ప్యాకేజింగ్ వ్యాపారం ద్వారా తన ఆదాయాన్ని రెట్టింపు చేయా లని లక్ష్యంగా పెట్టుకుంది. మరియు ఫార్మా పరిశ్రమలో మెరుగైన బ్రాండింగ్ టెక్నాలజీల అమలు. ఫార్మాస్యూటికల్ పరిశ్రమ కోసం అధిక–నాణ్యత మరియు వినూత్న ప్యాకేజింగ్ పరిష్కారాలను అందించడానికి అంకితమైన దాని పూర్తి– యాజమాన్య అనుబంధ సంస్థ, వాప్రైన్ ఇండియా, స్కైమ్యాప్ ఫార్మాస్యూటికల్స్, థియోన్ ఫార్మా స్యూ టికల్స్, తిరుపతి లైఫ్సైన్సెస్, యునైటెడ్ బయోటెక్ మరియు అకుమ్స్ ఇండియాతో సహా ఈ రంగంలో ప్రసిద్ధ క్లయింట్లతో సంతకం చేసింది. క్రియేటివ్ గ్రాఫిక్స్ సొల్యూ షన్స్ ఇండియా లిమిటెడ్ వ్యవస్థాప కుడు మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ దీపాంశు గోయెల్ మాట్లాడుతూ, అత్యున్నత నియంత్రణ ప్రమాణా లకు అనుగుణంగా విశ్వసనీయమైన ప్యాకేజింగ్ సొల్యూషన్లను అందించడం ద్వారా మా క్లయింట్ల ఔషధాల భద్రత మరియు ప్రభావాన్ని మేము నిర్ధారి స్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా ఫార్మాస్యూటికల్ పరిశ్రమ అద్భుతమైన వృద్ధిని సాధిస్తున్నందున, రాబోయే సంవత్సరాల్లో నాణ్యమైన ప్యాకేజింగ్ కోసం డిమాండ్ మరింత పెరగనుంది.

### 100 టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బస్సులతో
# గువహటి గ్రీన్ రూట్



గువహటి : భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య వాహ నాల తయారీ సంస్థ టాటా మోటార్స్, అస్సాం స్టేట్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ కి 100 ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేసినట్లు ప్రకటించింది. 9–మీటర్ల, ఎయిర్ కండిషన్డ్ టాటా అల్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు గువహటి రోడ్లపై తిరుగుతాయి, ఇవి సురక్షితమైన, సౌకర్యవంతమైన, సౌకర్యవంతమైన ఇంట్రా–సిటీ ప్రయాణాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి. ఈ జీరో–ఎమిషన్ బస్సులు దేశీయంగా తదుపరి–తరం ఆర్కిటెక్చర్ పై నిర్మిం చబడ్డాయి. తాజా ఫీచర్లతో అమర్చబడి అధునాతన బ్యాటరీ వ్యవస్థల ద్వారా శక్తిని పొందుతాయి.

ఈ బస్సులను గౌరవనీయు లైన అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిస్వా శర్మ 1 జనవరి 2024న ప్రారంభించారు. ఈ ప్రకటనపై టాటా మోటార్స్ వైస్ ప్రెసిడెంట్, సీవీ ప్యాసింజర్స్ బిజినెస్ హెడ్ రోహిత్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, ప్రజా రవాణా ను మరింత ప్రభావవంతం, సమర్థవంతం చేయడమే మా లక్ష్యం. ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేసే అవకాశం మాకు అందించిన అస్సాం రాష్ట్ర ప్రభుత్వానికి, ఏఎస్ టీసీకి మేం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## కోటక్ మహీంద్రా బ్యాంక్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్‌గా అనుపమ్ కౌరా



ముంబై : కోటక్లో 'వేగవంతమై న మార్పు' ప్రయా ణంలో సం స్థాగత పరివర్తనకు నాయక త్వం వహిం చడానికి అనుపమ్ కౌరాను చీఫ్ హ్యూమన్ రిసో ర్సెస్ ఆఫీసర్ ( గా నియమించి నట్లు కోటక్ మహీం ద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రకటించిం ది. అనుపమ్ క్రిసిల్ లిమిటెడ్, లండన్, యుకెనుండి కోట క్లో చేరారు, అక్కడ గ్లోబల్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీస ర్ మరియు కార్పొరేట్ అడ్మినిస్ట్రేషన్ను పర్యవేక్షిస్తూ టాలెం ట్ స్ట్రాటజీ, పనితీరు మరియు రివార్డ్స్, లెర్నింగ్ అండ్ డెవ లప్మెంట్ , సంస్కృతి పరివర్తన, మరియు మొత్తం సంస్థా గత పరివర్తన ప్రయత్నాలు.

గత సంవత్సరంలో, కోటక్ సాంకేతికత, కస్టమర్ అనుభవం మరియు ఉత్పత్తి వంటి కీలక వ్యాపార ప్రాధాన్యతల కోసం గ్లోబల్ హైర్లను చేసింది. క్రిసిల్ లిమిటెడ్లో అనుపమ్ సంస్థలోని జట్ల పునరుజ్జీవనం మరియు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన అనుపమ్కు ప్రపంచ బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో నాయకత్వ పాత్రలలో 25 సంవత్సరాలకు పైగా సంబంధిత అనుభవం ఉంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రెసిడెంట్ చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ అనుపమ్ కౌరా మాట్లాడుతూ, భారతీయ బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ రంగం అవకాశాలు మరియు వృద్ధికి సంబంధించిన ఒక ఇన్ఫ్లెక్షన్ పాయింట్లో ఉంది మరియు రూపాంతరం చెందుతున్న అత్యంత ప్రసిద్ధ మరియు విశ్వసనీయ బ్రాండ్లలో ఒకదానితో భాగస్వామిగా ఉండటానికి నేను సంతోషిస్తున్నాను.

## మేడ్ ఇన్ ఇండియా లేబుల్ కోసం సిఐ - కెవిఐసిల ఒప్పందం

అహ్మదాబాద్, : ఖాదీ ఉత్పత్తుల నాణ్యతను పెంచడానికి చేతివృత్తుల వారికి సాధికారత కల్పించడానికి మరియు ఖాదీకి 'మేడ్ ఇన్ ఇండియా' లేబుల్ ను ప్రవేశపెట్టడానికి క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసిఐ) మరియు ఖాదీ విలేజ్ అండ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసి) అద్భుతమైన సహకారాన్ని ప్రారంభించాయి. ఖాదీ యొక్క ప్రాముఖ్యతకు చిహ్నంగా అహ్మదాబాద్ లోని కొచ్రబ్ ఆశ్రమంలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఇది భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా మరియు గ్రామీణ భారతదేశాన్ని సాధికారం చేసే సాధనంగా ప్రాచుర్యం పొందిన మహాత్మా గాంధీ. క్యూసిఐ చైర్ పర్సన్ జాక్సే షా మరియు కెవిఐసి చైర్ పర్సన్ మనోజ్ కుమార్ ల సమక్షంలో అవగాహన ఒప్పందం మార్పిడి జరిగింది. విక్షిత్ భారత్ కు మార్గం సుగమం చేసే లక్ష్యంతో క్యూసిఐ మరియు కెవిఐసి మధ్య సహకారం మొత్తం నాణ్యత పర్యావరణ వ్యవస్థను పెంపొందించడంపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా క్యూసిఐ చైర్ పర్సన్



శ్రీ జాక్సే షా మాట్లాడుతూ, ఖాదీ మరియు కెవిఐసి ఉత్పత్తుల నాణ్యతను పెంచడానికి మరియు పాల్గొన్న హస్తకళాకారులకు సాధికారత కల్పించడానికి కెవిఐసితో భాగస్వామ్యం కావడం చాలా గర్వంగా ఉంది. ఎందుకంటే ఖాదీ కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు భారతదేశ సంస్కృతి మరియు వారసత్వానికి చిహ్నం. గాంధీజీ మాటల్లో చెప్పాలంటే ఖాదీ ఒక వస్త్రం కాదు స్వావలంబన భారత భావజాలం.

HDFC BANK
We understand your world

## ఎస్‌టీపీ స్పాన్సర్ బ్యాంక్‌గా హెచ్‌డీఎఫ్‌సీ

ముంబయి : నగదు, ఈక్విటీ డెరివేటివ్స్ విభాగాలలో నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ లకు ప్రముఖ క్లియరింగ్ మరియు సెటిల్మెంట్ బ్యాంక్గా ఉన్న హెచ్డీఎఫ్సీ బ్యాంక్, జనవరి 01, 2024 ఇండియన్ స్టాక్ ఎక్స్ఛేంజీలలో సెకండరీ మార్కెట్లలో బ్లాక్ చేయబడిన మొత్తానికి మద్దతు ఇచ్చే ట్రేడింగ్‌కు స్పాన్సర్ మరియు డెస్టినేషన్ బ్యాంక్గా వ్యవహరిస్తోంది.. సెబి, స్టాక్ ఎక్ఛేంజీల బ్లాక్ మెకానిజం ద్వారా ఐచ్ఛిక ప్రాతిపదికన, సెకండరీ మార్కెట్ కోసం జనవరి 1, 2024 నుంచి సెకండరీ మార్కెట్ కోసం అనుమతించబడిన ప్రాథమిక మార్కెట్ల కోసం ఏఎస్బీఏ తరహాలో పెట్టుబడిదారుల నిధులు ట్రేడ్ లావాదేవీలు చేసేందుకు పెట్టుబడిదారు ముందుగా నగదును బ్రోకర్ ఖాతాకు బదిలీ చేయడానికి బదులుగా వారి పొదుపు ఖాతాలో అలాగే ఉంచబడతాయి. సహాయపడుతుంది.

fincare Small Finance Bank
Registered Office: 301-306, 3rd Floor, ABHIJEET -V, Opp. Mayor's Bungalow, Law Garden Road, Mithakhali, Ahmedabad - 380006, Gujarat. www.fincarebank.com

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from Fincare Small Finance Bank Ltd ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **10 January 2024 between 11:00 AM - 03:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://egold.auctiontiger.net/)**

**ALLAGADDA** - 23660001883129 | **AMALAPURAM** - 23660001115086 23660001115376 23660001492164 23660001522460 | **ANAKAPALLE** - 23660001109508 23660001511761 | **ANANTHAPUR** - 23660000456311 23660000847415 | **ATMAKUR** - 23660000468488 23660000477411 23660000479387 | **BADVEL** - 23660000452088 23660001057174 23660001515253 | **BOBBILI** - 23660000468308 23660001057864 23660001082036 | **CHIRALA** - 23660000494368 23660001294767 | **CHITTOOR - CB ROAD** - 23660001496247 | **DARSI** - 23660000463767 | **GIDDALUR** - 23660000495906 23660000585567 23660000901524 | **GUDIVADA** - 23660000492062 | **GUNTAKAL** - 23660001102151 23660001509835 | **JANGAREDDIGUDEM** - 23660000461311 | **KAKINADA SURYARAO PETA** - 23660001317746 | **KALYANDURG** - 23660001078644 | **KAVALI** - 23660000456131 23660000483569 23660001102861 | **KOVUR** - 23660000755188 23660001127923 | **KURNOOL** - 23660000507626 23660001482513 | **MADANAPALLI -CTM ROAD** - 23660001167577 | **MARKAPUR** - 23660000499029 | **MULAKALACHERUVU** - 23660000748842 | **MURALI NAGAR-VISAKHAPATNAM** - 23660000506048 | **NANDIKOTKUR** - 23660001071997 23660001072295 | **NANDYAL** - 23660000492312 23660001066327 23660001884487 | **NARASANNAPETA** - 23660000468238 23660001518618 | **NELLORE-BV NAGAR** - 23660000515811 23660001104957 | **PALACOLE** - 23660001090651 | **PEDDAPURAM** - 23660000446010 23660000485155 23660000505170 | **PONNUR** - 23660000444073 23660000498721 23660000854632 | **RAJAM** - 23660000506888 23660000512286 | **RAJAMPET** - 23660000388238 | **TADEPALLIGUDEM** - 23660000510690 23660000812112 23660001426481 | **TADPATRI** - 23660000439693 23660000460423 23660000516839 23660000666605 23660000724737 | **TIRUPATI - RC ROAD** - 23660000521409 | **TUNI** - 23660000505900 23660000860810 23660001059511 | **VIJAYAWADA PATAMATA** - 23660000448116 23660000476303 23660000481203 23660000482121 23660000498261 23660001118321 23660001532271 | **VIZIANAGARAM** - 23660000448936 23660000458147 23660001490558 | **YEMMIGANUR** - 23660000481383 23660001081488 23660001124999 23660001128042 23660001131605 23660001134420 23660001653753 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
Fincare Small Finance Bank

Repco Home Finance
**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఒంగోలు బ్రాంచ్ : డో. నెం. 37-1-167, 2వ అంతస్తు, ఎఆర్ఎన్ కాంప్లెక్స్, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523002

**ఇ-వేలం విక్రయ ప్రకటన**

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.
సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద

**రుణగ్రహీత:** శ్రీమతి M. నాగ లక్ష్మి (లోన్ OGL-707లో సహ-రుణగ్రహీత III), W/o కాటూరి జగదీష్, మరియు **సహ-రుణగ్రహీత: సహ-రుణగ్రహీత - I: శ్రీ కాటూరి జగదీష్ నారాయణ్- (లోన్ A/c నం. OGL-715 & OGL-707లో), రుణగ్రహీత (లోన్ A/c నం. OGL-707లో)** : శ్రీ K వరుణ్ నారాయణ్, S/o, K. నారాయణ్ ప్రతాప్, **సహ-రుణగ్రహీత II:** శ్రీమతి K. సృజన, - (లోన్ **A/c** నం. **OGL-707)**, W/o. K వరుణ్ నారాయణ్ ఇక్కడ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించబడిన స్థిరాస్తి యొక్క తనఖాపై **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఒంగోలు బ్రాంచ్** నుండి డబ్బు తీసుకున్నారు. రుణగ్రహీతలు లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కంపెనీ **22.07.2022**న సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం లోన్ ఖాతా నంబర్ **1661820000707 & 1661870000715** ల ద్వారా **21.07.2022** నాటికి **రూ.17,36,562/-& రూ. రూ. 37,53,424/-** వరుసగా తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులతో పాటు పేర్కొన్న నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసును జారీ చేసింది.

**రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు & హామీదారు** పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, చట్టంలోని 13(4) సెక్షన్ కింద 07.11.2022న పొసెషన్ నోటీసును జారీ చేయడం ద్వారా కంపెనీ ఇక్కడ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించిన సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకుంది.

రుణగ్రహీతలు బకాయిలను పూర్తిగా చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూర్డ్ క్రెడిటార్, **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్,** సెక్షన్ 13(4) ప్రకారం భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్ 2002లోని 8 & 9 నిబంధనలతో చదవబడిన కింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని "ఎక్కడ ఉన్నట్లే" మరియు "షరతు ఉన్నట్లే"లో విక్రయించాలని నిర్ణయించింది. కంపెనీకి బకాయిలు చెల్లించడానికి రుణగ్రహీత **రుణం ఖాతా నంబర్ 1661820000707 & 1661870000715** ద్వారా 22.12.2023 నాటికి చెల్లించాల్సిన బకాయిలు వరుసగా **రూ.21,71,9811-& రూ. 45,98,568/-**

**ఇ-వేలం తేదీ/సమయం : 07-02-2024, సమయం : 11.00 a.m సా॥ 12.00 p.m**
**(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)**
ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేదీ మరియు సమయం: 06-02-2024 సా॥ 4.00 గం॥లు

**ఆస్తి యొక్క వివరణ**

**ఆస్తి నం.1 : అమ్మకానికి సంబంధించిన వివరాలు** : ప్రకాశం జిల్లా - ఒంగోలు - S.R కొత్తపట్నం మండలం - అల్లూరు గ్రామ పంచాయతీ - అల్లూరు గ్రామం వద్ద ముక్క మరియు భాగాలుగా ఉన్న మొత్తం ఆస్తి S.నెం.147/1 - విస్తీర్ణం 25 గడీలు 24 చ. అ॥ సైట్ యొక్క అడుగులు - దీనిలో RCC భవనం సరిహద్దు:- తూర్పు : పాసేజ్, దక్షిణం: పాటిబండ్ల రాంబాబు ఆస్తి, పశ్చిమం : పంచాయతీ రోడ్డుకు ఆనుకుని ఉన్న పాటిబండ్ల సుధాకర్ బాబు ఆస్తి. ఉత్తరం : పాటిబండ్ల శ్రీహరి మరియు ఇతరుల ఆస్తి. పై సరిహద్దుల పరిధిలో 1824 చ.కి. 25 గడీల అడుగులు 24 చదరపు. అడుగులు లేదా 202.6/9 చ॥ గ॥ 1200 చదరపు అడుగుల స్థలం. గ్రౌండ్ ఫ్లోర్ యొక్క అడుగులు, 500 చ॥ అ॥. అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్యం హక్కులతో 1వ అంతస్తు RCC భవనం యొక్క అడుగులు.

**రిజర్వ్ ధర : రూ. రూ. 46,60,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 4,66,000/-**
**కనీస బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం : రూ. 25,000/-**

**ఆస్తి యొక్క వివరణ**

**ఆస్తి నం.2 : అమ్మకానికి సంబంధించిన వివరాలు : ఐటం నెం.1:** ప్రకాశం జిల్లా పొడియస్ S R O పొదిలి గ్రామ పంచాయితీ పొదిలి గ్రామం S.No.190/2 ప్రకాశం నగర్, 1. డోర్ నెం. 11/లో ఉన్న ఆస్తి మొత్తం ముక్క మరియు పార్శిల్ 465/52 మరియు 135 చదరపు అడుగుల దుకాణం నిర్మాణంలో 15 చదరపు గజాల స్థలం 2. డోర్ నెం.11/465/53 మరియు 15 చదరపు గజాల స్థలం విస్తీర్ణంలో 135 చదరపు అడుగుల దుకాణ నిర్మాణం రెండు వస్తువులు మొత్తం విస్తీర్ణంలో 270 చదరపు అడుగులు. ఆస్తి సరిహద్దులుగా ఉంది: తూర్పు: స్యూడ్ జిందేష్ దుకాణం, దక్షిణం: ఒంగోలు నుండి కర్నూలు రోడ్, పశ్చిమం: కాటూరి సుభాసిని దుకాణాలు, ఉత్తరం: కాటూరి సుభాషిని దుకాణాలు, పైన పేర్కొన్న సరిహద్దులు మరియు 270 చదరపు అడుగుల స్థలంలో అన్ని సౌలభ్య హక్కులతో కూడిన సైట్. అంశం నెం.2: ప్రకాశం జిల్లా పొదిలి S R O పొదిలి గ్రామం S.No.190/2 ప్రకాశం నగర్ 1. డోర్ నెం.11/465/50లో ఉన్న ఆస్తి మొత్తం ముక్క మరియు పార్శిల్ 15 చదరపు గజాల స్థలంలో దుకాణం ఉంది. 135 చదరపు అడుగుల నిర్మాణం, 2. డోర్ నెం.11/465/51 స్థలం 15 చదరపు గజాల విస్తీర్ణంలో 135 చదరపు అడుగుల దుకాణం నిర్మాణం రెండు వస్తువుల మొత్తం 270 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఆస్తి సరిహద్దులు: తూర్పు: కాటూరి జగదీష్ నారాయణ్ దుకాణం, దక్షిణం: ఒంగోలు నుండి కర్నూలు సుభాషిణి, పశ్చిమం: కాటూరి సుభాషిణి మెట్ల గది, ఉత్తరం: కాటూరి సుభాషిణి యొక్క ఆస్బెస్టాస్ షెడ్, పైన పేర్కొన్న సరిహద్దులలో 270 చదరపు అడుగుల విస్తీర్ణంలో అన్ని సౌలభ్యం ఉంది. హక్కులు.

**రిజర్వ్ ధర : రూ. రూ. 41,30,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 4,13,000/- ;**
**కనీస బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం : రూ. 25,000/-**

ఇ-వేలం ప్రక్రియ కోసం, దయచేసి M/s కేన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్ (CCSL) శ్రీ ప్రతాప్ కంజిలాల్ - 9832952602, శ్రీ DD పఖారే - 8898418010 ని కలవండి

ఆస్తిని తనిఖీ చేయడానికి ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ హెడ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఒంగోలు బ్రాంచిని అన్ని పని దినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించవచ్చు. సంప్రదింపు నంబర్లు 08592283133 & 9391583618.

తేది : 27-12-2023

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

## ఎవరికి ఎవరు కోవర్టు... ఏ పార్టీ నేతలు రహస్యంగా కలుస్తున్నారో ప్రజలకు తెలుసు : బండి సంజయ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎవరికి ఎవరు కోవర్టు.. ఏ పార్టీ నేతలు మరే పార్టీ నేతలతో రహస్యంగా కలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. కిషన్ రెడ్డి బీఆర్ఎస్ బినామీ అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నించింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కొందరు మంత్రుల ముఖ కవళికలు, వాళ్లు వాడుతున్న భాషను చూస్తుంటే అధికారంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరించిన తీరును జ్ఞప్తికి తెస్తోందన్నారు. అంటే అక్కడక్కడా బీఆర్ఎస్ వేర్లు కనిపిస్తున్నాయని.. వాటిని కూకటి వేళ్లతో పెకిలించేదాకా విశ్రమించేది లేదన్నారు.కొందరు మంత్రుల్లో అప్పుడే అహంభావం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోందన్నారు. ఇష్టారీతిన మాట్లాడటం సరికాదన్నారు. ఎవరికి ఎవరు కోవర్టులో... ఎవరిని ఎవరు రహస్యంగా కలుస్తున్నారో ప్రజలకు తెలుసునన్నారు. అదృష్టం వల్ల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది తప్ప... ఆ పార్టీ నేతలు చేసిన పోరాటమేమీ లేదన్నారు. అసలు కాంగ్రెస్ ఎవరి కోసం పోరాడింది? నిరుద్యోగులు, రైతులు, మహిళల పక్షాన కొట్లాడారా? అని నిలదీశారు.రామమందిరం విషయంలో ముస్లిం మతపెద్దలు కూడా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నారన్నారు. ఫరూక్ అబ్దుల్లా వంటి నేత కూడా శ్రీరాముడు దేశానికే కాదు... ప్రపంచానికే దేవుడు అని కీర్తిస్తున్నాడన్నారు. అసదుద్దీన్ ఒవైసీని ముస్లిం సమాజమే నమ్మడం లేదన్నారు. గోమాతను వధిస్తుంటే చూస్తూ ఊరుకుంటామా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# స్పేస్‌ఎక్స్‌తో కలిసి ఇస్రో తొలిసారి భారీ ప్రయోగం



● ఆధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం జీశాట్-20 ● ఫ్లోరిడా నుంచి ఫాల్కన్-9 ద్వారా ప్రయోగం

● స్పేస్‌ఎక్స్ నుంచి మొదటిసారి భారత శాటిలైట్

శ్రీహరికోట ... కొత్త ఏడాదిని ఇస్రో ప్రయోగంతో మొదలుపెట్టింది. ఎక్స్‌పోశాట్ ప్రయోగాన్ని జనవరి 1న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి విజయవంతంగా ప్రయోగించింది. అంతరిక్ష ఆధారిత ఎక్స్-రే ఖగోళ శాస్త్రంలో సంచలనాత్మక పురోగతికి నాంది పలికింది. ఇమేజింగ్, టైం-డొమైన్ అధ్యయనాలు, స్పెక్ట్రోస్కోపీపై ప్రధానంగా దృష్టి సారించిన గత మిషన్ల మాదిరిగా కాకుండా.. ఎక్స్-రే ఖగోళ శాస్త్రానికి ఒక కొత్త కోణాన్ని పరిచయం చేస్తుందని ఇస్రో తెలిపింది. తాజాగా, మరో భారీ ప్రయోగం చేపడుతోంది.
స్పేస్‌ఎక్స్‌తో కలిసి భారత్ తొలిసారి ఉపగ్రహ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది. జీశాట్-20 పేరుతో చేపట్టే తదుపరి తరం భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని స్పేస్ ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ సాయంతో నింగిలోకి పంపనున్నారు. ఈ ప్రత్యేక మిషన్ను ఫ్లోరిడా నుంచి ప్రయోగించే అవకాశం ఉంది. భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను తీసుకెళ్ల సామర్థ్యం ఉన్న రాకెట్ లేని ఇస్రో.. ఈ ప్రయోగానికి స్పేస్‌ఎక్స్పై ఆధారపడుతోంది. దీనిపై ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ ఇస్రో మాట్లాడుతూ సమయానికి మరే రాకెట్ అందుబాటులో లేనందున స్పేస్‌ఎక్స్కు వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు.
ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ఏడాది రెండో త్రైమాసికంలో ప్రయోగించే మిషన్ కోసం స్పేస్‌ఎక్స్తో ఒప్పందం కుదుర్చుకుంది. భారీ ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఫ్రాన్స్ నేతృత్వంలోని ఏరియన్స్పేస్ కన్సార్టియంపై భారత్ ఎక్కువగా ఆధారపడినందున స్పేస్ ఎక్స్ ఒప్పందం గణనీయమైన మార్పును సూచిస్తుంది. ఇస్రో స్వంత రాకెట్లకు 4 టన్నుల తరగతికి మించి చాలా బరువైన ఉపగ్రహాలను భూస్థిర కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం లేదు.
న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ప్రకారం.. జీశాట్-20 అండమాన్ అండ్ నికోబార్, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్ దీవులతో సహా యావత్ భారత్ దేశానికి కా-కా బ్యాండ్ సామర్థ్యంతో సమాచారాన్ని అందిస్తుంది. 4,700 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం.. దాదాపు 48 జిబిపిఎస్ హెచ్టిఎస్ సామర్థ్యాన్ని అందిస్తుంది. మారుమూల లేదా అనుసంధానం కాని ప్రాంతాల అవసరాలను తీర్చడానికి ఈ ఉపగ్రహాన్ని ప్రత్యేకంగా రూపొందించారు.
ఎన్ఎస్ఐఎల్ సీఎండీ డాక్టర్ రాధాకృష్ణన్ దురైరాజ్ మాట్లాడుతూ.. జీశాట్-24 తర్వాత చేపడుతున్న డిమాండ్ ఆధారిత కమ్యూనికేషన్ శాటిలైట్ రెండో మిషన్ అని చెప్పారు. దీని పూర్తి సామర్థ్యాన్ని టాటా ప్లేకి లీజుకు ఇచ్చారు. ఈ కొత్త ఉపగ్రహ ఒప్పందం ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ప్రక్రియ ఫలితాలను ఇస్తోందని మాత్రమే నిర్ధారిస్తుందని దురైరాజ్ చెప్పారు. శాటిలైట్ సామర్థ్యాన్ని ఎవరు కొనుగోలు చేశారన్నది ఎన్ఎస్ఐఎల్ వెల్లడించలేదు.
అయితే ఫ్రాన్స్కు చెందిన ఏరియన్స్పేస్ అన్ని సమయాలలో ఇస్రోకు విశ్వసనీయమైన భాగస్వామి. 23 హెవీ డ్యూటీ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను ఈ రాకెట్తో భారత్ ప్రయోగించింది. వాణిజ్య ప్రకటనలు, సంసిద్ధత అర్థవంతంగా ఉంటే మేము దాని కోసం వెళ్తామని దురైరాజ్ అన్నారు. ఏరియన్స్పేస్కు చెందిన అత్యంత విశ్వసనీయ రాకెట్ ఏరియన్-5 సేవలు నిలిచిపోయాయని, దాని స్థానంలో చేపట్టిన ఏరియన్-6 చాలా ఆలస్యం అయిందని పేర్కొన్నారు.జీ-శాట్ 20 ఉపగ్రహం పేరును జీ-శాట్ -ఎన్2గా మార్చారు. మారుమూల ప్రాంతాలకు బ్రాడ్బ్యాండ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని ఇది అందిస్తుంది. కొత్త టెలికాం చట్టం దీని సేవలను ప్రారంభించడానికి మార్గం సుగమం చేసినందున ఇది వన్వెబ్, స్టార్లింక్కు పోటీగా ఉంటుంది.

# మరో పదేళ్లు పశ్చిమాసియాలోనే అమెరికా పాగా..!

● ఖతార్‌లోని స్థావరాన్ని కొనసాగించాలని నిర్ణయం ● ఇప్పటికే దాడుల్లో వేల భవనాలు, కార్లు ధ్వంసం ● అతిపెద్ద యుద్ధ నౌకను వెనక్కి పిలిపించిన అమెరికా..!



ఖతార్: అమెరికా మరో పదేళ్లపాటు పశ్చిమాసియాలోనే కొనసాగనుంది. ఇందుకోసం నిశ్శబ్దంగా ఏర్పాట్లు చేసుకొంది. ఈ మేరకు ఖతార్లోని తమ భారీ సైనిక స్థావరాన్ని మరో పదేళ్ల పాటు కొనసాగించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయాన్ని అమెరికా పత్రికలు వెల్లడించాయి. అయితే.. దీనిపై అమెరికా, ఖతార్ ఇప్పటి వరకూ ఎలాంటి బహిరంగ ప్రకటనా చేయలేదు. పశ్చిమాసియాలో దోహాకు వాషింగ్టన్ ఇచ్చే ప్రాధాన్యం ఈ ఒప్పందంతోనే తెలిసిపోతోంది. కొన్నాళ్ల క్రితం గాజాలో బందీలుగా ఉన్న అమెరికన్లను విడిపించడంలో కూడా ఖతార్ కీలక పాత్ర పోషించింది.
అమెరికాకు చెందిన అల్ ఉదీద్ ఎయిర్ బేస్ వాయువ్య దోహాలోని ఎడారి ప్రాంతంలో ఉంది. పశ్చిమాసియాలో అమెరికాకు ఇదే అతిపెద్ద సైనిక స్థావరం. దీనిలో 10,000 మంది సైనికులను మోహరించింది. వాషింగ్టన్ గగనతల ఆపరేషన్లకు ఇది కీలకం. ఇరాన్, అఫ్గానిస్థాన్, పశ్చిమాసియాపై ఇక్కడి నుంచే కన్నేసి ఉంచుతుంది. ఎర్ర సముద్రంలో ఇరాన్, హౌతీల ముప్పు పెరగడంతో అమెరికా మరికొన్నాళ్లు ఈ ప్రాంతంలో బలమైన స్థావరం ఉండాలని కోరుకుంటోంది. గత నెల అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఈ స్థావరాన్ని సందర్శించి.. ఖతార్కు ధన్యవాదాలు తెలిపారు. కానీ, స్థావరం పొడిగింపుపై నోరు మెదపలేదు. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ఇరుపక్షాల కాల్పుల విరమణ చర్చలకు దోహా వేదికగా నిలిచింది. తాజాగా హమాస్ రాజకీయ నాయకులు ఇక్కడే ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా ఎయిర్ బేస్ పొడిగింపుపై ఆస్టిన్ మౌనం వహించినట్లు తెలుస్తోంది. మధ్యధరా సముద్రంలో అమెరికా మోహరించిన అతిపెద్ద విమాన వాహక నౌక గెరాల్ ఆర్ ఫోర్డ్ తిరుగు ప్రయాణమైంది. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్పై హమాస్ దాడి జరిగిన తర్వాత అమెరికా ఈ నౌకను మధ్యధరా సముద్రం తూర్పు ప్రాంతానికి తరలించింది. తమ గ్లోబల్ ఫోర్స్ అవసరాలను తిరిగి విశ్లేషించుకొనేందుకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అమెరికా సిక్స్త్ ఫ్లీట్ వెల్లడించింది. ఈ యుద్ధ నౌక బరువు లక్ష టన్నులు.

# పార్లమెంట్ ఎన్నికలపై బిఆర్ఎస్ ఫోకస్



● పలు నియోజకవర్గాల నేతలతో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశం

● సిర్పూర్, ఆదిలాబాద్, ఖానాపూర్, బోథ్, నిర్మల్, ముధోల్ నియోజకవర్గాల ముఖ్య నేతల భేటీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. నేటి నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోంది. ఆదిలాబాద్ పార్లమెంట్లోని ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. సిర్పూర్, ఆదిలాబాద్, ఖానాపూర్, బోథ్, నిర్మల్, ముధోల్ నియోజకవర్గాల ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కేసీఆర్ ఆదేశాల మేరకే ఈ సమావేశాలు నిర్వహిస్తునట్లు కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 63 స్థానాలు గెలిచిన బీఆర్ఎస్.. 11 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 88 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన గులాబీ పార్టీ 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఆ ఎన్నికల్లో 9 స్థానాలను మాత్రమే కైవసం చేసుంది. 2014 కంటే 2018 ఎన్నికల్లో 25 ఎమ్మెల్యే సీట్లు ఎక్కువ గెలిచినా పార్లమెంట్ ఎన్నికలకు వచ్చే సరికి గతంలో కంటే రెండు ఎంపీ సీట్లు తగ్గాయి. 2014లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరిగాయి. కానీ 2018లో ముందస్తుగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికలొచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటుకే పరిమితమైన బీజేపీ 2019 పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా 4 స్థానాలు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ మూడు స్థానాలు దక్కించుకుంది.తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. 39 స్థానాలు మాత్రమే దక్కించుకున్న బీఆర్ఎస్.. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు గెలవాన్న లక్ష్యంతో వ్యూహాలను రచిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు కేటీఆర్ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# పల్లెల్లో కాంగ్రెస్ అరాచకాలు



● తెలంగాణా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు

● రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం కొనసాగుతున్న దాడులు ● అధికారం పార్టీపై బిఆర్ఎస్ ఆరోపణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం పోగొట్టుకొని ప్రతిపక్ష పార్టీగా మిగిలిపోయింది. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీగా తెలంగాణ రాష్ట్రంలో పాలన పగ్గాలు చేపట్టింది. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలైనట్టుగా తాజా పరిణామాలతో అర్థమవుతుంది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో దాడులు కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన మొదలుపెట్టిందని బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేసి కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసింది. తెలంగాణ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు మితిమీరుతున్నాయని ఈ పోస్టు ద్వారా బీఆర్ఎస్ పేర్కొంది.సూర్యాపేట - తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలం కోమటిపల్లి గ్రామ వాట్సాప్ గ్రూపులో న్యూ ఇయర్ విషెస్ పోస్టు పెట్టినందుకు బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి చేసి తీవ్రంగా కాంగ్రెస్ నాయకులు కొట్టారని బీఆర్ఎస్ పార్టీ తన అధికారిక ఖాతాలో పోస్ట్ చేసింది.ఈ దాడి తాలూకు వీడియో కూడా పోస్ట్ చేసి కాంగ్రెస్ అరాచక పాలన మొదలు పెట్టిందని పేర్కొంది,నూతన సంవత్సరం సందర్భంగా విషెస్ చెప్తూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఫోటోలు జత చేసి గ్రామ వాట్సాప్ గ్రూపులో మహేష్ అనే బీఆర్ఎస్ కార్యకర్త పోస్టు చేయగా, గ్రామ సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకుడు జూల నర్సయ్య మహేష్ ఇంటికి వెళ్లి కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు. అడ్డుకోబోయిన మహేష్ తల్లి వీరమ్మ, తమ్ముడు శ్రావణ్ మీద సైతం దాడి చేశారు.తెలంగాణ గ్రామాల్లో మితిమీరుతున్న కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, సూర్యాపేట - తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలం కోమటిపల్లి గ్రామ వాట్సాప్ గ్రూపులో న్యూ ఇయర్ విషెస్ పోస్టు పెట్టినందుకు బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి చేసి కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా కొట్టారని ఆరోపించారు.ఈ దాడిలో వారికి తీవ్ర గాయాలయ్యాయని బీఆర్ఎస్ ట్వీట్ చేసింది. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఉన్మాద దాడులను తీవ్రంగా ఖండిద్దాం,కాంగ్రెస్ హింసా రాజకీయాలను తిప్పికొడదాం అంటూ సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చింది బీఆర్ఎస్. మొత్తానికి అధికార కాంగ్రెస్ హయాంలో జరుగుతున్నది ఇదేనని బీఆర్ఎస్ చేసిన పోస్ట్ ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాంశం అవుతుంది.



## ఆరు గ్యారెంటీల దరఖాస్తు కోసం 6వ తేదీ లాస్ట్

# గడువు పెంచాలని కోరుతున్న ప్రజలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం పేరుతో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఆయా పథకాల అమలు కోసం ప్రజల నుంచి డిసెంబరు 28 నుంచి 2024 జనవరి 6 వరకు అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో జరిగే గ్రామసభలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే ఈ అప్లికేషన్ల స్వీకరణ కోసం కొన్ని రోజులు మాత్రమే సమయం ఇవ్వడం వల్ల పలువురు ప్రజలు తాము ఇంకా అప్లై చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో దరఖాస్తు గడువు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణకు ఇంకా మూడు రోజులు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో ఆయా గ్రామ సభల దగ్గరకు పెద్ద ఎత్తున ప్రజలు చేరుకుంటున్నారు. అనేక మంది తెల్లవారు జాము నుంచే గ్రామ సభల ప్రాంతాల వద్దకు చేరుకుని లైన్లలో పోటీ పడి అప్లికేషన్లను ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి మరి.ఈ పథకాల కోసం స్వీకరించే దరఖాస్తు నాలుగు పేజీలు ఉండగా.. అందులో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువ నిధి మినహా 5 హామీల కోసం దరఖాస్తు ఉంది. ఒక్కో పథకానికి విడివిడిగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా పథకానికి అర్హులైన వారు దరఖాస్తు ఫారంలో ఆ పథకానికి అవసరమైన వివరాలను మాత్రమే నింపాలని అధికారులుస్పష్టం చేశారు. అంతేకాదు మీరు అన్ని స్కీమ్‌లకు అర్హులైనట్లయితే ఒక్క అప్లికేషన్‌లో సంబంధిత వివరాలను పూర్తి చేస్తే సరిపోతుందని అన్నారు. ఈ క్రమంలో దరఖాస్తు ఫారంతోపాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఫొటో కాపీలు అందజేయాలని పేర్కొన్నారు.

## నేడు హైదరాబాద్‌కు ఏపీ సీఎం జగన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి రేపు(గురువారం) హైదరాబాద్కు రానున్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను జగన్ పరామర్శించనున్నారు. డిసెంబర్ 8న ఫామ్హౌజ్లోని బాత్రూంలో జారి పడటంతో కేసీఆర్ తుంటి ఎముకకు తీవ్ర గాయమైంది. వెంటనే కేసీఆర్ను కుటుంబసభ్యులు యశోదా ఆస్పత్రికి తరలించారు.ఈ సందర్భంగా వైద్యులు పరీక్షించి తుంటి ఎముక ఫ్యాక్చర్ అయ్యిందని ఆపరేషన్ చేయాలని చెప్పారు. అనంతరం యశోదా వైద్యుల ఆధ్వర్యంలో కేసీఆర్కు తుండి ఎముక మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. వారం పాటు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిసెంబర్ 15న కేసీఆర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి నందినగర్లోని పాత ఇంటికి వెళ్లారు. ఇంట్లో కేసీఆర్కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు.

## అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి

# పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం



అమరావతి బ్యూరో, ప్రతినిధి: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్కు అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందింది. బుధవారం మధ్యాహ్నం పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్కు ఆర్.ఎస్.ఎస్. ప్రాంత సంపర్క ప్రముఖ్ ముళ్లపూడి జగన్ ఆహ్వాన పత్రిక అందించారు. ఈ భేటీలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ శ్రీనివాస రెడ్డి, ఆర్.ఎస్.ఎస్. కార్యాలయ ప్రముఖ్ శ్రీ పూర్ణ ప్రజ్ఞ పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్కు ఆహ్వాన పత్రిక అందించి అయోధ్య రామ మందిర నిర్మాణ విశేషాలు వివరించారు.

## కాంగ్రెస్ 420 హామీలు పేరుతో

# బీఆర్ఎస్ బుక్‌లెట్ విడుదల

● కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై భారాస దృష్టి సారింపు

● హామీల అమలులో ఆలస్యం చేస్తోందంటూ విమర్శలు

● ప్రజలకు గుర్తు చేసే దిశగా బిఆర్ఎస్ అడుగులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై భారాస దృష్టి సారించింది. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తోందంటూ ప్రజలకు గుర్తు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ 420 హామీలు పేరుతో బుక్లెట్ను విడుదల చేసింది. లోక్సభ ఎన్నికల కోడ్ రాక ముందే మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చాలని పేర్కొంది. అలాగే ఇటీవల విడుదల చేసిన స్వేదపత్రం ప్రతిని కూడా నేతలకు పార్టీ అందించింది. తొమ్మిదిన్నరేళ్లలో కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి ద్వారా కలిగిన లబ్ధిని వివరిస్తూనే.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడిపై పెంచేలా ప్రణాళికలు రచిస్తోంది. కాంగ్రెస్ హామీలు అమలులో ఆలస్యం తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు దిశానిర్దేశం చేసింది.

## దశాబ్ద కాలం తరువాత రాష్ట్ర ప్రజలు

# కాంగ్రెస్‌కు గొప్ప అవకాశం ఇచ్చారు

● మార్పును కోరుకున్న ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందాం

● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దశాబ్ద కాలం తర్వాత రాష్ట్ర ప్రజలు మనకు గొప్ప అవకాశం ఇచ్చారు. మార్పును కోరుకున్న ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా అనేక కష్ట నష్టాలను భరించి అధికారంలోకి వచ్చాము..యువత ఎన్నో కలలు కని తెలంగాణ కోసం పోరాటం చేశారు. వారి కళలను నిజం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీగా మన పైన ఉందన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం గాంధీభవన్ లో జరిగిన టిపిసిసి కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, అభయ హస్తం మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించి మనల్ని గెలిపించారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశాం. మిగతా గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టాం, కాంగ్రెస్ పార్టీ పక్షాన పని చేస్తున్న వారంతా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆయన స్పష్టం చేశారు.
గత ప్రభుత్వ ఆర్థిక అరచకత్వంతో రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసి అప్పుల ఊబిలోకి నెట్టారు,
ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మన రాష్ట్రం ఒకవైపు ఆర్థికంగా బలోపేతం కావాలి..మరోవైపు మనం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
రాష్ట్రంలో ఒక ఫీల్ గుడ్ ఫాక్ట్ వచ్చింది..ఒక స్వాతంత్రం వచ్చినట్టు ప్రజలు ఫీల్ అవుతున్నారు .కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఇస్తామన్నారు.

## కెసిఆర్‌తో నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి భేటీ

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం జగన్ మోహన్ రెడ్డి గురువారం హైదరాబాద్ వెళుతున్నారు. నేరుగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసానికి వెళ్లనున్నారు. కేసీఆర్ ఇంటికి వెళ్తున్న జగన్ మోహన్ రెడ్డి లంచ్ మీటింగ్ కు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఎన్నికల్లో ఓడిన తరువాత తొలి సారి జగన్ కలవనున్నారు. ఇప్పటి వంకు తెలంగాణలో కేసీఆర్ పైన పోరాటం చేసిన షర్మిల ఇప్పుడు కాంగ్రెస్ నేతగా ఏపీలో యాక్టివ్ కావాలని నిర్ణయించారు. ఈ సమయంలోనే జగన్ హైదరాబాద్ వెళుతున్నారు. కేసీఆర్ ను పరామర్శించటం కోసం జగన్ వెళ్తున్నారని, ఇది మర్యాద పూర్వక సమావేశంగా పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల వేళలో సీఎం జగన్ - కేసీఆర్ భేటీ ఆసక్తి కరంగా మారుతోంది.



## సిఎస్ డా.జవహర్ రెడ్డిని కలిసిన ట్రైనీ ఐపిఎస్ అధికారులు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : శిక్షణలో ఉన్న ఐపిఎస్ అధికారులు బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.సిఎస్ ను కలిసిన ట్రైనీ ఐపిఎస్ ల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన మండ జావలి ఆల్ఫాన్స్ విజయనగరం జిల్లాకు కేటాయించబడ్డారు. అలాగే గుంటూరు జిల్లాకు కేటాయించబడిన కర్నాటకకు చెందిన మనోజ్ రామనాథ్ హెగ్డే, కాకినాడకు కేటాయించబడిన బిహార్ కు చెందిన నవజ్యోతి మిశ్రా, తిరుపతికి కేటాయించబడిన మహారాష్ట్రకు చెందిన పాటిల్ దేవరాజ్ మానిష్,కోనసీమ జిల్లాకు కేటాయించబడిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రోహిత్ కుమార్ చౌదరి ఉన్నారు.

# స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక అభివృద్ధి

- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- ప్యాపిలిలో రూ.8 లక్షలతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం
- మంత్రి బుగ్గన రాజేందనాథ్ దార్శనికతకు కృతజతలు తెలిపిన డోన్ నియోజకవర్గ మహిళలు
- కోటి రూపాయలతో ఆధునీకరించిన ఆర్ అండ్ బీ అతిథి గృహం, పార్కుల ప్రారంభోత్సవం
- రూ.3 కోట్లతో చేపడుతున్న వెంగలాంపల్లి చెరువు పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన

ప్యాపిలి, నంద్యాల జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని మంత్రి బుగ్గన రాజేందనాథ్ వెల్లడించారు. రూ.8 లక్షలతో ప్యాపిలి పట్టణంలో తీర్చిదిద్దిన బీ.పి శేషారెడ్డి నైపుణ్య అభివృద్ధి, ఉపాధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ప్యాపిలి మహిళలకు స్వయం ఉపాధితో మరింత రాణించేందుకే నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దీని ద్వారా 60 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు



మంత్రి తెలిపారు. ఈ కేంద్రం ద్వారా కుట్టుమిషన్ లో శిక్షణ పొంది అనతి కాలంలోనే ఉద్యోగం పొంది స్వశక్తితో ఎదిగే అవకాశం అందరికీ దక్కాలన్నదే ధ్యేయమన్నారు. నంద్యాల జిల్లాలో ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీలు, ఐటీఐ, పాలిటెక్నిక్ , జాబ్ మేళాలు, స్కిల్ కనెక్ట్ డ్రైవ్ ల నిర్వహించి గత నాలుగున్నరేళ్లలో సుమారు 5వేల మంది యువతీయువకులకి ఉద్యోగాలిచ్చినట్లు మంత్రి బుగ్గన రాజేందనాథ్ వెల్లడించారు. డోన్ పట్టణంలో పరిశ్రమల శాఖకు సంబంధించిన రెండు షెడ్లను టీడీపీ నాయకులు ఆక్రమించడానికి ప్రయత్నిస్తే నిలువరించినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆ ప్రాంగణంలోనే మహిళలకు ఉపయోగపడే ఫ్యాషన్ డిజైన్ శిక్షణ అందించి వస్త్రాల తయారీ కేంద్రంగా మార్చామన్నారు. డోన్ నుంచి 150 మంది యువతీయువకులు కియా పరిశ్రమలో ఉద్యోగావకాశాలు పొందినట్లు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేందనాథ్ పేర్కొన్నారు. 10వ తరగతి నుంచి పీజీ చదివిన వారందరికీ శిక్షణ అందించి ఉద్యోగాలు ఇస్తున్నట్లు చెప్పారు. డోన్ యువతకు ఉద్యోగాలు కావాలంటే 3 నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేస్తే చాలన్నారు.కొన్ని పరిస్థితుల్లో మహిళలకు దూరంగా వెళ్లి సంపాదించే మార్గాలు తక్కువగా ఉంటాయని అలాంటి వారు ఈ కేంద్రంలో అందించే నైపుణ్య సేవలను అందిపుచ్చుకుని దగాలన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 6 నియోజకవర్గాలలో ఏర్పాటైన 8 స్కిల్ హబ్స్ లలో 10వ తరగతి నుంచి పీజీ వరకే చదువుకున్న యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఆటో క్యాడ్ వంటి అత్యాధునిక కోర్సులలో 920 మందికి శిక్షణనందించడమే కాకుండా 290 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి బుగ్గన తెలిపారు.

**ఆధునీకరించిన ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, పార్కు ప్రారంభం :** ప్యాపిలి పట్టణంలో కోటి రూపాయలతో ఆధునీకరించిన ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, పార్కు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేందనాథ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. పైలాన్ ఆవిష్కరణతో పాటు రిబ్బన్ కటింగ్ చేసి గెస్ట్ హౌస్ ను నిరాడంబరంగా మంత్రి బుగ్గన ప్రారంభించారు. అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సోఫాలు, ఫ్యాన్లు, టేబుళ్లను మంత్రి పరిశీలించారు. రూ.64 లక్షలతో అద్భుతంగా తయారైందన్నారు. అనంతరం రూ.46 లక్షలతో ఏర్పాటు చేసిన పార్కుకు సంబంధించిన పైలాన్ ను ఆవిష్కరించారు. అనంతరం పార్కు స్థలంలో చిన్నారుల కోసం



ఏర్పాటు చేసిన ఉయ్యాల వంటి సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆరోగ్యం కోసం శ్రద్ధపెట్టే వారికై ప్రత్యేకంగా మైదానంలో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను చూశారు. అనంతరం ఇంకా షటిల్ కోర్టు, వాలీబాల్ వంటి క్రీడల కోసం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని, గెస్ట్ హౌస్ వెనుక ఏర్పాటు చేసిన టాయిలెట్స్ ను కూడా మంత్రి పరిశీలించారు. డోన్ కు వెళ్లే దారిలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేందనాథ్ వెంగలాంపల్లి చెరువు పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించారు. రూ.3 కోట్లతో వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తయితే చుట్టపక్కల ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుందన్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్, అధికారులను మంత్రి బుగ్గన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగుల శ్యామ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దిలీప్ చక్రవర్తి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ప్యాపిలి వైసీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి, ప్యాపిలి జెడ్పీటీసీ శ్రీరామ్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మెట్టు వెంకటేశ్వర్లు రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ బోరెడ్డి రామచందర్రెడ్డి, ప్యాపిలి సర్పంచ్ చెవిటి లక్ష్మిదేవి, ఏపీ సీడాప్ సీఈవో శ్రీనివాసులు, ఏపీఎస్ఎస్డీసీ డీఎస్డీవో ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## మీరాకతో జనసేన పార్టీ
# ఇంకా బలోపేతం కావాలి

- జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆకాంక్ష
- మాజీ యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షులు బాడిత శంకర్ జనసేన పార్టీలో చేరిక
- బాడిత శంకర్‌కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కళ్యాణ్

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : మీరాకతో జనసేన పార్టీ ఇంకా బలోపేతం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. అలాగే జనసేన పార్టీ రాబోయే ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలంటే మీరందరూ పార్టీ కోసం మరింత ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి భావానిపురం కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నగర యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాడిత శంకర్ బుధవారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఎన్నో ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీని వీడని ఆయన జనసేన పార్టీ కండువా కవుకోవడం ఎంతో అట్టహాసంగా జరిగింది. తొలుత సుమారు 5 వందల మంది తన అనుచరులతో గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి కార్లు,బైక్‌లు ర్యాలీతో మంగళగిరి లోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సీనియర్ జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో శంకర్ తో పాటుగా వైసీపీ నగర అధికార ప్రతినిధి సముద్రాల ప్రసాద్, మాజీ కార్పొరేటర్ చిలకా సలోమీ భగవాన్, తదితరులు కూడా జనసేన పార్టీలో చేరగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వీరందరికీ పార్టీ కండువా కప్పి స్వయంగా స్వాగతించారు.

# రాజధాని అమరావతి కేసుల విచారణ ఏప్రిల్‌కు వాయిదా

న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతికి సంబంధించిన కేసుల విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్కు వాయిదా వేసింది. ఆ నెలలోని నాన్ మిస్లేనియస్ డేలో వాదనలు వింటామని న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం స్పష్టం చేసింది. ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలంటూ రాష్ట్ర హైకోర్టు 2022 మార్చిలో తీర్పు వెలువరించింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం చేయాల్సిన పనులపై కాలపరిమితి విధిస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

దీనిపై పలుమార్లు వాదనలు జరిగాయి. ఈ క్రమంలో ఏపీ హైకోర్టు విధించిన కొన్ని గడువులపై జస్టిస్ కేఎల్ జోసెఫ్ నేతృత్వంలోని ధర్మాసనం స్టే విధించింది. అయితే అమరావతే రాజధాని అనే విషయంపై మాత్రం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా బుధవారం జస్టిస్



సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ముందు కేసు విచారణకు వచ్చింది. ఏపీ ప్రభుత్వం తరవున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. మూడు రాజధానుల చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుందని, దానిపై తీర్పు నిరర్ధకమని వాదించారు. అయితే ఆ వాదనలను రాజధాని ప్రాంత రైతుల తరవున సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ తోసివుచ్చారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు నిరర్ధకమేమీ కాదని, ఒరిజినల్ మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎలా అభివృద్ధి చేయాలో చెబుతూ ఉన్నత న్యాయస్థానం కాలపరిమితి విధించిందని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా తదుపరి విచారణను ఏప్రిల్లో చేపడతామని తెలిపారు. అంతకంటే ముందే విచారించాలని, లేదంటే ఏప్రిల్లో విచారించే వారాన్ని అయినా చెప్పాలని ఏపీ ప్రభుత్వం తరవు న్యాయవాది కోరగా న్యాయమూర్తి తోసివుచ్చారు.

## ఎస్టీలపై దాడులను ఖండించలేని
# ఎస్టీ కమిషన్ అవసరమా?

- ఎస్టీ కమీషన్‌ను ముట్టడించిన టీడీపీ గిరిజన నేతలు
- జగన్ రెడ్డి తొత్తుగా మారిపోయిన కమిషన్ సభ్యులను భర్తరఫ్ చేయాలి
- రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : గిరిజనులకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ జగన్ రెడ్డి తొత్తుగా మారిపోయిందని, కమీషన్ సభ్యులు కమీషన్ల కోసమే పని చేస్తున్నారని టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్ అన్నారు. బుధవారం విజయవాడ, బందర్ రోడ్డు, ఆర్ అండ్ బీ భవన్లోని



కమీషన్ కార్యాలయాన్ని టీడీపీ గిరిజన నేతలు ముట్టడించారు. ఈ సందర్భంగా ధారు నాయక్ మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా 1725 మందిపై దాడులు, 63 మంది గిరిజనులను హత్య చేస్తే కనీసం కమీషన్ స్పందించిన పాపాన పోలేదు. గిరిజనుల హక్కులను కాపాడలేని కమీషన్ అవసరమా? కమీషన్ జగన్ రెడ్డికి తొత్తుగా వ్యవహరిస్తూ రాజ్యాంగ విధులను విస్మరించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనుల భయాందోళనలతో బ్రతుకుతున్నారు. ఒంగోలులో మోటా నవీన్ అనే గిరిజన యువకుడిపై మూత్రం పోసి త్రాగమన్నారు. నకిరేకల్లు శివాపురం తండాకు చెందిన గిరిజన మహిళ మంత్రీబాయిని వైసీపీ నేత శ్రీనివాసరెడ్డి అత్యంత అమానుషంగా ట్రాక్టర్తో తొక్కించి హత్య చేశాడు. మోపిదేవి మండలం, కే.కొత్తపాలెంలో వైసీపీ నాయకుడు అమాయకులైన యానాదులపై దాడి చేసి అక్రమ కేసులు బనాయించారు. కర్నూలులో భర్త కళ్లెదుటే గిరిజన ఆడబిడ్డపై గ్యాంగ్ రేప్కు పాల్పడ్డారు. కానీ, కమీషన్ ఏనాడు స్పందించలేదు. గిరిజనులపై దాడులు, కమీషన్ తీరు చూస్తుంటే ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తోందనిపిస్తోంది. రాష్ట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయి. పోలీసులే వైకాపా నేతల అరాచకాలకు అండగా నిలుస్తున్నారు. దీంతో నేరగాళ్లు పేట్రేగిపోతున్నారు. అసాంఘిక శక్తులు, అధికారపార్టీ రౌడీ మూకలు గిరిజనులపై దమన కాండ సాగిస్తున్నా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు కత్తి పద్మ, కాళియ నాయక్, ఇండ్ల శ్రీనివాస్, కళావతి, సుబ్బయ్య, మనోహర్ నాయక్, మొగిలి శ్రీనివాస్, రెడ్డన్న, మల్లేశ్వర్ రావు, చెన్నకేశవులు, బి.వెంకటేశ్వర్లు, పార్లమెంటుపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి వలసల పర్వం

- టీడీపీలో చేరిన కడప జిల్లా సీనియర్ నేత ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య
- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి

అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై సొంత పార్టీ నేతలే తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఒకే ఒక్క ఛాన్స్ అనడంతో అవకాశం ఇచ్చిన ఏపీ ప్రజలు ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ప్రతిరోజూ మనం వార్తల్లో చూస్తున్నాం.. వింటున్నాం. మరోవైవు అభివృద్ధి అనేది ఇసుమంత అయినా లేదని, ఇష్టానుసారం అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారనే విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అసలు రానున్న ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంటుందో కూడా వైసీపీ హైకమాండ్కే అర్థం కావట్లేదు. సరిగ్గా ఇదే టైమ్లో నియోజకవర్గ ఇంచార్జులను మార్చడంతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. దీంతో ఒక్కొక్కరుగా వైసీపీని వీడుతున్నారు. ఇప్పటికే మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా చేయగా.. మరికొందరు సీనియర్, కీలక నేతలు పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో వైసీపీ అన్నీ వరుస షాకులే తగిలినట్లయ్యింది. తాజాగా వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య కూడా అధికార పార్టీకి గుడ్ బై చెప్పేశారు.


అయితే ఈయన జగన్ సొంత ఇలాఖా కడప జిల్లా కీలక నేత కావడం గమనార్హం. బుధవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును రామచంద్రయ్య కలిసి పసువు కండువా కప్పుకున్నారు. ఈయనతో పాటు వైసీపీ కీలక నేత, ఎంపీ విజయసాయిరెడ్డి బావమరిది ద్వారకనాథ రెడ్డి, పలువురు కడప జిల్లాకు చెందిన కీలక నేతలు సైకిలెక్కేశారు. చేరికకు ముందు రామచంద్రయ్య మీడియాతో మాట్లాడుతూ టీడీపీలో చేరేందుకు పార్టీ కేంద్ర కార్యాలయమైన ఎన్టీఆర్ భవన్కు వచ్చినట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మళ్లీ కోలుకోలేని విధంగా



ఏపీని జగన్ అప్పులపాలు చేశారు. ప్రజల చర్మం వలిచి పన్నులు కట్టిస్తే తప్ప జగన్ చేసిన అప్పులు తీరవు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై జగన్కు చెప్పినా విసే పరిస్థితి లేదు. నాలాగే వైసీపీలో ఎంతో మంది ఉన్నారు.. సమయానుకూలంగా బయటికి వస్తారు. తెలుగుదేశం లో చేరేందుకే నేను చంద్రబాబును కలిశాను. పదవుల కంటే సమాజమే ముఖ్యమని తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని రామ చంద్రయ్య మీడియాకు వెల్లడించారు. మొత్తానికి చూస్తే వైసీపీలో రాజీనామాల పర్వం ఇప్పట్లో ఆగేట్లు కనిపించడం లేదు.

## శాశ్వతంగా ఉండాల్సిన వారు ప్రజలే

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్టీపైన, చంద్రబాబుపైన అచంచలమైన విశ్వాసంతో అనేక మంది తెలుగుదేశం పార్టీ లో చేరారు. చేరుతున్నారు. సి. రామచంద్రయ్య, దాడి వీరభద్రయ్య, గడికోట ద్వారకనాథరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అనేకమంది పార్టీలో చేరారు. బాపట్ల నుండి అనేకమంది నాయకులు కూడా చేరారు.వారందరికి స్వాగతం పలుకుతున్నాం. రాజకీయాలు శాశ్వతం కాదు, ప్రభుత్వాలు శాశ్వతం కాదు. శాశ్వతంగా ఉండాల్సిన వారు ప్రజలే. సైకో జగన్ రెడ్డి నాయకత్వంలో 5 కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తెలుగు ప్రజలందరికి ఈ రాష్ట్ర పౌరులందరికి సరైన నాయకత్వం అవసరం. రేవు జరగబోయేది జగన్ కు, ప్రజలకు జరుగుతున్న యుద్ధం. 5 కోట్ల మంది ఆంధ్రులు ఇబ్బంది పడుతున్నారు. జగన్ కు 5 సంవత్సరాలు అవకాశం వస్తే రాష్ట్రంలో చిచ్చు పెడుతున్నారు. ఏ వర్గంవారు, ఏ జాతివారు ఆనందంగా లేరు. ప్రతి ఒక్కరికి అన్యాయం జరుగుతోంది. జగన్ వల్ల రాష్ట్రం దిగాలుగా మారింది. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలనేదే ధ్యేయంగా చంద్రబాబునాయుడుగారు ఉన్నారు. నూటికి నూరు శాతం మంచి పాలన వస్తుంది. 160 స్థానాలతో టీడీపీ, జనసేన పార్టీ అధికారంలోకి వస్తుంది. కష్టపడినవారికి ఫలితం ఉంటుంది. టీడీపీ తలువులు తెరిస్తే వైసీపీలో ఒక్కరు కూడా మిగలరు. వైసీపీని ఓడించడం జరిగిపోయింది. మళ్లీ జగన్ లాంటి దుర్మార్గుడు రాజకీయాల్లోకి రాకుండా చూడాలి. రాష్ట్రంలో దుర్మార్గవు పాలన కనపడకుండా చేయాలి. అందరం అందుకు కృషి చేద్దాం. అందుకు టీడీపీ ఇన్ ఛార్జులందరి సహకారం అవసరం అని అన్నారు.




# వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ గుర్తింపులో సత్తా చాటిన ఆంధ్రప్రదేశ్

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత, జౌళి) ముఖ్య కార్యదర్శి సునీత
- దేశ వ్యాప్తంగా పది జిల్లాలకు అవార్డులు రాగా వాటిలో ఆరింటిని దక్కించుకున్న ఎపి
- కాకినాడ జమధాని చీరలు, అల్లూరి జిల్లా అరకు కాఫీకి బంగారు పతకాలు
- పొందూరు (శ్రీకాకుళం) కాటన్, గద్వాల (కర్నూలు) చీరలకు కాంస్య పతకాలు

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : భారత ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ గుర్తింపులో ఆంధ్రప్రదేశ్ తన ప్రత్యేకతను రుజువు చేసుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత, జౌళి) ముఖ్య కార్యదర్శి సునీత తెలిపారు. వినూత్న రంగాలలో అగ్రగామిగా ఉంటూ, ఆంధ్రప్రదేశ్ నుండి టెక్స్టైల్స్, హస్తకళలు, చేనేత, మత్స్య, పారిశ్రామిక రంగాల నుండి 26 దరఖాస్తులను సమర్పించగా, 14 ఉత్పత్తులు షార్ట్లిస్ట్ చేయబడ్డాయన్నారు. వాటిలో 6 అవార్డులు మన రాష్ట్రానికే దక్కగా, రెండు జిల్లాలకు బంగారు పతకాలు లభించాయని సునీత తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 538 జిల్లాల నుండి దరఖాస్తులు రాగా, వాటిలో 64 ఉత్పత్తులను షార్ట్ లిస్ట్ చేసారు. చివరకు దేశంలోని అన్ని జిల్లాలకు కలిపి 10 అవార్డులు రాగా వాటిలో ఆరు ఆంధ్రప్రదేశ్ నుండే ఉండటం గర్వకారణమన్నారు. దేశంలోని అన్ని జిల్లాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో, ప్రతి జిల్లా నుండి ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి, బ్రాండింగ్, విస్తృత ప్రచారం కల్పించటం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యంగా ఉంది. బుధవారం డిల్లీ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అయా జిల్లాల కలెక్టర్లు ఈ గుర్తింపును అందుకున్నారు. కాకినాడ జిల్లా ఉప్పాడ జమధాని చీరలు, అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు కాఫీకి బంగారు పతకాలు దక్కగా, శ్రీకాకుళం జిల్లా పొందూరు కాటన్ చీరలు, కర్నూలు జిల్లా కోడుమూరు గద్వాల చీరలకు కాంస్యం లభించాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టు, గుంటూరు జిల్లా మంగళగిరి చేనేత చీరలకు ప్రత్యేక ప్రస్తావన లభించింది. అవార్డు గ్రహీతల జాబితాను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి బుధవారం ఆవిష్కరించారు. ఆర్థిక వృద్ధి, సుస్థిరతను పెంపొందించడంలో ఈ జిల్లాలు, ఉత్పత్తులు ప్రదర్శించిన అంకితభావం, ఆవిష్కరణలను ఈ కార్యక్రమం వెలుగులోకి తీసుకువచ్చింది. ఐదు చేనేత ఉత్పత్తులకు ఓడిఓపి అవార్డులు రావటం చేనేతకు ఆదరణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి నిదర్శనమని సునీత పేర్కొన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని, నేతన్న నేస్తం పథకం కింద 81,783 చేనేత కుటుంబాలకు రూ.24వేల సాయంతో రూ.969.77 కోట్ల లబ్ధి చేకూర్చుతున్నామన్నారు.

## రాజకీయాలకతీతంగా కులాభివృద్ధికి పని చేయాలి

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : కావు నాయకులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నాపదవుల్లో ఉన్నా రాజకీయాలకు అతీతంగా కావు కులాభివృద్ధికి పనిచేయాలని రాష్ట్ర కావు తెలగ బలిజ ఒంటరి జేఏసీ సభ్యులు , ప్రముఖ కావు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలువునిచ్చారు. మంగళవారం నగరంలో జరిగిన రాష్ట్ర కావు తెలగ బలిజ ఒంటరి జేఏసీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కావు నాయకులంతా ఐక్యంగా తమ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేయడం అవసరమని అన్నారు. పలు ఇతర కులాల నాయకులు వారు ఏ పార్టీలో ఉన్నా రాజకీయాలను పక్కనపెట్టి ఆయా కులాల అభివృద్ధికి పాటుపడుతున్న విషయాన్ని కావు సోదరులు గుర్తించాలని ఆయన కోరారు. రాజకీయ రంగంలో, సామాజికంగా, ఆర్థికంగా, కావులకు వారి జనాభాకు తగిన ప్రాతిపదికన అభివృద్ధి ఫలాలు అందాల్సిన అవసరం ఉందని ఆకుల శ్రీనివాస్ కుమార్ విశ్లేషించారు.





# గిరిజనులకు ఎల్లవేళలా ఎస్టీ కమిషన్ అండ

- గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా సేవలు
- ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు.. సంక్షేమ చర్యలు
- గిరిజనులకు వారి గ్రామంలోనే ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా మెరుగైన వైద్యం
- రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్. డి.వి.జి. శంకరరావు

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సేవలు అందిస్తోందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్. డి.వి.జి. శంకరరావు అన్నారు. బుధవారం విజయవాడలోని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ఛాంబర్ హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో రాజ్యాంగ బద్ధంగా ఏపీ ఎస్టీ కమిషన్ ఏర్పాటైందన్నారు. ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక ప్రభుత్వ పథకాలు, సంక్షేమ చర్యలు చేపట్టిందని గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ఎస్టీ కమిషన్ సేవలు అందిస్తోందని స్పష్టం చేశారు. గ్రీవెన్స్ సెల్ ద్వారా 2022లో 2751, 2023లో 2712 ఫిర్యాదులు అందాయని చెప్పారు. వీటిలో కేవలం 432 ఫిర్యాదులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని, అవి కూడా సంబంధిత శాఖలలో పరిష్కారానికి చివరిదశలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి చిత్తశుద్ధితో ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. విజయనగరం, అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం తదితర




జిల్లాలలో పర్యటించి గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాలను సమీక్షించామని తెలిపారు. పలుచోట్ల గిరిజనుల సమస్యలపై వినతులను స్వీకరించి తగిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.



# భూకంపాలకు నెలవు జపాన్

## ఏటా 2,000 భూకంపాలు సంభవించే ప్రాంతం

**కొత్త సంవత్సరం వేళ ప్రపంచం అంతా ఆనందంలో మునిగిపోతుంటే జపాన్ మాత్రం వరుస భూకంపాలతో వణికిపోయింది. సోమవారం భారీ భూకంపం ధాటికి కకావికలమైన జపాన్‌లో ఆ తర్వాత వరుసగా ప్రకంపనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఇప్పటివరకు 155 సార్లు జపాన్‌లో భూమి కంపించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఇక భూకంపం ధాటికి వేల ఇళ్లు, భవనాలు నేలకూలాయి. మరికొన్ని పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. మరోవైపు.. మృతుల సంఖ్య కూడా పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటివరకు జపాన్ భూకంపాల్లో చనిపోయిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఇక భూకంప తీవ్రత ఎక్కువగా ఉన్న సముద్ర తీర ప్రాంతం అయిన ఇషికావాలో మరణాల సంఖ్య భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే జపాన్ వాతావరణ సంస్థ జారీ చేసిన సునామీ హెచ్చరికల తీవ్రతను తగ్గించడం కాస్త ఊరట కల్పిస్తోంది. కానీ మరోసారి భూ ప్రకంపనలు, సునామీ వచ్చే ప్రమాదం ఉందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నేపధ్యంలో జపాన్ లో సంభవించిన భూ ప్రకంపనలు, సునామీల గురించి ప్రస్తావించుకుంటే....**

### గత 30 ఏళ్లలో జపాన్‌లో నమోదైన అత్యంత శక్తివంతమైన భూకంపాలు



జపాన్ తూర్పు ఆసియాలోని ఒక ద్వీప దేశం. ఇది వాయువ్య పసిఫిక్ మహాసముద్రంలో ఉంది. భూపరివేష్టిత జపాన్‌లోనే ప్రతి సంవత్సరం దాదాపు 2,000 భూకంపాలు సంభవిస్తాయి. మొదటి రోజున సంభవించిన శక్తివంతమైన భూకంపం సునామీ హెచ్చరికను ప్రేరేపించింది, అది మళ్లీ ఉపసంహరించబడింది. గత 30 ఏళ్లలో జపాన్‌లో నమోదైన అత్యంత శక్తివంతమైన భూకంపాలను ఇప్పుడు చూద్దాం.

- జనవరి 16, 1995న మధ్య జపాన్‌లో 7.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం పశ్చిమ ఓడరేవు నగరమైన కోబ్‌ను ధ్వంసం చేసింది. ఈ భూకంపం గత 50 ఏళ్లలో దేశంలో సంభవించిన అత్యంత భయంకరమైనది. భూకంపం వల్ల 6,400 మందికి పైగా మరణించారు మరియు 100 బిలియన్ల నష్టం వాటిల్లింది
- అక్టోబర్ 23, 2004న టోక్యోకు ఉత్తరాన 250 కి.మీ దూరంలో ఉన్న నీగాటా ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం ధాటికి 65 మంది మృతి చెందగా, 3,000 మంది తీవ్రంగా గాయపడ్డారు.
- మార్చి 11, 2011న జపాన్‌ను 9.0 తీవ్రతతో భూకంపం మాత్రమే కాకుండా సునామీ కూడా తాకింది. ఇది దాదాపు 20,000 మందిని చంపింది మరియు ఫుకుషిమా వద్ద కరిగిపోయింది. ముఖ్యంగా ఇది అత్యంత ఘోరమైన అణు విపత్తుకు దారితీసింది.
- ఏప్రిల్ 16, 2016న జపాన్‌లోని దక్షిణ ద్వీపంలోని కుమాటోటోలో 7.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపం కారణంగా ఆ ప్రాంతంలో దాదాపు 220 మంది చనిపోయారు.
- జూన్ 18, 2018న జపాన్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన ఒసాకాలో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. 4 మంది మరణించారు మరియు వందల మంది గాయపడ్డారు.
- సెప్టెంబరు 6, 2018న జపాన్ ఉత్తర ద్వీపం హక్కైడోలో రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం కారణంగా కొండచరియలు విరిగిపడటంతో 7 మంది మరణించారు. 5.3 మిలియన్ల మంది ప్రజలు విద్యుత్‌ను కోల్పోయారు.
- ఫిబ్రవరి 13, 2021న తూర్పు జపాన్‌లోని ఫుకుషిమా తీరంలో 7.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం కారణంగా పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు మరియు ఆ ప్రాంతంలో విద్యుత్తు నిలిచిపోయింది.
- మార్చి 16, 2022న, ఫుకుషిమా తీరంలో 7.3 తీవ్రతతో మరో శక్తివంతమైన భూకంపం సంభవించింది. 2 మంది మరణించారు మరియు 94 మంది గాయపడ్డారు. ఈ భూకంపం దశాబ్దం క్రితం ఇదే నెలలో సంభవించిన వినాశకరమైన భూకంపం మరియు సునామీని గుర్తుకు తెచ్చింది.



జపాన్‌లో తాజాగా వచ్చిన వరుస భూ ప్రకంపనలు తీర ప్రాంతాల ప్రజలను వణికించాయి. ప్రపంచ దేశాలు నూతన సంవత్సర వేడుకల్లో మునిగిపోయిన వేళ.. జపాన్ వాసులను మాత్రం అక్కడి సునామీ హెచ్చరికలు ఉలిక్కిపడేలా చేశాయి. మరికొన్ని రోజుల పాటు వరుస ప్రకంపనల ముప్పు పొంచి ఉండటంతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ప్రభుత్వం కూడా హెచ్చరించింది. ఇలా అత్యంత తీవ్రమైన భూ ప్రకంపనల నేపథ్యంలో జపాన్‌తోపాటు రష్యా, ఉత్తర కొరియాలూ సునామీ హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈ క్రమంలో గతంలో సంభవించిన అత్యంత వినాశకర భూకంపాలను జపాన్ వాసులు గుర్తుచేసుకుంటున్నారు. తాజాగా జపాన్ తీర ప్రాంతాల్లో 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపాలతో సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. తీర రాష్ట్రాలైన ఇషికావా, నీగట, తొయామా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అక్కడి ప్రభుత్వం సూచించింది. ప్రజలంతా ఎత్తయిన సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని హెచ్చరించింది.జపాన్ దేశంలో మరిన్ని భూకంపాలు సంభవించవచ్చని అధికారులు హెచ్చరించారు. ఇషికావా సెంట్రల్ ప్రిఫెక్చర్‌లోని నోటో ద్వీపకల్పాన్ని భారీ భూకంపం కదిలించింది. దీనివల్ల భవనాలు కూలిపోయాయి. తూర్పు రష్యా వరకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. భూకంపం కారణంగా జపాన్‌లోని వాజిమా సిటీలో పలు ఇళ్లు, 25 భవనాలు కూలిపోయాయి. శక్తివంతమైన భూకంపం తర్వాత కొండచరియలు విరిగిపడడం, భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. హొూన్షు ప్రధాన ద్వీపంలోని ఇషికావా ప్రిఫెక్చర్‌లో సంభవించిన భూకంపం తర్వాత మీటరు కంటే ఎక్కువ ఎత్తులో సునామీ తరంగాలు వచ్చాయి. మంటలు చెలరేగడంతోపాటు పలు రోడ్లు ఛిద్రమయ్యాయి. ప్రిఫెక్చర్‌లోని నోటో ద్వీపకల్పం చాలా తీవ్రంగా దెబ్బతింది, అనేక వందల భవనాలు అగ్నిప్రమాదంతో ధ్వంసమయ్యాయి.వాజిమా, సుజుతో సహా అనేక పట్టణాలలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. బుధవారం విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాల్లో భూకంపం నష్టం వెలుగుచూసింది. ఈ భూకంపం వల్ల 62 మంది మరణించారని, మరో 300 మందికి పైగా గాయపడ్డారని, వారిలో 20 మంది తీవ్రంగా గాయపడ్డారని జపాన్ ప్రాంతీయ ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. 31,800 మందికి పైగా ప్రజలు ఆశ్రయాల్లో ఉన్నారని ప్రభుత్వం తెలిపింది.

స్థానిక అధికారులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఇతర కార్యాచ రణ విభాగాల ద్వారా రెస్క్యూ ప్రయత్నాలు చేస్తున్నారు. జపాన్ వాతావరణ సంస్థ భూకంపం వచ్చిన ప్రాంతంలో భారీ వర్షం కురుస్తుందని హెచ్చరించింది. ఇషికావా ప్రిఫెక్చర్‌లో 34,000 గృహాలకు ఇప్పటికీ విద్యుత్తు సరఫరా లేదు. జపాన్ దేశంలో ప్రతి సంవత్సరం వందలాది భూకంపాలు వస్తున్నాయి.

**ఏమిటీ సునామీ..?**

సముద్రం దగ్గర లేదా లోపల బలమైన భూకంపాలు ఏర్పడినప్పుడు, సముద్ర గర్భంలోని అగ్నిపర్వతాలు విస్ఫోటం చెందినప్పుడు సునామీలు ఏర్పడవచ్చు. ఈ విపత్తుల సమయంలో భారీ పరిమాణంలో నీరు స్థానభ్రంశం చెందుతుంది. ఈ క్రమంలో ఉవ్వెత్తున ఎగసిపడే నీటి తరంగాల వరుసను సునామీ అంటారు. మహా సముద్రాలు, సముద్రాలు, నదుల్లోనూ ఈ రాకాసి అలలు ఏర్పడతాయి. బలమైన భూకంపాల వల్ల సముద్రపు అగాధాల్లో ఏర్పడే సునామీ కెరటాలు వందల కిలోమీటర్ల పొడవునా ప్రయాణిస్తుంటాయి. ఒక్కో తరంగం ఒకదాని తర్వాత ఒకటి నిమిషాల వ్యవధిలో అనుసరిస్తుంటాయి. ఇవి తీర ప్రాంతాన్ని తాకినప్పుడు భారీ నష్టం వాటిల్లుతుంది.

### మూడు అతిపెద్ద సునామీలు

హిందూ మహాసముద్రం సునామీ 2004: ఇండోనేషియా సుమత్రా తీరంలో 9.1 తీవ్రతతో వచ్చిన భూకంపం వల్ల ఇది ఏర్పడింది. ఆ అలలు దాదాపు 100 అడుగుల ఎత్తుకు ఎగిశాయి. దాదాపు 18 దేశాలు ప్రభావితమయ్యాయి. ఆ ఘటనలో 2.5 లక్షల మంది చనిపోగా.. మరో 17 లక్షల మంది నిరాశ్రయులైనట్లు అంచనా. భారత్‌లోనూ 10వేల మంది ప్రాణాలు కోల్పోగా.. 5వేల మందికి పైగా పౌరులు గల్లంతయ్యారు. శ్రీలంకలో 40వేల మంది చనిపోయారు.















## 20ల్లోనే సూర్యకుమార్ పులి.. కానీ వన్డేల్లో పిల్లి!

టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో విధ్వంసకర ఇన్నింగ్సు ఆడతాడని, కానీ వన్డే ఫార్మాట్లో సత్తాచాటలేకపోతున్నాడని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ అన్నాడు. అయితే వన్డేల్లో తాను విఫలమవుతున్నాడంటూ విమర్శలు ఎదుర్కోవడం సూర్యకుమార్కు ఇది కొత్తేమి కాదు. ప్రపంచకప్ అనంతరం జరిగిన ఆస్ట్రేలియా టీ20 సిరీస్లో ఆస్ట్రేలియా మాజీ ప్లేయర్ మాథ్యూ హేడెన్ సూర్యను దారుణంగా ట్రోల్ చేశాడు. సూర్యకుమార్ను ఆసీస్ ఎలా ఎదుర్కొంటుందని రవిశాస్త్రి ప్రశ్నించగా.. 'ఇది టీ20 కాదు, వన్డే అని సూర్యకు చెబుతాం' అని హెడెన్ వ్యంగ్యంగా బదులిచ్చాడు. దానికి తగ్గట్టుగానే టీ20 నంబర్ వన్ బ్యాటర్ సూర్య రికార్డులు వన్డేల్లో పేలవంగా ఉన్నాయి. ప్రపంచకప్ ఫైనల్లో సూర్య విఫలమైన అనంతరం నెట్టింట్లో ట్రోల్స్కు గురయ్యాడు. టీ20ల్లో మాత్రమే సూర్య పులి అని, వన్డేల్లో పిల్లిని పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నాడు. "ప్రస్తుత టీ20 క్రికెట్లో సూర్యకుమార్ ఆటను చూడటం అద్భుతంగా ఉంటుంది. మిస్టర్ 360గా గొప్పగా సత్తాచాటుతున్నాడు. కానీ వన్డేల్లో తేలిపోతున్నాడు. ఏ సమయానికి ఎలా ఆడాలో, ఎలా స్పందించాలో తెలియని పరిస్థితిలో ఉన్నాడు. కానీ టీ20 క్రికెట్లో మాత్రం ఏ క్షణంలో ఎలా ఆడాలో అతడికి స్పష్టత ఉంటుంది. పొట్టి ఫార్మాట్లో అతడి ఆడటం చాలా సరదాగా ఉంటుంది" అని నాజర్ హుస్సేన్ అన్నాడు. ఈ ఏడాది జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్లో దక్షిణాఫ్రికా విజేతగా నిలుస్తుందని నాజర్ హుస్సేన్ జోస్యం చెప్పాడు. "ఇంగ్లాండ్ ఛాంపియన్ జట్టు. కానీ ప్రస్తుతం ఫామ్లో లేదు. అయితే ప్రపంచకప్ కరేబియన్ దీవుల్లో జరగనుంది. అక్కడ వెస్టిండీస్, పాకిస్థాన్ పోటీ ఇచ్చే అవకాశం ఉంది. కానీ ఫైనల్లో ఇంగ్లాండ్-దక్షిణాఫ్రికా తలపడతాయని భావిస్తున్నా. విజేతగా సౌతాఫ్రికా నిలుస్తుంది అని అనుకుంటున్నా.



# సౌతాఫ్రికా చెత్త రికార్డ్..

## 16 ఏళ్ల తర్వాత ప్రతీకారం తీర్చుకున్న టీమిండియా!




టెస్ట్ క్రికెట్లో సౌతాఫ్రికా చెత్త రికార్డ్ నమోదు చేసింది. తమ టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్ నమోదు చేసింది. సొంతగడ్డపై భారత్తో జరుగుతున్న రెండో టెస్టో తొలి ఇన్నింగ్స్లో సౌతాఫ్రికా 23.2 ఓవర్లలో 55 పరుగులకు కుప్పకూలింది. మహమ్మద్ సిరాజ్(6/15) బంతితో సిక్సర్ కొట్టగా.. ముఖేష్ కుమార్(2/0), జస్ప్రీత్ బుమ్రా(2/25) రెండేసి వికెట్లతో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్కు ముగింపు పలికారు.

టెస్ట్ క్రికెట్లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత సౌతాఫ్రికాకు ఇదే అత్యల్ప స్కోర్. 2018లో శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన మ్యాచ్లో సౌతాఫ్రికా 73 పరుగులకే కుప్పకూలింది. 2015లో నాగ్పూర్ వేదికగా జరిగిన మ్యాచ్లో సౌతాఫ్రికా 79 పరుగులకు ఆలౌటైంది. 2015లో జోహన్నస్బర్గ్ వేదికగా ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో సౌతాఫ్రికా 83 పరుగులో కుప్పకూలింది. టెస్ట్ క్రికెట్లో సౌతాఫ్రికాకు ఇవే అత్యల్ప స్కోర్లు.




**సౌతాఫ్రికా 55 ఆలౌట్!**

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్(6/15) నిప్పులు చెరగడంతో సౌతాఫ్రికా 55 పరుగులకే కుప్పకూలింది. కేప్టౌన్ వేదికగా ప్రారంభమైన రెండో టెస్టో సిరాజ్తో పాటు ముఖేష్ కుమార్(2/0), జస్ప్రీత్ బుమ్రా(2/25) రెండేసి వికెట్లు తీయడంతో సౌతాఫ్రికా బ్యాటర్లు పెవిలియన్కు క్యూ కట్టారు. 23.2 ఓవర్లలోనే తొలి ఇన్నింగ్స్ను ముగించారు.

టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన సౌతాఫ్రికాకు నాలుగో ఓవర్లోనే సిరాజ్ షాకిచ్చాడు. ఎయిడెన్ మార్క్రమ్(2) క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. తన మరుసటి ఓవర్లో గత మ్యాచ్ సెంచరీ హీరో, కెప్టెన్ డీన్ ఎల్గర్(4)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే ట్రిస్టన్ స్టబ్స్ను బుమ్రా క్యాచ్ ఔట్ చేయగా.. టోనీ డీ జోర్జాయ్(2)ను సిరాజ్ కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు.

**16 ఏళ్ల తర్వాత ప్రతీకారం.. :** తొలి సెషన్లోనే సౌతాఫ్రికా 55 పరుగులకు ఆలౌట్ చేసిన టీమిండియా 16 ఏళ్ల తర్వాత ప్రతీకారం తీర్చుకుంది. 2008లో తొలి సెషన్లోనే టీమిండియాను 76 పరుగులకు సౌతాఫ్రికా కుప్పకూల్చింది.

టెస్ట్ క్రికెట్లో అత్యల్ప స్కోర్లు..

36 ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా, అడిలైడ్ 2020/21
38 ఐర్లాండ్ వర్సెస్ ఇంగ్లండ్, లార్డ్స్ 2019
43 బంగ్లాదేశ్ వర్సెస్ వెస్టిండీస్, నార్త్ సౌండ్ 2018
45 న్యూజిలాండ్ వర్సెస్ సౌతాఫ్రికా, కేప్టౌన్ 2012/23
47 వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్, కింగ్స్టన్ 2003/04
47 ఆస్ట్రేలియా వర్సెస్ సౌతాఫ్రికా, కేప్టౌన్ 2011/12

సొంతగడ్డపై అత్యల్ప టెస్ట్ స్కోర్లు

47 వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్, కింగ్స్టన్ 2003/04
55 సౌతాఫ్రికా వర్సెస్ ఇండియా, కేప్టౌన్ 2023/24
59 జింబాబ్వే వర్సెస్ న్యూజిలాండ్, హరారే 2005
67 ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా, లీడ్స్ 2019

## రోహిత్ శర్మకు కెప్టెన్సీ నేర్పిన కోహ్లీ




సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టో టీమిండియా పట్టు బిగిస్తోంది. ఆతిథ్య సౌతాఫ్రికా జట్టును తొలి సెషన్లో 55 పరుగులకే కుప్పకూల్చిన టీమిండియా.. రెండో సెషన్లో ధనాధన్ బ్యాటింగ్తో ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. రోహిత్ శర్మ(50 బంతుల్లో 7 ఫోర్లతో 39) ధాటిగా ఆడటంతో సౌతాఫ్రికా స్కోర్ను అధిగమించింది. రోహిత్ శర్మ ఔటయ్యే సమయానికి టీమిండియా 2 వికెట్లకు 72 పరుగులు చేసింది. క్రీజులోకి వచ్చిన కోహ్లీ.. శుభ్మన్ గిల్తో కలిసి ఇన్నింగ్స్ను కొనసాగిస్తున్నాడు. అయితే సౌతాఫ్రికా బ్యాటింగ్ సందర్భంగా.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ షాడో కెప్టెన్గా వ్యవహరించాడు. కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉన్నా.. అన్నీ తానై చూసుకున్నాడు. బౌలింగ్ మార్పులు.. ఫీల్డ్ సెటప్తో పాటు సౌతాఫ్రికా బ్యాటర్లు ఔటయ్యేలా ప్లాన్ రచించడంలోనూ కోహ్లీనే కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా సౌతాఫ్రికా లోయరార్డర్ బ్యాటర్ మార్కో జాన్సెన్ వికెట్ కోసం విరాట్ కోహ్లీ రచించిన ప్లాన్ ప్రస్తుతం వైరల్గా మారింది. స్లిప్లో ఫీల్డింగ్ చేసిన విరాట్ కోహ్లీ.. బంతి వేసే ముందు సిరాజ్కు సైగలతో సలహా ఇచ్చాడు. ఇన్స్వింగర్ వేయాలని.. బ్యాటర్ డిఫెన్స్ ఆడే ప్రయత్నం చేస్తాడని, అప్పుడు క్యాచ్ వస్తుందని సైగలతో సూచించాడు. కోహ్లీ చెప్పినట్లుగానే సిరాజ్ స్వింగర్ వేయగా.. మార్కో జాన్సెన్ డిఫెన్స్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ అద్భుతంగా టర్న్ అయిన బంతి అతని బ్యాట్ ఎడ్జ్ తీసుకొని కీపర్ చేతిలో పడింది. ఈ బంతికి మార్కో జాన్సెన్ నోరెళ్ల బెట్టి నిరాశగా పెవిలియన్ చేరగా.. సిరాజ్, కోహ్లీ సంబరాలు చేసుకున్నారు. అయితే రోహిత్ శర్మకు విరాట్ కోహ్లీ సూచనలు అందిస్తున్న ఓ వీడియో నెట్టింట వైరల్గా మారింది.

## చరిత్ర సృష్టించిన సిరాజ్.. 36 ఏళ్ల తర్వాత తొలిసారి!



టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్(6/15) ధాటికి దక్షిణాఫ్రికా వణికిపోయింది. బంతిని బ్యాటుకు తాకించాలంటే భయపడేలా సిరాజ్ బ్యాటర్లను బెంబేలెత్తించాడు. నిప్పులు చెరిగే బంతులు విసురుతూ వికెట్లతో సత్తాచాటాడు. అతడికి తోడుగా సీనియర్ బుమ్రా (2/25), కుర్రాడు ముకేశ్ కుమార్ (2/0) కూడా చెలరేగడంతో దక్షిణాఫ్రికా 23.2 ఓవర్లలోనే 55 పరుగులకే కుప్పకూలింది.

కేప్ టౌన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో టాస్ గెలిచిన సౌతాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. మ్యాచ్ మొదలైన కాసేపటికే బ్యాటింగ్ ఎందుకు తీసుకున్నామని దక్షిణాఫ్రికా బాధపడి ఉంటుంది. ఆ రీతిలో భారత్ బౌలర్లు చెలరేగారు. వికెట్ల వేటను సిరాజ్ మొదలుపెట్టగా ముకేశ్ ముగించాడు. మన పేసర్ల ధాటికి సౌతాఫ్రికా బ్యాటర్లు ఇద్దరంటే ఇద్దరే రెండంకెల స్కోరు చేశారు. టాప్ స్కోరర్లు కైల్ వెరియెన్నె (15), బెడింగ్హామ్ (12).

తొలుత ఓపెనర్ మార్క్రమ్ (2)ను సిరాజ్ పెవిలియన్కు చేర్చాడు. సిరాజ్ విసిరిన నిప్పులు చెరిగే బంతిని డిఫెండ్ చేయడానికి యత్నించిన మార్క్రమ్ స్లిప్లో ఉన్న యశస్వీ జైశ్వాల్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత డీన్ ఎల్గర్ (4) క్లీన్ బౌల్డ్ చేశాడు. అనంతరం అరంగేట్ర ప్లేయర్ ట్రిస్టన్ స్టబ్స్ (3)ను బుమ్రా బౌన్సర్తో బోల్తా కొట్టించాడు. కాసేపటికే సిరాజ్.. టోనీ డి జోర్జి (2), బెండింగ్హామ్ (12)ని ఔట్ చేసి సౌతాఫ్రికాను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు.

ఆ తర్వాత బ్యాటర్లు క్రీజులోకి రావడం, పెవిలియన్కు చేరేడం.. ఇదే రిపీట్ అయ్యింది. సౌతాఫ్రికా స్కోరు 50 దాటితే స్టేడియంలో సఫారీసేన అభిమానులంతా సంతోషంతో చప్పట్లు కొట్టారు. దీన్నిబట్టి భారత్ పేసర్ల జోరు అర్థమై ఉంటుంది. ఈ క్రమంలో సిరాజ్ రికార్డు సృాఎష్టించాడు. తొలి రోజు ఆటలో లంచ్ విరామంలోపు అయిదు వికెట్లు తీసిన భారత రెండో బౌలర్గా చరిత్రకెక్కాడు.

సిరాజ్ కంటే ముందు 1987లో భారత్ తరవున మణిందర్ సింగ్ ఈ ఘనత సాధించాడు. పాకిస్థాన్తో జరిగిన ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో మణిందర్ ఏడు వికెట్లు పడగొట్టాడు. 36 ఏళ్ల తర్వాత ఈ అరుదైన జాబితాలో సిరాజ్ చేరడం విశేషం. మరోవైపు భారత్తో జరిగిన మ్యాచ్లో దక్షిణాఫ్రికాకు ఇదే అత్యల్ప స్కోరు. గతంలో 2015లో జరిగిన టెస్టులో సౌతాఫ్రికాను భారత్ 79 పరుగులకు ఆలౌట్ చేయడం అత్యుత్తమంగా ఉండేది.

దాంతో సౌతాఫ్రికా తొలి 10 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో డేవిడ్ బెడింగ్హమ్(12), కైల్ వెర్రెన్నె(15) నిలకడగా ఆడే ప్రయత్నం చేశారు. కానీ సిరాజ్ ఒకే ఓవర్లో డేవిడ్ బెడ్డింగ్హమ్తో పాటు మార్కో జాన్సెన్(0)ను పెవిలియన్ చేర్చాడు. ఇన్స్వింగర్ వేయాలనే కోహ్లీ సూచనతో సిరాజ్.. మార్కో జాన్సెన్ వికెట్ సాధించాడు. ఈ వికెట్తో సిరాజ్ ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.

ఆ కొద్దిసేపటికే కైల్ వెర్రెయన్నె(15) కూడా ఔట్ చేయడంతో సౌతాఫ్రికా తీవ్ర కష్టాల్లో పడింది. ముఖేష్ కుమార్.. కేశవ్ మహరాజ్(3), కగిసో రబడా(5)లను వరుస ఓవర్లలో ఔట్ చేయగా.. నంద్రే బర్గర్(0)ను బుమ్రా చివరి వికెట్గా పెవిలియన్ చేర్చి సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్కు తెరదించాడు. తొలి సెషన్లోనే సౌతాఫ్రికా ఆలౌటవ్వడం విశేషం.

ఈ ఏడాది టీమిండియాకు ఇదే తొలి మ్యాచ్ కాగా.. బౌలర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. సంచలన బౌలింగ్ ప్రదర్శనతో సౌతాఫ్రికాకు ఓ పీడ కలగా మిగిల్చారు.



ఆస్ట్రేలియా చేతిలో చిత్తుగా ఓడిన టీమిండియా

## పరాజయాల్లో రికార్డు

ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరిగిన వన్డే సిరీస్లో భారత మహిళల జట్టు దారుణంగా విఫలమైంది. మంగళవారం జరిగిన ఆఖరి వన్డేలో కూడా ఓటమిపాలై సిరీస్ను 0-3తో పేలవంగా ముగించింది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో హర్మన్ప్రీత్ సేన 190 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. పరుగుల పరంగా భారత్కు ఇది మూడో అతిపెద్ద ఓటమి. మరోవైపు భారత్పై ఆస్ట్రేలియా వరుసగా తొమ్మిదో వన్డే సిరీస్ను గెలుచుకుంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన ఆసీస్కు అదిరే ఆరంభం లభించింది. ఓపెనర్ లిచ్ఫీల్డ్ (119బీ 125 బంతుల్లో) తన సూపర్ ఫామ్ను కొనసాగిస్తూ సెంచరీ సాధించింది. లిచ్ఫీల్డ్ తొలి రెండు మ్యాచ్లో వరుసగా 63, 78 పరుగులు సాధించిన విషయం తెలిసిందే. మరో ఓపెనర్ అలిస్సా హీలి (82బీ 85 బంతుల్లో) కూడా భారీ స్కోరు సాధించింది. వీరిద్దరు తొలి వికెట్కు 189 పరుగులు జోడించారు. అయితే తర్వాత భారత్ బౌలర్లు సత్తాచాటి స్వల్ప వ్యవధిలోనే నాలుగు వికెట్లు పడగొట్టి ఆసీస్ను దెబ్బ కొట్టారు. కానీ అనంతరం బ్యాటింగ్కు వచ్చిన గార్డెనర్ (30), అనబెల్ (23), అలన (26లి) దూకుడుగా ఆడుతూ స్కోరును 338/7కు చేర్చారు. టీమిండియా బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మూడు వికెట్లతో సత్తాచాటింది. అమంజోత్ కౌర్ రెండు వికెట్లు, పూజ, దీప్తి శర్మ తలో వికెట్ తీశారు. అయితే ఈ క్రమంలో దీప్తి రికార్డు సష్టించింది. టీమిండియా బౌలర్లలో వన్డే ఫార్మాట్లో 100 వికెట్లు సాధించిన నాలుగో క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. అనంతరం కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 32.4 ఓవర్లలో 148 పరుగులకే కుప్పకూలింది స్మృతి మంధాన (29) టాప్ స్కోరర్గా నిలిచింది. ఛేదనలో ఏ దశలోనూ టీమిండియా పైచేయి సాధించలేకపోయింది. వరుసగా వికెట్ల చేజార్చుకుంటూ తీవ్ర ఒత్తిడికి లోనైంది. జెమీమా రోడ్రిగ్స్ (25), దీప్తి శర్మ (25) ఓటమి అంతరాన్ని తగ్గించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో వేర్హామ్ మూడు వికెట్లు, మేగన్ స్కట్, అలన కింగ్, సదర్లాండ్గ తలో రెండు వికెట్లు తీశారు. గార్డెనర్ ఒక వికెట్ పడగొట్టింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్గా ఆసీస్ ఓపెనర్ లిచ్ఫీల్డ్ నిలిచింది. కాగా, ఏకైక టెస్టులో చార్త్రిక విజయం సాధించి వన్డే సిరీస్ను వైట్ వాష్తో కోల్పోయిన హర్మన్ప్రీత్ సేన ఆస్ట్రేలియాతో మరో సిరీస్ ఆడనుంది. జనవరి 5 నుంచి ఆసీస్తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. అన్ని మ్యాచ్లు డీవై పటేల్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ ఏడాది ఉమెన్స్ టీ20 ప్రపంచకప్ ఉన్న నేపథ్యంలో ఈ సిరీస్ను ఇరుజట్లు సవాలుగా తీసుకోనున్నాయి.

## రికార్డు సృష్టించిన దీప్తి శర్మ




వాంఖడే వేదికగా జరుగుతున్న ఆఖరి వన్డేలో భారత మహిళల జట్టుపై ఆస్ట్రేలియా ఉమెన్స్ టీమ్ భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 338 పరుగులు చేసింది. తొలి రెండు వన్డేల్లో విజయం సాధించి ఆసీస్ ఇప్పటికే 2-0తో సిరీస్ గెలిచిన సంగతి తెలిసిందే. అయితే మంగళవారం జరుగుతున్న ఈ మూడో వన్డేలో టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన ఆసీస్కు అదిరే ఆరంభం లభించింది. ఓపెనర్ లిచ్ఫీల్డ్ (119బీ 125 బంతుల్లో) తన సూపర్ ఫామ్ను కొనసాగిస్తూ సెంచరీ సాధించింది. లిచ్ఫీల్డ్ తొలి రెండు మ్యాచ్లో వరుసగా 63, 78 పరుగులు సాధించింది. కాగా, మరో ఓపెనర్ అలిస్సా హీలి (82బీ 85 బంతుల్లో) కూడా భారీ స్కోరు సాధించింది. వీరిద్దరు తొలి వికెట్కు 189 పరుగులు జోడించారు. అయితే తర్వాత భారత్ బౌలర్లు సత్తాచాటారు. స్వల్ప వ్యవధిలోనే నాలుగు వికెట్లు పడగొట్టి ఆసీస్ను దెబ్బ కొట్టారు. కానీ తర్వాత బ్యాటింగ్కు వచ్చిన గార్డెనర్ (30), అనబెల్ (23), అలన (26లి) దూకుడుగా ఆడుతూ స్కోరుబోర్డు ముందుకు నడిపించారు. టీమిండియా బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మూడు వికెట్లతో సత్తాచాటింది. అమంజోత్ కౌర్ రెండు వికెట్లు, పూజ, దీప్తి శర్మ తలో వికెట్ తీశారు. అయితే ఈ క్రమంలో దీప్తి రికార్డు సష్టించింది. టీమిండియా బౌలర్లలో వన్డే ఫార్మాట్లో 100 వికెట్లు సాధించిన నాలుగో క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. కాగా, తొలి రెండు వన్డేల్లో ఆస్ట్రేలియా విజయం సాధించిన విషయం తెలిసిందే. మొదటి వన్డేలో ఆరు వికెట్లతో ఆసీస్ గెలిచింది. ఉత్కంఠగా సాగిన రెండో మ్యాచ్లో భారత్ మూడు పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అంతకుముందు జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా చార్త్రిక విజయం సాధించింది. ఈ వన్డే సిరీస్ ముగిసిన అనంతరం స్వదేశంలో ఆస్ట్రేలియాతో టీమిండియా మూడు టీ20ల సిరీస్ ఆడనుంది.

## పాక్ టమ్‌లో మాక్స్‌వెల్ సేమ్ టు సేమ్ బాదేశాడు!



ఆస్ట్రేలియా పర్యటనలో చివరి టెస్టు ఆడుతున్న పాకిస్థాన్ సత్తాచాటుతోంది. ఆసీస్ గడ్డపై టెస్టు గెలవాలనే 28 ఏళ్ల కల కోసం తీవ్రంగా పోరాడుతోంది. సిడ్నీ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్లో 313 పరుగులకు ఆలౌటైంది. అయితే పాకిస్థాన్ పేలవ ఆరంభానికి పాక్ 300 మార్కు దాటిందంటే మహమ్మద్ రిజ్వాన్ (88బీ 103 బంతుల్లో), అమీర్ జమాల్ (82బీ 97 బంతుల్లో) గొప్ప పోరాటమే. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాక్కు ఆదిలోనే షాక్ తగిలింది.

## 8న భీమ టీజర్



భీమా టీజర్ మాచో స్టార్ గోపీచంద్ హీరోగా తెరకెక్కుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ భీమా. ఈ చిత్రానికి ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష దర్శకత్వం వహిస్తుండగా, శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రంలోని పలు పోస్టర్స్ గోపీచంద్ ను యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేశాయి. మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. భీమా టీజర్ జనవరి5న విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. టీజర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో గోపిచంద్ చైర్‌లో కూర్చున్న లుక్ ఇంటెన్స్ గా వుంది. ఈ చిత్రంలో గోపిచంద్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషిస్తున్నారు. హై స్టాండర్డ్ టెక్నికల్, ప్రొడక్షన్ వాల్యూస్తో భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈ సినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె గౌడ సినిమాటోగ్రాఫర్ కాగా, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## టైసన్ నాయుడు గ్లింప్స్



ప్రామిసింగ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం సాగ ర్ కె చంద్ర దర్శకత్వంలో ఓ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తు న్నారు. 10 తాత్కాలిక టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తోంది. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మాతలు కాగా, హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. హై బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్‌ను బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి టైసన్ నాయుడు అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్ అద్భుతంగా ఉంది. బెల్లం కొండ శ్రీనివాస్‌ను బాక్సింగ్ ఎక్స్ పర్ట్, లెజెండ్ మైక్ టైసన్ అభిమానిగా పరిచయం చేసే గ్లింప్స్ ప్రేక్షకులని కట్టిపడేసింది.

## హరి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్1

ప్రణం దేవరాజ్ ప్రధాన పాత్రలో శంకర్ దర్శకత్వంలో పి.హరికృష్ణ గౌడ్ నిర్మా ణంలో ఓ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొం దుతోంది. హరి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్1గా తెలుగు, కన్నడ భాషలలో ఏకకాలంలో తెరకెక్కనున్న ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఈరోజు ఘనంగా ప్రారంభమై యింది. ముహూర్తపు సన్నివేశానికి ఆకాష్ పూరి క్లాప్ కొట్టగా, దేవరాజ్ కెమరా స్విచాన్ చేశారు. తనికెళ్ళ భరణి మేకర్స్ కి స్క్రిప్ట్ అందించి తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. స్టార్ కంపో జర్ శేఖర్ చంద్ర సంగీతం అందిస్తుండగా, బాల సరస్వతి డీవోపీగా పని చేస్తున్నారు. శ్రీ వర్కాల ఎడిటర్ కాగా, గురు మురళీకృష్ణ ఆర్ట్ డైరెక్టర్. సినిమా లాంచింగ్ ఈవెంట్‌లో దర్శకుడు శంకర్ మాట్లా డుతూ.. ఇది నా మొదటి సినిమా. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత హరి గౌడ్ గారికి ధన్యవాదాలు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో వుండే కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఇది. తెలుగు, కన్నడ ఏకకాలంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం.



# సైంధవ్ నా కెరియర్‌లో ఒక బెస్ట్ ఫిల్మ్



విక్టరీ వెంకటేష్ మైల్ స్టోన్ 75 వ చిత్రం సైంధవ్ వెరీ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన ఈ యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్ని ఫార్మాలిటీస్‌ని పూర్తి చేసుకొని సంక్రాంతికి జనవరి 13న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. విడుదల తేదీ సమీపిస్తున్నందున టీమ్ ప్రమోషన్స్ లో మరింత దూకుడు పెంచిది. మేకర్స్ థియే ట్రికల్ ట్రైలర్ను విడుదల చేశారు. పాప డ్యాన్స్ చేస్తూ తన తండ్రిని అనుకరిస్తూ చాలా ప్లజెంట్ గా ట్రైలర్ ప్రారంభమైయింది ఓపెనింగ్ సీక్వె న్స్ తండ్రీకూతుళ్ల బంధాన్ని అద్భుతంగా ఎస్టా బ్లిష్ చేసింది. తండ్రికి తన కూతురే సర్వస్వం. కూతురికి తండ్రి సూపర్‌హీరో. దురదృష్ట వశాత్తు, ఆమెకు స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అవుతుంది. వ్యాధిని నయం చేసే ఇంజక్షన్ ధర 17 కోట్లు. దీంతో కథానాయ కుడు తన పాత స్నేహితులను, ప్రత్యర్థులను తిరిగి కలవాలని నిర్ణయించుకుం టాడు. అతని గతం ఏమిటి? ఆర్య, నవాజుద్దీన్ సిద్ధిఖీ మొదలైన బ్యాచ్తో అతనికి వున్న వైలెంట్ గతం ఏమిటి? సినిమా కథాంశాన్ని గోప్యంగా ఉంచిన దర్శకుడు శైలేష్ కొలను ఎట్టకేలకు ట్రైలర్‌లో ప్రజెంట్ చేశారు. ట్రైలర్‌ని బట్టి చూస్తే పాప సినిమాకి సోల్. తన కుమార్తె కోసం శాంతి మార్గంలో నడవాలని ఎంచుకున్న తండ్రి ఆమె కోసం హింసాత్మక మార్గంలో వెళ్లాలని నిర్ణ యించుకున్నాడు. దర్శకుడు కథలో రెండు ఆపో జిట్ లేయర్స్‌ని మిళితం చేశాడు. ఇది ఫ్యామి లీస్ తో పాటు యాక్షన్, థ్రిల్లర్ సినిమా ప్రేమికులకు నచ్చేలా చేసింది. సైకోగా వెంకటేష్ ఈ చిత్రాన్ని తన భుజాలపై మోశారు. అతని స్క్రీన్ ప్రెజెన్స్ క్లాస్, మాస్ అభిమానులకు ఆనం దాన్ని కలిగిస్తుంది.

## మిస్ పర్‌ఫెక్ట్‌గా లావణ్య త్రిపాఠీ



లాస్ట్ ఇయర్ అతిథి, దయా, వధువు వంటి ఎన్నో సూపర్ హిట్ వెబ్ సిరీస్ లు అందించిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్..కొత్త ఏడాదిలో మిస్ పర్ఫెక్ట్ అనే మరో సరికొత్త సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ప్రతి పని పర్ఫెక్ట్ గాచేసే మిస్టర్ పర్ఫెక్ట్‌ల గురించి మాట్లాడుకుం టుంటాం... కానీ ఇక్కడ మిస్ పర్ఫెక్ట్ ఎంత పర్ఫెక్ట్‌గా వర్క్ చేసింది, చేయించింది అనేది ఈ వెబ్ సిరీస్‌లో హిలేరియస్‌గా చూపించబోతు న్నారు దర్శకుడు విశ్వక్ ఖండేరావ్. లావణ్య త్రిపాఠీ, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. మిస్ పర్ఫెక్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇవాళ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠీ స్పందిస్తూ 'న్యూ ఇయర్ ను పర్ఫెక్ట్ గా మొదలుపెట్టబోతున్నాం...' అంటూ ట్వీట్ చేసింది. ఈ వెబ్ సిరీస్ హాట్ స్టార్ స్పెషల్స్ గా త్వరలో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ - మిస్ పర్ఫెక్ట్ లాంటి ఒక యూనిక్ స్టోరీని మీ ముందుకు తీసుకొస్తున్నందుకు సంతోషంగా ఉంది. మన జీవితాల్లో అనుకోకుండా ఏర్పర్చుకునే కొన్ని కనెక్షన్స్ ఎలాంటి మలుపులు తీసుకుంటాయి అనే కథతో ఎంటర్ టైనింగ్ లవ్ స్టోరీగా మిస్ పర్ఫెక్ట్ ను రూపొందించాం. అన్ని వర్గాల ఆడియెన్స్ ఈ సిరీస్‌తో కనెక్ట్ అవుతారు. ప్రేక్షకు లందరూ ఆదరిస్తారని ఆశిస్తు న్నాను. అన్నారు.

## ప్రశాంత్ వర్మ హను-మాన్ నుంచి ఫోర్త్ సింగిల్



డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, టీం హను మాన్ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తూ సినిమా పై ఎక్సయిట్మెంట్‌ని పెంచుతున్నారు. తేజ సజ్జ నటించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన రావడంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. మేకర్స్ ఇప్పటి వరకు మూడు పాటలను విడుదల చేసారు. అవన్నీ చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. జానర్, కంపోజిషన్ పరంగా దేనికవే ప్రత్యేకమైన పాటలుగా అలరించారు. మేకర్స్ నాల్గవ సింగిల్-శ్రీరామధూత స్తోత్రం విడుదల చేశారు. శ్రీ ఆంజనేయ స్తోత్రం థండర్స్‌తో కూడిన బీట్స్‌కి అనుగుణంగా గౌరహరి అద్భుతంగా కంపోజ్ చేశారు. సాయి చరణ్ భాస్కరుణి, లోకేశ్వర్ ఎదర, హర్షవర్ధన్ చావలి ఎనర్జిటిక్ వాయిస్ పాట థీమ్‌తో ఇంటెన్స్‌ని జోడిస్తుంది. ఈ లిరికల్ వీడియో 3డి ప్రజంటేషన్ చాలా అమెజింగ్‌గా వుంది విజువల్స్‌తో చూసినప్పుడు ఇది గూస్‌బంప్లను కలిగించనుంది.

## రాఘవ రెడ్డి ప్రేక్షకులను మెప్పిస్తుంది

శివ కంఠమనేని హీరోగా రాశి, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం రాఘవ రెడ్డి. స్పేస్ విజన్ నరసింహా రెడ్డి సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కె.ఎస్. శంకర్ రావ్, .రాంబాబు యాదవ్, .వెంకటేశ్వర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీ జనవరి 5న



విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... తుమ్మల ప్రసన్నకుమార్ మాట్లాడుతూ శివ కంఠమనేని చక్కటి ప్లానింగ్‌తో ముందు నుంచి సినిమాలను చేసుకుంటూ వస్తున్నారు. డైరెక్టర్ సంజీవ్ మేగోటి మంచి కథతో కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రాఘవ రెడ్డి చి త్రాన్ని రూపొందించారు. యాక్షన్, ఫ్యాక్షన్, లవ్ స్టోరి, ఎమోషన్స్, ఫ్యామిలీ స్టోరి ఇలా అన్ని ఎలిమెంట్ను చక్కగా మిక్స్ చేసి ప్రేక్షకులకు ఏది కావాలో ఆ ఎలిమెంట్స్ అన్నీ ఉండేలా ప్లాన్ చేశారు. నిర్మాత ఆర్.వెంకటేశ్వర్ రావు విషయానికి వస్తే 33 ఏళ్లుగా ఇండస్ట్రీలో అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు. ఘంటా శ్రీనివాస్‌గారు కూడా ప్రొడక్షన్‌లో భాగం కావటం ఎంతో ప్లస్ అయ్యింది.

# 2023 టాలీవుడ్ హిట్ కొట్టిన యువ హీరోలు

2023 కొత్త ఏడాది మరో వారంలో ఆరంభం కాబోతుంది. 2023 పద్దు చూసుకోవాల్సిన తరుణమిది. 2023లో ఎంతోమంది యువ హీరోలు తమ సినిమాలతో సందడి చేశారు. ఇందులో కొందరు విజయాలు అందుకొంటే మరికొందరు అపజయాలు చూశారు. అలా ఈ ఏడాది విజయం అందుకొని హీరోల వివరాల్లోకి వెళితే..



ముందుగా 2023 జనవరిలో కళ్యాణం కమనీయంతో వచ్చాడు సంతోష్ శోభన్. తర్వాత ఇదే ఏడాది తన నుంచి శ్రీదేవి శోభన్ బాబు, అన్ని మంచి శకునములే, ప్రేమ్ కుమార్ సినిమాలు వచ్చాయి. కానీ ఒక్క సినిమా కూడా హిట్ టాక్ తెచ్చుకోలేకపోయింది. ఈ నాలుగు సిని మాల్లో అన్నీ మంచి శకునములే కాస్త అంచనాలు వున్న సినిమా. స్వప్న, వైజయంతి మూవీస్ నిర్మాణంలో రావడం, నందినీ రెడ్డి దర్శకురాలు కావడం ఇవన్నీ సానుకూల అంశాలుగా కనిపించాయి. అయితే సినిమా బాక్సాఫీసు ముందు ప్రభావం చూపించలేకపోయింది. సుధీర్ బాబు నుంచి ఈ ఏడాది రెండు సినిమాలు వచ్చాయి. జనవరిలో హంట్, అక్టోబర్‌లో మామ మచ్చీంద్ర. ఈ రెండు ప్రయోగాత్మక చిత్రాలే. హంట్ లో చాలా డేరింగ్ రోల్ చేశాడు. మామ మచ్చీంద్ర విషయానికి వస్తే మనం సినిమాకి రచయితగా చేసిన హర్ష వర్ధన్ దర్శకత్వం లో కాస్త డిఫరెంట్ స్క్రిప్ట్ చేయాలని మూడు గెటప్ లతో ఓ ప్రయత్నం చేశాడు. కానీ ఈ రెండు నిరాశ పరిచాయి. వచ్చే ఏడాది తన నుంచి హరోం హర వస్తుంది. సందీప్ కిషన్ కి ఈ ఏడాది కూడా కలసి రాలేదు. మైకేల్ పై చాలా నమ్మకాలు పెట్టుకున్నాడు. ఈ గ్యాంగ్ స్టార్ డ్రామా తన కెరీర్ ని మలుపు తిప్పుతుందని ఆశించాడు. కానీ సినిమా మాత్రం నిరాశపరిచచింది. ప్రస్తుతం ఊరు పేరు భైరవ కోన అనే ఫాంటసీ సినిమా చేస్తున్నాడు. వచ్చే ఏడాది ఫెబ్రవరి లో సినిమా విడుదలకు సిద్ధమౌతుంది. కిరణ్ అబ్బవరం నుంచి వినరో భాగ్యం, మీటర్, రూల్స్ రంజన్.. ఇలా మూడు సినిమాలు వచ్చాయి కానీ ఒక్క సినిమాకి హిట్ టాక్ రాలేదు. ఈ మూడిట్లో వినరో భాగ్యం కొంచెం బెటర్. మీటర్ పరమ రొటీన్ సినిమాగా, రూల్స్ రంజన్ కాలం చెల్లిన కథగా విమర్శలు ఎదురుకుంది. ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి, రంగబలి సినిమాలతో వచ్చాడు నాగశౌర్య, ఇందులో ఫలానా.. చిత్రం ఎలాంటి ప్రభావాన్ని చూపించలేక పోయింది. రంగబలి వినోదం ఫస్ట్ హాఫ్ ఆకట్టుకున్నప్పటికీ సెకండ్ హాఫ్ డీలా పడిపోయింది. ఈ రకంగా కొంచెంలో హిట్ మిస్ చేసుకున్నాడు శౌర్య. 2023 కూడా అఖిల్ కు నిరాశని మిగిల్చింది. చాలా అంచనాలతో వచ్చిన ఏజెంట్ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు అఖిల్. ప్రచారంలో రిస్క్ తీసుకొని స్కై జంప్ కూడా చేశారు. ఐతే అఖిల్ కష్టం వృథా అయ్యింది. ఇక నాగ చైతన్యకు కూడా ఈ ఏడాది థియేట్రికల్ గా కలసి రాలేదు. వెంకట్ ప్రభు దర్శకత్వంలో చేసిన కస్టడీ నిరాశపరిచింది. ఓటీటీ వెబ్ సిరిస్ దూతకీ మాత్రం మంచి పేరు వచ్చింది. వరుణ్ తేజ్ కి కూడా ఈఏడాది కలసి రాలేదు. ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో చేసిన గాందీవధారి అర్జున డిజాస్టర్ రిజల్ట్ ఇచ్చింది. గోపీచంద్ రామబాణంతో పరాజయాన్ని చూశారు. గోపి, శ్రీవాస్ ల సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద పల్టీ కొట్టింది. రామ్ పోతినేని కూడా విజయాన్ని అందుకోలేకపోయారు. బోయపాటి దర్శకత్వంలో చాలా అంచనాలతో వచ్చిన స్కంద అంతే భారీ పరాజయాన్ని చూడాల్సివచ్చింది. నితిన్, నిఖిల్ కూడా హిట్ చూడలేకపోయారు. నిఖిల్ స్పై, నితిన్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్.. ఈ రెండూ దారుణంగా దెబ్బకొట్టాయి. కార్తికేయ బెదురులంక కాన్సెప్ట్ పరంగా ఓకే అనిపించినా ఆర్ ఎక్స్ 100 తర్వాత కార్తికేయ కోరుకుంటున్న విజయాన్ని అయితే ఇవ్వలేకపోయింది. అల్లరి నరేష్ ఉగ్రం, బెల్లం కొండ గణేష్ నేను స్టూడెంట్ సార్, వైష్ణవ్ తేజ్ ఆదికేశవ, శ్రీ సింహ భాగ్ సాలె చిత్రాలతో నిరాశపరిచారు.

## శశివదనే టీజర్

పలాస 1978 ఫేం రక్షిత్ అట్లూరి, కోమలీ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం శశివదనే. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్.వి.ఎస్.స్టూడియోస్ బ్యానర్స్పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల



నిర్మిస్తున్నారు. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణను ముగించుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది.


శశివదనే సినిమా టీజర్ను మేకర్స్ బుధవారం విడుదల చేశారు. టీజర్ను గమనిస్తే విలేజ్ బ్యాక్డ్రాప్లో సాగే అహ్లాదకరమైన ప్రేమకథలా ఉంది. హీరో (రక్షిత్ అట్లూరి), హీరోయిన్ (కోమలీ ) కోసం ఆమె ఇంటి దగ్గర వెయిట్ చేయటం, ఆమె కనపడకపోవటంతో ఆమెకు డిఫరెంట్గా సిగ్నల్ పంపటం సన్నివేశాలు వైవిధ్యంగా ఉన్నాయి. అలాగే హీరో, హీరోయిన్ మధ్య ఉన్న ప్రేమ సన్నివేశాలు హృదయాన్ని హత్తుకుంటున్నాయి. ఇక టీజర్ ఎండింగ్లో హీరో రక్షిత్ లుక్ చూస్తుంటే కథలో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఉండబోతుందని తెలుస్తుంది. అదేంటనేది మాత్రం తెలియకుండా దర్శక నిర్మాతలు సీక్రెట్ను మెయిన్టైయిన్ చేయటం చూస్తుంటే సినిమాలో హై మూమెంట్ ఏదో ఉందనే ఆసక్తి పెరుగుతోంది.

ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదలైన మూవీ టైటిల్ సాంగ్ శశివదనే.., డీజే పిల్లా.. అనే సాంగ్కు ట్రెమెండెస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు విడుదలైన టీజర్ ఈ అంచనాలను నెక్ట్స్ రేంజ్కు తీసుకెళుతుంది. నిర్మాణాంతర కార్యక్రమాలతో బిజీగా ఉన్న శశివదనే చిత్రం ట్రైలర్, రిలీజ్ డేట్పై మేకర్స్ త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారు.

## నా సామిరంగ ప్రేమకథ పరిచయం

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెన్ తో ఆసక్తిని రేకెత్తిస్తోంది. పోస్టర్లు, ఫస్ట్ టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

మేకర్స్ నా సామిరంగ నుంచి రాజ్ తరుణ్ ని భాస్కర్ గా పరిచయం చేస్తూ గ్లింప్స్ ని విడుదల చేశారు. గ్లింప్స్ లో భాస్కర్ (రాజ్ తరుణ్), కుమారి (రుక్సార్ ధిల్లన్)ల 1980 నాటి ప్రేమకథని చాలా అందంగా పరిచయం చేశారు. "మనసు ప్రేమించే వరకే బావుటుంది. ప్రేమించగానే అలోచించడం



మానేస్తుంది. తనకోసం ఏదైనా చేసేయొచ్చు, ఏమడిగిన ఇచ్చేవచ్చు అని పిస్తది. అలా ఇచ్చినవుడు తన మొహం మీద వచ్చే చిరునవ్వు. అది చూసి మన మనసులో కలిగే ఆనందం. దాని కోసం పక్క ఊరి ప్రెసిడెంట్ గారి గోడ ఏంటి ? చైనా గోడ దూకిన తప్పు లేదు' అంటూ రాజ్ తరుణ్ వాయిస్ ఓవర్, దానికి అనుగుణంగా కాలేజీ నేపథ్యంలో చిత్రీకరించిన విజువల్స్ చాలా అద్భుతంగా వున్నాయి.

రాజ్ తరుణ్, రుక్సార్ జోడి చాలా అందంగా కనిపించింది. వారి వింటేజ్ స్టోరీస్ చాలా ప్లజెంట్ గా మనసుని హత్తుకుంది. ఈ గ్లింప్స్ కు ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి ఇచ్చిన నేపథ్య సంగీతం మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్స్ కూడిన నా సామిరంగ సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ. ప్రోమోస్ అన్నీ ప్రామిసింగ్ గా వున్నాయి.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.